# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




**Telugu Fine Arts Society**

[redacted]

Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE

**Address Correction Requested**

**FEBRUARY 1995**

# తెలుగు జ్యోతి

**************************
సంపుటి:12 ఫిబ్రవరి 1995 సంచిక: 2
**************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

### తెలుగు కళా సమితి

**Board of Trustees 1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. C. Siva Kumar
(908) 417-5921

*Special Programs*
Mr. D. Srinivasa Rao
(914) 838-0840

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221

అట్టమీదిబొమ్మ:
బాపు

## మామాట

మళ్ళీ నేనే. మన సంపాదకులు ఈ మాటు కూడా తెలుగు జ్యోతి ప్రచురించే బాధ్యత నాకిచ్చారు.

ఇక్కడ టైపు చేసిన కథలు, పద్యాలు ఈ సంచికలో ప్రచురించే ముందు ఒకమారు చదివాను, అచ్చుతప్పులు సరిదిద్దే వంకతో. 'అపూర్వ' రెండేళ్లక్రితం వేగేశ్న పద్మావతి స్కూలు నుండి వచ్చి పాటలు, నాటకాలతో అమెరికా పర్యటన చేసిన అమ్మాయి లక్ష్మిప్రియని గుర్తుకుతెచ్చింది. 'మెరిక' లోని సూర్యం, సౌందర్యల మీద జాలిపడ్డాను, వాళ్ళు చేసిన పొరపాటుకి (తెలుగు సినిమాలో అయితే మరొక వ్యక్తి వాళ్ళకు నిజం చెప్పి, కలిపి ఉండేవాడు!) 'పెళ్ళి చూపులు' మంచిగానే ముగిసింది కాని, నా ఉద్దేశంలో ప్రణవి తొందర పడింది పెళ్ళి చూపుల సమయంలో. తెలిసిన కథనే మళ్ళీ చదివి, విమర్శించి, ఆనందించేలా రాశారు మెఱుపులు–మహాభారతంలో.

ఇక 'హైదరాబాద్ లేఖ' ఎప్పటిలాగే అనేక వార్తలతో నిండి ఉంది. 'రాజా–లక్ష్మి పురస్కార ప్రదానోత్సవం' మనని విశాఖపట్నం తీసుకొని వెళ్ళింది.

'మహాశివరాత్రి', 'శివస్తోత్రం', 'శివరాత్రి' ఈ మాసం ప్రత్యేక రచనలు, ఫిబ్రవరి 27 న మహాశివరాత్రి కనుక (అమెరికా పద్ధతిలో శని వారం జరుపుకుంటే జాగరం చెయ్యెచ్చు.)

ఈ మాటుకూడా పి. వేణుగోపాల రావుగారు రచనలు టైపు చేసి (30–33 పేజీలు)పంపినందుకు ధన్యవాదాలు.

ఇట్లు,.... మూర్తి భావరాజు

**TFAS PROGRAMS FOR 1995**

**Ugadi Saturday, April 8**

Trimurthy Day April 29
(Tentative)

Deepavali October 28

Program details and venues will be published in the upcoming issues of Telugu Jyothi. Please mark your calendars.

Please mark your calendars.

## విషయ సూచిక

1. మామాట ........ 2
2. From the President ........ 3
3. మహాశివరాత్రి.....మల్లాది మంగతాయారు ........ 4
4. హైదరాబాదు లేఖ.....ముదిగొండ శివప్రసాద్ ........ 5
5. మెఱుపులు – మహాభారతం–2.....వేమూరి వేంకటరామనాథం 7
6. శివస్తోత్రం.....కె.వి.ఆర్. సత్యమూర్తి ........ 8
7. సంక్రాంతి లక్ష్మి.....దూపాటి శేష కూమారాచార్యులు ........ 8
8. సందేహమూర్తికి.....బద్దిగం పాండురంగారెడ్డి ........ 10
9. పెళ్ళి చూపులు.....కా.జా. హనిత ........ 13
10. రాజనీతి ........ 17
11. మెరిక.....రాధిక నోరి ........ 18
12. మాటలు జాగ్రత్తగా రానీ.....కనకప్రసాద్ ........ 19
13. నూతన వత్సరమా స్వాగతం.....దూపాటి ........ 19
14. Proverbs.....P.V. Rama Rao ........ 20
15. You can't take it with you!.....Sekhar Vemparala ... 21
16. అమెరికా సంబంధం.....తేజస్వి ........ 22
17. 'రాజా–లక్ష్మి'.....దూసి ధర్మారావు ........ 23
18. అపూర్వ.....తెన్నేటి సుధ ........ 27
19. 'నా–మన' మధ్య ఊగిసలాడే మనసు.....చలసాని ప్రసాద్ ... 30
20. విజేత.....డొక్కా రామభద్ర రావు ........ 30
21. నా 'ఊహల్లో కొత్త చీర'.....సాయి కార్తీక్ ........ 31
22. సాలీడు.....పి. వేణుగోపాల రావు ........ 33
23. Membership application ........ 34
24. Matrimonials ........ 34
25. అవగాహన.....వి. హరికృష్ణ ........ 35
26. అమరావతి కథలు.....సత్యం శంకరమంచి ........ 37
27. సంక్రాంతి శోభలు.....తూములూరి ప్రసాద్ ........ 38

Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.

*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*

****************************************

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.

########################################

**Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.**

**FROM THE PRESIDENT....** February 1995

**Dear Members/Guests:**

The Ugadi program will be our first function for the new year and we are planning to celebrate on Saturday, April 8, 1995. Please mark on your calendar and plan to attend with your family and friends. The Annual Events Committee is finalizing an exciting program, details of which will be published in the March issue of Telugu Jyothi. We are once again requesting for advance reservations which would enable us to plan ahead and start and end the program on time.

In the January trustees meeting, issues and difficulties encountered in bringing Telugu Jyothi every month were discussed. The time consuming task relates to typing on the Telugu word processor the hand-written articles received from contributors both from India and in this country. At present, all the typing is done by Kidambi Raghunath and Bharati Bhavaraju. Each spends 20-25 hours every month to type the articles on the computer. We need more volunteers who can spare a few hours to take the job of typing one or two stories each month. TFAS is willing to provide with software and training needed to do the job. As I stated in this column in the past issues, we will try to publish informative articles on various subjects useful to all segments of the organization. We request your help and cooperation and consider sending articles on these lines.

We are also seeking cash donations for meeting the cost of our major events during the year - Ugadi and Deepavali. Last year we have received donations from our Life Members to meet some of the costs of the 10th Anniversary and Deepavali programs. The program costs which include rent for auditorium and dining room, food, police, and publicity, are increasing each year and any help from the membership is most welcome.

**Satyam Srikonda**
**President**

## PLEASE PATRONIZE OUR ADVERTISERS!


| | Page |
|---|---|
| **Business/Real Estate Services** | |
| Accu-prints | 17 |
| Pacific Contracts, Inc. | 16 |
| Burgdorff Realtors | 23 |
| **Financial Planning/Banking** | |
| American Express Financial Advisors | 39 |
| Dama Venkaiah Associates | 9 |
| Individual Asset Planning Corp. | 6 |
| State Bank of India | 29 |
| Viswam Financial Services | 24 |
| **Jewelry** | |
| Coral & Jade Novelty Inc. | 28 |
| Neetha Corals | 15 |
| **Medical** | |
| Dr. Nirmala Akkapedddi | 11 |
| Lakshmi Vadapalli, M.D. | 4 |
| Tasneem, M.D. | 4 |
| **Social/Community Services** | |
| Excel Photography | 28 |
| Mallikharjuna Swami Devasthanam | 20 |
| Marriage Bureau | 34 |
| Send Flowers to Hyderabad | 3 |
| **Travel Services** | |
| India Tourists Office | 12 |
| Shanthi Travel Inc. | 40 |


ఉగాది సంరంభం – ఏప్రిల్ 8, 1995

Ugadi Celebrations, April 8, 1995


## Send Flowers to Hyderabad in India

**Do you want to express your Love, Well wishes, etc., to your dear ones in Hyderabad?**

**We are glad to offer this service starting at just $19.99. You can send Flower bouquets, Cakes, Fruit baskets, etc through us.**

**The Service Include:**

* Delivery of fresh flowers bouquet, etc to your dear ones on date specified by you.
* Discount rates for occasions like New Year, Deewali, Dushera, etc .....
* 100% customer satisfaction guarenteed. Complete refund if you are not satisfied.

**How To Order:**

* To place an order, please call us at (317)453-3872. If no answer, leave a message.
* Make sure that your order reaches us atleast 4 days in advance.
* Payment is in the form of personal checks made out to "Mahesh Bagade".
* If you have access to email, you can send queries to "bz340@po.cwru.edu".

**Our Address:**

* Heart To Heart Services :: 420, Rainbow Circle :: Kokomo, IN 46902 :: (317)453-3872

# మహాశివరాత్రి

మల్లాది మంగతాయారు,
MADRAS.

ఏడాది పోడుగునా నెలనెలా వచ్చే బహుళ చతుర్దశి తిధులన్నీ శివరాత్రులే—అయితే మాఘ బహుళ చతుర్దశినే 'మహాశివరాత్రి' అంటారు. ఇది పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన పర్వం. మిగిలిన పదకొండు శివరాత్రుల్ని 'మాసశివరాత్రు'లంటారు.

శివరాత్రినాడు వేకువనే లేచి, స్నానాదులు ముగించి, వ్రతసంకల్పం చెప్పుకుని, మౌనం వహించి, నిగ్రహం కలిగి, ఉపవాసం వుండి, రాత్రి మళ్ళీ స్నానం చేసి, శుచియై, గణపతి పూజ గావించి, యధాశాస్త్రీయంగా జాముజాముకు మారేడు పత్రితో శివుని పూజిస్తూ...అభిషేకం చేసి, నైవేద్యం పెట్టి హారతులిచ్చి, స్తోత్రపఠనాలతో, పురాణ కథా శ్రవణంతో ఆ రాత్రంతా జాగరణ చేయడం, మర్నాడు ఉదయానే మంత్రోపదేశం చేసిన గురువుని పూజించి, లింగార్చన జరిపి, తోచిన దాన ధర్మాలు చేసుకుని యధాశక్తిని అన్నదానం చేయడం పరిపాటి.

శివరాత్రినాడు ఇంటి ముంగిట గడలుపాతి, అంచెలంచెలుగా గట్టి, ఆ గడలపై వరుసగా తడి బంకమన్ను పూసి దానిపై మట్టి ప్రమిదలు అంటించి, చమురులో తడిపిన వత్తులు వేసి దీపాలు వెలిగిస్తారు. ఆ దీపాలన్నీ పువ్వులల్లే కనువిందు చేస్తాయి. ఆ దీపాలు పెట్టేందుకువో లెక్క ఉంది. వారివారి శక్తిని బట్టి 1, 9, 11, 27, 58, 108, 116, 554, 1000 ఈ తీరున. ఈ దీప వరుసలు పెట్టడమెందుకంటే 'భగవంతుడు జ్యోతిరూపుడు. మానవుల అజ్ఞానంతో కూడిన ప్రవర్తనలవల్ల లోకం కలుషితమైపోగా, ఆ కాలుష్యాన్ని ఆ మాలిన్యాన్ని, అజ్ఞాన తిమిరాన్ని అణచగల శక్తి జ్యోతికే ఉంది. అదే జ్ఞానం, ఆ జ్ఞానశక్తి పరమాత్మ. కాబట్టి తనలో పేరుకున్న అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించమని ఆ దేవదేవుని అర్ధించడమే దీపారాధన చేయడంలో అంతర్యం అన్నమాట.'

మూడాకుల ఒక్క మారేడు పత్రితో ముక్కంటిని అర్చిస్తే మూడు జన్మల పాపాలు పోతాయిట. బిల్వమంటే మారేడు. అది శివునికెంతో ప్రీతికరమైన పూజా ద్రవ్యం. శివరాత్రి నాడు జాగరణ చేస్తే వేయి కోట్ల జన్మల్లో పుణ్యం చేసుకున్నంత ఫలం దక్కుతుందిట. తెలిసో తెలీకో చేసిన పాపాలన్నీ పోతాయనీ, సకల శుభాలు కలిగేనట. శివరాత్రి మహత్మ్యాన్ని గురించి చదివినా, వినినా, చెప్పినా వారందరికి పార్వతీ పరమేశ్వరుల కటాక్షం పరిపూర్ణంగా ఉంటుందని ఫలశ్రుతి.

శివుడు ప్రణవ స్వరూపుడు, ప్రణవమంటే ఓంకారం. అకార, ఉకార, మకారాల సంయోగంతో ఏర్పడిన ఏకాక్షర రూపం. అది సూక్ష్మంగా ఉన్నా, వటవృక్షమెంత పెద్దదో ఆ ప్రణవంలో అంతటి అర్ధమిమిడి ఉంది. ప్రతి మంత్రం ప్రణవంతోనే ప్రారంభమవుతుంది. అది వేదసారం. ప్రణవమే శివుడు. ప్రణవమే పరమాత్మ, జగత్తంతా తానైనవాడు పరమాత్మ.

మానవుడు భవబబంధాలనుండి విముక్తుడు కావాలంటే ఈశ్వరానుగ్రహం ఉన్నప్పుడే అది సాధ్యం. 'శివునాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని' సామెతేగా!

(సేకరణ: మల్లాది మంగతాయారు గారి 'పండుగల పైడితోరణం' నుండి.)

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

**PEDIATRICS**

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

# హైదరాబాదు లేఖ – ఫిబ్రవరి 1995

ఆంధ్ర ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్.టి. రామారావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెసు రాష్ట్రంలో ఇంచుమించు తుడిచి పెట్టుకొని పోయింది. కర్ణాటకలో పరిస్థితి కూడా ఇంతే! అక్కడ జనతా దళ్ అధికారంలోకి వస్తే బి.జె.పి. ప్రధాన ప్రతి పక్షమయింది. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. చాలా నియోజక వర్గాలలో కాంగ్రెసు వారే డబ్బు ఖర్చు పెట్టి కాంగ్రెసువారిని ఓడించారు. ఎన్నికల ప్రధానాధికారి శ్రీ శేషన్ తెచ్చిన సంస్కరణలు, అధిక ధరలు ఎన్.టి.ఆర్ కరిస్మా, మైనారిటీ ఓట్లు దూరం కావటం, తెలుగు దేశంవారి కిలో రెండు రూపాయల బియ్యం పథకం – ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి. పి.వి. నరసింహారావుగారి నేతృత్వం చాలా బలహీన పడి పోయింది. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ తెలుగు విశ్వ విద్యాలయంలోని తన పదవికి రాజీనామా చేశారు. లోగడ ఎన్.టి.ఆర్. పై కోపంతో ఆంధ్ర ప్రదేశ్‌లో తాను సంగీత కచ్చేరీలు చేయనని ప్రకటించడం పాఠకులకు గుర్తుండే వుంటుంది. ఈ ఉత్తరం మీరు చదివే నాటికి మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తెలుసుకొనే వుంటారు. ఎం.ఎస్. రెడ్డి (ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థ అధ్యక్షుడు) వంటి ఎందరో ప్రముఖులు రాజీనామాలు చేశారు. దేశంలో ఎన్నో పరిణామాలు పెద్ద ఎత్తున త్వరితంగా జరుగుతున్నాయి. ఇందుకు కారణం ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసు ఓడిపోవటమే! రాష్ట్ర ప్రభుత్వ పోలీసు యంత్రాంగ నియమకాలలో పెద్ద ఎత్తున మార్పులు సంభవించాయి. 32 మందితో రాష్ట్ర మంత్రి వర్గం ఏర్పడింది.

హైదరాబాదులోని భక్త రామదాసు సంగీత కళాశాలకు ప్రిన్స్‌పాల్‌గా కీ.శే. శ్రీరంగం గోపాలరత్నంగారి తర్వాత శ్రీమతి వాసిరెడ్డి కనకదుర్గ నియుక్తులైనారు. వారి ఆధ్వర్యంలో రామదాసు ఆరాధోత్సవాలు మూడు రోజులు చాలా వైభవంగా జరిగాయి. స్వామి సుందర చైతన్యానంద 120వ జ్ఞానయజ్ఞము హైదరాబాదు నిజాం కళాశాల మైదానంలో పదిహేను దినాలు చాలా పెద్ద ఎత్తున జరిగాయి. ధనుర్మాసం తిరుప్పావై కాలక్షేపాలు, శ్రీశ్రీశ్రీ చిన జియ్యరు స్వామిగారి అనుగ్రహ భాషణాలు భక్తులకు ఆనందింప జేశాయి. ప్రముఖ కథా రచయిత శ్రీ వాకాటి పాండురంగ రావుగారికి గోపీచంద్ వార్షిక అవార్డు ఇచ్చి సత్కరించారు. అమెరికా ఆటా – 1994 మహాసభల కార్యక్రమం మూడు వారాలు హైదరాబాదు దూరదర్శన్ ప్రాయోజిత కార్యక్రమంగా ప్రసారం చేసింది. డెట్రాయిట్‌కు చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ శ్రీ కోటంరాజు సత్యమూర్తి హైదరాబాదు వచ్చి అక్కడి తెలుగువారి కార్యక్రమాలు వివరించారు. ఆయన శ్రీ రామా నాయుడుతో కలిసి ఒక సినిమా నిర్మించే ప్రయత్నంలో వున్నారు. శ్రీమతి కొచ్చెర్లకోట నిర్మల, శ్రీ పరంజ్యోతి ఇంకా ఎందరో అమెరికాలోని తెలుగువారు చిరంజీవి ప్రశాంత్ (న్యూ జర్సీ) వివాహం హైదరాబాదులో జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇక్కడికి వచ్చారు. నగరం అమెరికా 'తెలుగు జ్యోతుల'తో కళకళలాడింది. (కిడాంబి రఘునాథ్ హైదరాబాదులో ఉండటం అందుకు మరోకారణం.) హైదరాబాదులో జనవరి ఒకటవ తేదీ నుండి నలభై ఐదు రోజులు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడూ వైభవోపేతంగా సాగింది. కాకుంటే ప్రవేశ రుసుము రూపాయికి బదులు రెండు రూపాయలు చేశారు. ఈ సంవత్సరం కేంద్ర సాహిత్య ఎకాడమి ఎవార్డు ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మకు లభించింది. శ్రీ నండూరి రామకృష్ణమాచార్య గారు రచించిన 'తెలుగు పద్య శిల్పం' అనే గ్రంథం ఆవిష్కరింప బడింది. అడవి బాపిరాజు గారి శత జయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి.

టి.వి. డైరక్టర్ గోపాలకృష్ణకుమార్ రిటైర్ అయినారు. మాజీ డైరక్టర్ నండూరి విఠల్ కన్ను మూశారు. ప్రముఖ కమ్యూనిష్టు సీనియర్ నాయకుడు నీలంరాజు శేఖర రెడ్డి కాలధర్మం చెందారు. కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ వి.సి. వెంకట్రామయ్య గారు కన్ను మూశారు. తెలుగు తెర 'అత్తగారు' మహానటి , సూర్యకాంతం పోవటం కళారంగానికి తీరని లోటు. మాజీ రాష్ట్రపతి జైలు సింగ్ అస్తమించారు.

కెనడానుండి (విన్నిపెగ్, మానిటోబా) శ్రీ తిరుమల కృష్ణ దేశికాచార్యులు వచ్చి కలిశారు. ఆయన మంచి కవి. లోగడ హనుమప్ప నాయకుడు కావ్యం వ్రాశారు. ఇప్పుడు అమర శిల్పి జక్కన్న పద్యకావ్యం వ్రాసి హైదరాబాదులో ఆవిష్కరించారు. నిజానికి ఇంతటి పద్యశిల్పం తెలిసిన కవులు ఈ తరంలో చాలా తక్కువగా వున్నారు. జె.బి.ఎస్. హాల్డేన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీని హైదరాబాదులో ప్రారంభచారు. ఆ సందర్భంగా ప్రొఫెసర్ సి.ఎస్. రావు, డాక్టర్ కృష్ణ ఆర్. ద్రోణంరాజు, డాక్టర్ కె. అంజి రెడ్డి ప్రభృతులు ఈ సంస్థ చేసే కార్య కలాపాల గూర్చి అతర్జాతీయ ప్రయోజనాల గూర్చి చక్కగా వివరించారు.

భారత లా పరీక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో' లో గూఢచర్యం జరిగిన వార్త ఇటీవల చాలా ప్రముఖంగా బయటకు వచ్చింది. ధనానికి పదవులకూ, పెదవులకూ ఆశపడిన కొందరు మన సాంకేతిక రహస్యాలను విదేశాలకు అమ్ముతున్నట్లు సి.బి.ఐ. పరిశోధనలో వెల్లడి అయింది.

సెక్యూరిటీల అవకతవకలు చక్కెర కుంభకోణాల ఫలితంగా కేంద్రంలో శంకరానంద్, కల్పనాథ్ రాయ్, రామేశ్వర ఠాకూర్‌లు రాజీనామా చేశారు. ప్రధానికి ప్రత్యర్థి అయిన అర్జున సింగ్ కూడ రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి వర్గం పునర్ వ్యవస్థీకరణ దీనివల్ల తప్పని సరి అయింది. హైదరాబాదులో శ్రీ నల్లమోతు సత్యనారాయణ వేద సదస్సు నిర్వహించటం విశేషం. మద్రాసులో మూడు రోజులు 'ప్రపంచ తెలుగు సమాఖ్య' సభలు జరిగాయి. అయ్యప్ప దీక్షల పద్ధతిలో విజయవాడలో భవానీ దీక్షలు, శ్రీ శైలంలో మండలం (నలభై దినాల) శివ దీక్షలు కొత్తగా ప్రవేశ పెట్టారు. తిరుపతి లడ్డు ఖరీదు నాలుగు రూపాయల నుండి రెండు రూపాయలకు తగ్గించారు. ఈ లేఖ మీరు చదివేనాటికి మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు తెలిసే వుంటాయి. భారత రాజకీయాలలో రాబోయే కొద్ది వారాలు పెక్కు మార్పులకు దారి తీయబోతున్నాయి. వివరాలు మళ్ళీ రాస్తాను.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, 2 ఫిబ్రవరి, 1995

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**

**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

# మెలుపులు – మహాభారతం–2

వేమూరి వేంకటనాథం, Piscataway, NJ

మహాభారతంలో ప్రతి సంఘటనకు అడుగున దాగి ఉన్న కథా వస్తువు దాయాదుల మధ్య కలహం. ఇది ప్రపంచంలో సర్వ సాధారణమే. ఆ దాయాదులు రాజవంశజులవటం చేత కథ కొంత ఉదాత్తంగా నడిచింది.(వ్యాసుడు రచించాడు కనుక ఎంతో బ్రహ్మాండంగా పరిణమించింది.) వాస్తవానికి 'మా భాగం మాకు ఇవ్వండి, మా బదుకు మేము బ్రదుకుతాము' అన్నదే ధర్మరాజు మనోరథం, మొదటినుండి తుది వఱకు. 'మీకలాంటి భాగం మీద హక్కు లేదు.' అని దుర్యోధనుడి పట్టుదల. 'ఉన్నా మేము ఈయ'మని అతని అహంభావము. అసలు పాండవులకు అలాంటి వాటా హక్కు ఉన్నదా అన్నది కూడ చర్చనీయమే. అయితే వారి హక్కు నిర్వివాదమని పెక్కురి ఊహ అవటం చేత, అది వ్యతిరేకించిన కౌరవులు చెడ్డవారని, అది కోరుతున్న పాండవులది ధర్మపథమని భారతం మొత్తంమీద తేట తెల్లమవుతుంది.

ఈ దాయాదుల కలతలు నేడెలా పరిణమిస్తున్నాయో నాడూ అలాగే చెలరేగినాయి. పాండవులకు కౌరవులు ఇక్కట్లు కలిగించారు. లక్కయింటిలో వారిని దహించ చూశారు, మధ్య మధ్య మీ వాటా మీకు ఇస్తాము లెండి అనేవారు, కాని అది తిరిగి ఎలా అపహరించ వలెనో అన్న పథకం కూడ వెను వెంటనే వేసే వారు. వారి దైనందిక జీవనంలో బాధలు అనుమానాలు కల్గజేసే వారు. చివరకు యుద్ధానికి కాలు దువ్వారు. గెలువగల బలగం తమ పక్షానే ఉన్నదన్న ధీమాతో. తండ్రి ధృతరాష్ట్రుడు – గ్రుడ్డి మహా ప్రభువు, చూసీ చూడనట్లు నటించేవాడు. సింహాసనం ఎక్కని దుర్యోధనుడు సింహాసనాసీనుడైన తండ్రి కన్న ఎక్కువ అధికారం చెలాయించాడు. అతని చుట్టు ఈ నాటి నియంతల జీవితంలో వలెనే నిరంతర మిత్రులు చేరారు ముగ్గురు. వీరందఱు కలిసి దుష్ట చతుష్ట మన్న అపకీర్తి కాంచేట్లుగా ప్రవర్తించారు. దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు. ఇవన్నీ మానవ ప్రకృతిలో అన్ని కాలలలోను సర్వ సాధారణమైన విషయాలే. మహాభారతం ఇది అద్భుతంగా చిత్రించిన ఉత్తమ కావ్యం.

మహాభారతంలో మనం ప్రధానంగా గమనించ వలసినవి రాజకీయాలు, రాజకీయ నిర్వహణలోని చాతుర్యము. వీటిలోని కొన్ని ముఖ్య భాగాలు ప్రభు పరాయణత్వం, దౌత్య పద్ధతి, యుద్ధనీతి గమనించుదాం. ఈ విషయాలు బహుళంగా, ఒక దానితో ఒకటి కలిపిన చిక్కు పోదగా ఉండటంవల్ల ఎక్కడ మొదలు పెట్టవలెను అన్న బాధ నన్ను వేధిస్తున్నది, ఇది చిన్న మెలుపు కాబట్టి. కుంభవర్షం వంటి వ్రాత అయితే, సంపూర్ణ పరిశోధక దృష్టా వివరించటం సాధ్యమవుతుంది.

మొదట ప్రభు సేవా పరాయణత్వం పేర్కొంటాను. అనగా ఒకరి కొలువులో ఉన్నవారు తమ యజమానికి విశ్వాసవంతులుగా ఉండటం, ఇది ధర్మం. కాని అధర్మం పాటించడంలో క్లిష్టమైన సమస్యలు రేకెత్త వచ్చు. ఆ సమస్యలొక్కొక్కసారి ప్రభు పరాయణత్వం నుండి ప్రక్కదారికి త్రిప్పేటంత బలవత్తరంగా, అగాధంగా ఉండవచ్చు. భారతంలో ఇలాటి పరిస్థితులెన్నో గోచరమవుతాయి. ద్రౌపదీ వస్త్రాపహరణ సందర్భంలో ధర్మరాజుకు ఆమెను ఒడ్డు హక్కు ఉన్నదా అన్న ప్రశ్నకు భీష్మద్రోణులు ఇతమిద్ధమని సమాధానం చెప్పరు. ఒక్క వికర్ణుడు మాత్రం నోరు విప్పి గంభీరంగా వ్యతిరేకోపన్యాసం చేశాడు. ఆ కుట్టు కుంక నోరు నొక్కి, కార్యక్రమం సాగించారు కౌరవులు. కొలువులోని పెద్దలందఱు సేవాధర్మం పాటించారు. ఎన్నోమార్లు భీష్మద్రోణులు పాండవ పక్షపాతం ప్రదర్శిస్తున్నప్పుడు దుర్యోధనుడు ప్రశ్నిస్తాడు. 'మీరు మా పక్షాన పోరు సలుపుతారా లేదా' అని వారు 'తప్పక' అని సామాధానమిస్తారు. నిజానికి భీష్ముడు సేనాధిపతిగా పని చేశాడు. ఆయన తరువాత ద్రోణుడు ఆ పదవి స్వీకరించారు. ఇక కర్ణుని సేవా ధర్మం జగద్విదితమే గదా. కృష్ణుడు అతనికనేక విధాల చెప్పి చూస్తాడు, 'నీవు కుంతీ పుత్రుడవు.'అని. అయితే కర్ణుడు తనకు రాచరికం కూర్చి తనను నమ్ముకున్న దుర్యోధనునికి స్వామి ద్రోహం చేయలేను అని నొక్కి వక్కాణిస్తాడు.

రెండవ విషయం రాజకీయ కార్యాలను నిర్వహించే తీరు. పాండవులు తమ దాయాదులతో రాజ్యము వాటా తేల్చు కొనటంలో మున్ముందుగా రాయబారం పంపుతారు కృష్ణుడుతో, అది సఫలమైతే సరే, యుద్ధానికి అవసరం వుండదు. కాదా, యుద్ధం తప్పదు. ఈ నాటి 'నేటో' బాస్నియా సెర్బుల కథకు, హెయిటీ – కార్టరు అధ్యాయానికి పునాదులిందులో ఉన్నాయనవచ్చు. ఈ విధమైన రాజకీయ ప్రవర్తన మహాభారతంలో విపులంగా వివరించబడింది.

ఇక ఈ దౌత్యం శ్రీ కృష్ణుడు నిర్వహించిన తీరు చాకచక్యానికి మారు పేరు. తాను ప్రయాణమయ్యే ముందు పాండవులలో ప్రతి ఒక్కరిని అడుగుతాడు, మీ ఊహ, సందేశము ఏమిటని. ద్రౌపదిని కూడా. సహజంగా ధర్మరాజు అతి సాత్వికమైన సందేశం తనదిగా తెలిసినా, మిగత వారు, ముఖ్యంగా భీముడు తమ కోపాగ్ని వెదజల్లుతారు. వారు దుర్యోధనాదులను చంపుతామని వెనుక చేసినా హుంకారాలకు, సంధికి పొత్తు కుదరదే! దుశ్శాసనుడి నెత్తురు త్రాగుతానన్న భీముడికి, ఆ నెత్తురుతో గాని తన విడిన కేశములు ముడివేసికొనని ప్రతిన చేసిన ద్రౌపదికి, సంధి ఎలా పొసుగుతుంది. అయినా సంధి రాజకీయ సంప్రదాయము. ధర్మరాజు మనోరథము. కథ నడవవలసిందే.

ఈ విధమైన మాటలమూట కౌరవుల కొలువుకు మోసుకు పోతాడు కృష్ణుడు. ధర్మరాజు శాంత వచనాలతో పాటు మిగతవారి ఘీంకారాలు తెలుపుతాడు. 'పాండవులు యుద్ధరంగం లో మృత్యు విహారం సలుపుతున్నప్పుడు నీ మాట ఎవరూ వినరు సంధించగా' నంటాడు ధృతరాష్ట్రునితో. 'అలుగుటయే యెఱుంగని మహామహిమాన్వితు కజాత శత్రువే అలిగిననాడు సాగరములన్నియు నేకము కాకపోవు, కర్ణులు పదివేవురైన నని నొత్తురు చత్తురు' అన్న తిరుపతి వేంకటకవుల పద్యంలోని భావంతో రాజరాజు ధృతరాష్ట్రుని హెచ్చరిస్తాడు. ఈ మాటలు తీరుతో దుర్యోధనుని ఒడలు కంపరమెత్తిస్తాడు. సహజమైన రాజసంతో అతడు సంధి నిరాకరిస్తాడు. చివరకు కృష్ణుడు చెపతాడు ధర్మరాజు తుది కోర్కె 'అయిదూళ్ళిచ్చిన చాలు'నని అప్పటికే కోపోగ్రుడై సమర ముఖంగా గంతువేసే దుర్యోధనుడుకి తృణ మనోరథం కూడ గిట్టలేదు. 'ఐదూళ్ళు కాదు, సూది మొన అంతకూడ నేల నీయము.' అని హుంకరిస్తాడు. అంతే సంధి విఫలమయింది.

తిరిగి వెళ్ళేముందు కృష్ణుడు కర్ణునికి తన జననం సంగతి ఎఱిగించి 'నీవు పాండవుల సోదరుడవి. నిజానికి వారిలో పెద్దవాడివి అని తెల్పుతాడు. కర్ణుడు తనను పెంచిన తల్లిని వీడనంటాడు. చివరకు 'ద్రౌపది నిన్ను కూడా భర్తగా స్వీకరిస్తుంది.' అన్న ఎరవేస్తాడు కృష్ణుడు. దానికీ చిక్కడు కర్ణుడు. మొత్తము మీద రాయబార ఘట్టం సూక్ష్మ బుద్ధితో పరికిస్తే సంధి ప్రయత్నం జరిపించారు గాని, యుద్ధం తప్పదన్న దృష్టి మిక్కుటంగా ఉన్నదని అనిపిస్తుంది.

కృష్ణుని రాజకీయ చాకచక్యం నేను వివరించ దలచిన తరువాతి

అంశం. కర్ణుని కథతోనే మొదలు పెడతాను. కర్ణునితో అంత దీర్ఘంగా సంభాషణ చేశాడే కాని, కర్ణుడు తను సోదరుడని ధర్మరాజుకు ఎన్నడు తెలియ పరచడు. తెలియ చేసి వుంటే ధర్మరాజు యుద్ధానికి దిగక పోయి ఉండేవాడు.

యుద్ధం నిశ్చయమని తెలిసిన పిదప మిత్రుల సాహాయ్యం అర్థించే ప్రయత్నంలో అర్జునుడు దుర్యోధనుడు కృష్ణుని దగ్గఱకు వస్తారు. ఈ కథ అందఱకు తెలిసినదే. కృష్ణుడు నిద్రలేస్తూ 'ముందు నీవు వచ్చావు నిజమే బావా, కాని నేను అర్జునుడిని ముందు చూశాను.' అంటాడు దుర్యోధనుని ఉద్దేశించి (అప్పటిలో 'నీ నంబరు తీసుకో' మనే చీటీల పద్ధతి లేదు.) నిజంగా అర్జునుడి కోర్కె కూడ దుర్యోధనుడి కోర్కెతో సరిపోయినదే అయితే, పాపం దుర్యోధనుడి కెంత దురదృష్టం వాటిల్లేది! కాని కృష్ణుని వాక్యం ఇరువురి మనోరథాలకు అనుగుణంగానే పరిణమించింది. ఒక ప్రక్క అష్ట–అక్షౌణీ సైన్యం, మఱొక ప్రక్క తానొక్కడు – ' ఆయుధము పట్టడు అని సేయుడు.'

అయితే భారత యుద్ధంలో కృష్ణుడు కేవలం ఉత్సవ విగ్రహంలా కూర్చున్నాడా? లేదు, కాని ఆయుధము పట్టెనా, లేదు అలము చేసెనా? లేదు. ఆ పదునెన్మిది రోజులలో కృష్ణుడు అవలంబించిన తీరు చాకచక్యానికి, చాతుర్యానికి అద్దంవంటిది అని చెప్పవచ్చు. కర్ణుడి అమోఘ బాణ పరంపరకు పాండవ పక్షం తాళలేక పోతోంది అనాడు. అర్జునుడు మఱొక రంగంలో ఉన్నాడు. కృష్ణుడికొక ఆలోచన తట్టింది. భీముడు హిడింబితో కన్న కొడుకు ఘటోత్కచుడుని పిలిపించాడు కర్ణుని కెదురుగా పోరాడమని. ఘటోత్కచుని పరాక్రమం ఎంతో భీకరమమంటే అతనిని హతమార్చగలది కర్ణుని దగ్గఱ ఉన్న ఒక దివ్యాస్త్రము మాత్రమే. అది అర్జునుని కోసం జాగ్రత్త పఱచ బడింది. కాని ఘటోత్కచునిపై ప్రయోగించ వలసి వచ్చింది. ఘటోత్కచుడు మృతి నొందాడు, అర్జునుడు రక్షించ బడ్డాడు.

మఱొక ఉదాహరణ. భీష్మ ద్రోణుల ముందు పాండవ సైన్యం చెదరి పోతున్నది. వారిని గెలిచే దక్షత అర్జునునికి, మిగత వారికి లేక పోయింది. కృష్ణుడు ఒక ఉపాయం కనిపెట్టాడు. వారి దగ్గఱకు వెళ్ళి 'మిమ్ము గెలవటం ఎలాగో సెలవీయండి' అని. పాండవులు చేతులు మోడ్చి బ్రతిమాలగా, వారు ఏ పరిస్థితిలలో అస్త్ర సన్యాసం చేస్తారో తెలియ చేశారు. ఆ పరిస్థితులను పాండవులు కలిగించారు, అర్జునుడు వారిపై బాణాలు వేశాడు. ద్రోణుని విషయంలో నీతి అన్న పదానికి అర్థం ఉన్నదా అన్న సందేహం మనలను పీడిస్తుంది. అశ్వత్థామ అనే పేరుగల ఏనుగను చంపి, అబద్ధమాడడని పేరుగాంచిన ధర్మరాజు చేత 'అశ్వత్థామ హతః' అని ద్రోణుని చెవులు బ్రద్దలయ్యేట్లు పలికించారు. సత్యమే పల్కాలని తన్ను తాను సమాధాన పఱుచుకోటానికి 'కుంజరః' అని నోట్లో గొణుగు కున్నాడు ధర్మరాజు. సత్యము అసత్యము కాని తన మాట పని చేసింది. ద్రోణుడు బాణాలని విసర్జించాడు.

రథం క్రుంగి పోగా క్రిందకు దిగిన కర్ణుని మీద శ్రీ కృష్ణుడు బాణం వేయిస్తాడు అర్జునుడి చేత. అలిసి పోయి, కొలని చల్లదనంలో మునిగి ఉన్న దుర్యోధనుడిని యుద్ధానికి రమ్మని ప్రేరేపిస్తాడు. మఱునాటి ఉదయం వఱకు ఆగండి అని అతడు ఘోషిస్తున్నా గదా యుద్ధంలో అతని తొడమీద భీముడు కొడతాడు, కృష్ణుని సంజ్ఞతో.

ఇలాంటి తెలివి తేటలు కృష్ణుడు ఎంత ఎక్కువగా చూపాడంటే, చివరకు గాంధారి అతను చేసిన పనులకు శాపం ఇస్తుంది, 'మీ యదు వంశం అంతస్పర్థలతో కొట్టుకు చచ్చిపోతారు. నీవు కిరాతకుని బాణానికి గురియై చచ్చిపోతావు'అని.

మహాభారతం పరిశోధక దృష్టితో అర్థం చేసుకుంటే రాజకీయ నిర్వహణను గూర్చి యుద్ధనీతిని గూర్చి, నీతిని అవసరముతో పాళాలు చేయటం గుఱించి, ఎన్నో విషయాలు తెలుస్తాయి. రాజకీయాలలో చాకచక్యం చొరబెట్టిన తొలిగ్రంథం మహాభారతం అని చెప్పవచ్చు. అవి ఎలా నడపాలో చూపిన తొలి రాజకీయ వేత్త శ్రీ కృష్ణుడు.

## శివస్తోత్రం

ఓం, ఓం, ఓం, ఓంకార రూపిణీమ్
శివం సుందరం శ్రీ సచ్చిదానందమయమ్ !! ఓం!!
గంగాధరం శ్రీ చంద్రశేఖరం
త్రిశూల పాణినమ్ త్రినేత్ర రూపిణమ్ !! ఓం !!
పన్నగభూషణం విభూతి ధారణం
కైలాసవాసినం కైవల్యదాయకమ్ !! ఓం !!
అర్ధనారీశ్వరం అభయప్రదాయకం
భూతగణ సేవితం నటరాజశేఖరం !! ఓం !!
ఈశ్వరం మహేశ్వరం పార్వతీ వల్లభం
భక్తవశంకరం భూరి భీమేశ్వరం !! ఓం !!
సురాసుర వందితం నీలకంఠశోభితం
రామసీత సేవితం రామలింగేశ్వరం !! ఓం !!
వారణాసివాసినం అన్నపూర్ణేశ్వరం
రుద్రాక్షశోభితం రుద్రగానప్రీతినం !! ఓం !!
శ్రీకాళహస్తినం కన్నప్పపూజితం
శ్రీశైలస్వామినం మల్లికార్జునేశ్వరం !! ఓం !!
విష్ణురాజస్థాపితం మహాబలేశ్వరం
మహారాజయోగినం మంజునాథేశ్వరం !! ఓం !!

— కె.వి.ఆర్. సత్యమూర్తి
*Noozividu, AP*

## సంక్రాంతి లక్ష్మి

ప్రాణాలను తీయు చలిని
లెక్కచేయక చన్నీళ్ళ స్నానమాడి
అయ్యప్ప వ్రత మాచరించే కొందరు

కొత్త పంటలను ఇంటికి తెచ్చి
సంపదలు పొంగగ పొంగలి వండి
ధనుర్మాస వ్రతమాచరించె మరికొందరు

ముంగిలి రంగురంగుల రంగవల్లులు దిద్ది
గొబ్బి దేవరులను కూర్చుకొని
కోరికలు తీర్చమని కోరు మగువలు

హరిదాసు ముంగిట నిలచి
హరి కీర్తనలు ఆలపించే
కొత్త అల్లుళ్ళ రాకతో
మరదళ్ళ ఏడ్పింపులతో
పిల్లల కేరింతలు చూసి
తనవు పులకరింపగ
కదలి వచ్చే సంక్రాంతి లక్ష్మి నేడు

— దూపాటి శేషకుమారాచార్యులు
*Khammam, AP*

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# సదేహముక్తికి శివరాత్రి జాగారం



శివభక్తులకు ముఖ్యమైన పర్వదినం మహాశివరాత్రి. ఇది మాఘ మాస బహుళ పక్షంలో చతుర్దశి నాడు వస్తుంది. దీనికి రాత్రే ప్రధానం. పగలు త్రయోదశి వున్నా రాత్రికి చతుర్దశి వస్తే ఆనాడే శివ రాత్రి! ఇది ప్రతీ నెలా బహుళ చతుర్దశినాడు మాసశివరాత్రిగా ప్రసిద్ధమై వున్నది. మాఘమాస శివ రాత్రే ముఖ్యమైనది కావడంవల్లనే ఇది మహాశివరాత్రి అయింది.

ఆనాడు ప్రాతఃకాలమే స్నానం చేసి పూజలు ప్రారంభిస్తారు. భక్తులు నాడు ఉపవాసం వుండి రాత్రి జాగరం చేస్తారు. ఆ రాత్రంతా విశేష పూజలు, అభిషేకాలు, కథా కాలక్షేపాలు జరుగుతూనే వుంటాయి. మర్నాడు ఉదయం పారణ చేస్తారు. ఆ దినమే శివభక్తులు పవిత్రమైన విభూతిని తయారుచేసుకుంటారు.

శివరాత్రినాటి అర్ధరాత్రి మహాదేవుడు లింగరూపంగా ఆవిర్భవించాడని 'నిర్ణయ సింధువు'లో వున్నది.

'మాఘకృష్ణ చతుర్దశ్యాం
మహాదేవో మహానిశి,
శివలింగ తయోద్భూతః
కోటిసూర్య సమప్రభః
తత్కాల వ్యాపినీ గ్రాహ్యా
శివరాత్రి వ్రతే తిథిః'

ఆ విధంగా ఉద్భవించిన శివుడు కోటిమంది సూర్యులతో సమానమైన కాంతి కలిగి వున్నాడనీ, ఆ సమయంలో శివరాత్రి వ్రతం ఆచరించాలనీ కూడా ఈ శ్లోకాలలో వున్నది.

శివరాత్రి మహాత్మ్యాన్ని గురించి వేర్వేరు పురాణాల్లో విభిన్న రీతులుగా కథలు కానవస్తున్నవి. లింగ పురాణంలోని కథ విపులమైనది. ఒక వేటగాడు ప్రతి దినం అడవికి వెళ్ళి మృగాలను చంపి సాయంత్రం ఇంటికి తెచ్చుకునేవాడు. ఒక నాడు అతనికి ఒక్క మృగం కూడా దొరకలేదు. ఉత్త చేతులతో ఇంటికి వెళ్ళడానికి బుద్ధి పుట్టలేదు. అయినా విధిలేక సాయంకాలం ఇంటిముఖం పట్టాడు. దారిలో ఒక చెరువు కనబడింది. అక్కడికి నీళ్ళు తాగడానికి ఏ మృగమైనా రాక మానదనీ, దాన్ని కొట్టవచ్చుననీ తలచి అతడు ఆ సమీపాన వున్న ఒక చెట్టెక్కి పొంచి వున్నాడు. తన దృష్టికి అడ్డంగా వున్న ఆకులనూ, రెమ్మలనూ తుంచి కిందపడేస్తూ, చలికి వణుకుతూ 'శివశివా' అని అనుకుంటున్నాడు. కొంతసేపటికి ఒక ఆడ జింక నీరు త్రాగడానికి వచ్చింది. కిరాతుడు దాన్ని కొట్టబోగా, అది మనుష్యుల భాషలో మాట్లాడుతూ, తాను పూర్వజన్మలో రంభననీ, గర్భవతి అయిన తన్ను చంపవద్దనీ, శివుని శాపం వల్ల మృగాన్నయినానని చెప్పింది. మరికొంతసేపటికి మరో ఆడ జింక వస్తుందనీ, దాన్ని చంప వలెననీ, అది రాకపోతే తానే సమీపానికి పోయి ప్రసవించి తిరిగి వస్తాననీ చెప్పి, వెళ్ళిపోయింది. రెండోజాముని ఒక ఆడ జింక వచ్చింది. వ్యాధుడు దాన్ని చంపబోగా, అది తన్ను చంపవద్దనీ, మరి కొంతసేపటికి ఒక బలిసిన మగజింక వస్తుందనీ, దానిని చంపాలనీ చెప్పింది. అది రాక పోతే తాను తప్పక వస్తాననీ శపథం చేసి వెళ్ళిపోయింది.

వ్యాధుడు నిద్రపోక, ఏమీ తోచక ఆకులు క్రిందపడేస్తూనే వుండగా, రాత్రి నాల్గవ జామున మగ జింక వచ్చింది. అతడు దాన్ని చంపడానికి సిద్ధపడగా ఆ లేడికి అనుమానం కలిగింది, తన భార్యలను ఈ బోయవాడు చంపివుండ వచ్చునని. అయినా, యథార్థం తెలుసుకుందామని 'ఆడ జింకలు ఇక్కడికి వచ్చాయా?' అని అడిగింది.

వ్యాధుడు నాటి సమాధానం చెప్పాడు. 'అయితే సరి. నేను తెల్లవారేసరికి తప్పక వస్తాను. ఈ లోపున నా భార్యలను కలుసుకోవలసి వున్నది' అని చెప్పి ఒట్టుపెట్టుకొని మగజింక వెళ్ళిపోయింది.

సూర్యోదయం అయేసరికి శిశువుతో కూడా రెండు ఆడ జింకలూ, మగ జింకా వచ్చి తమ్ము చంపవలసినదని కిరాతుణ్ణి కోరాయి. నాటి సత్య పరిపాలనకు మెచ్చి అతడు మనస్సు మార్చుకొని విల్లమ్ములు పారవేసి, వాటికి ప్రదక్షిణం చేసి నమస్కరించాడు. అప్పుడు దేవదూతలు చక్కని విమానాన్ని తీసుకువచ్చి అతనితో "అయ్యా! నిన్న శివరాత్రి. నువ్వు పగలంతా తిండిలేనందున ఉపవాసం వున్నావు. రాత్రల్లా నిద్రలేక జాగరం చేశావు. నీవు ఎక్కిన చెట్టు బిల్వవృక్షం. దాని క్రింద గుబురులో స్వయంగా ఉద్భవించిన

## శివ విభావరి

అదిగో! శ్రీశైలమదే! మల్లికార్జునుండు
అదిగో! భ్రమరాంబ దేవి దయానిధేయ—
రండు! దవు నుండి గిరి శిఖరమ్ము నైన
కాంచినంజాలు మరుమేను కలుగదంట!

*

అదిగో! దక్షిణకాశి దక్షాఖ్యపురము
అదుగో! భీమన్న అదె! మాణికాంబ—తొల్లి
వ్యాసముని కాశిబాసిన గాసి తొలగ
బ్రహ్మసూత్రమ్ములిచ్చోట పలికెనంట!

*

ఇదిగో! ఇటురండు! కనుడు! కాళేశ్వరమ్ము
ఆదికాలము నాటి భర్గాయతనము—
ఈశ్వరేశ్వరులొకట వైశ్వర్యమొసగి
పరమ మాహేశ్వరులను కాపాడుచుండ్రు.

*

బయలుదేరుము వాణితో బ్రహ్మదేవ!
తరలి రావయ్య! అచ్యుతా! తరుణితోడ—
నేడు శివరాత్రి ధాత్రిపై నిర్నిమేషు
లార! రారండు! ముక్కంటి కర్వలొసగ

*

శివవిభావరి నెవ్వాడు చిత్తశుద్ధి
జాగరము చేయు నిటు పాపంబులుండు
అతడు కైలాసమేగు దేహాత్యయమున—
పాశుపతులార! రండయ్య! భవు భజింప

— శనగన నరసింహస్వామి

శివలింగం వున్నది. నీవు త్రుంచి పడవేసిన బిల్వదళాలు దానిమీదపడి నీకు శివపూజ చేసిన మహాపుణ్యం కలిగింది. నీవు ఎరుగకుండా ఉపవాసం జరిపినా నీటి ఫలితంవల్ల నీ సమస్త పాపాలూ నశించాయి. కట్టెతోనే నిన్ను కైలాసానికి తీసుకొని పోవడానికి ఈ విమానంతో వచ్చాము" అని చెప్పి వ్యాధుణ్ణి విమానంలో కూర్చోబెట్టి తీసుకుపోయారు. అంతేకాకుండా ఆ జింక సకుటుంబంగా నక్షత్ర మండలాన్ని పొందేటట్లు అనుగ్రహించారు.

ఈ కథకూ, ఖగోళ విషయాలకూ సంబంధం వున్నట్లు తెలుస్తూ వున్నది. ఆ లేడి కుటుంబమే ఆకాశం మీద కన బడే మృగశిరా నక్షత్రం. కనిపిస్తూ వున్న మూడు నక్షత్రాలలో ముందున్న రెండూ జింక పిల్లలు. వెనక వున్నది ఆడ జింక. ఈ మూడూ మృగశీర్ష. వాటికి వెనకవున్న నక్షత్రాలలో ఉజ్వలమై వుండేదే లుబ్ధక నక్షత్రం!

స్కంద పురాణంలోనూ, భవిష్యత్పురాణంలోనూ, మహాభారతంలోనూ కూడా శివరాత్రి మహాత్మ్యాన్ని గురించి కథ లున్నాయి.

ఈ కథలను బట్టి శివరాత్రినాడు ఉపవాసమూ, రాత్రి జాగరమూ ముఖ్యములైనట్లు స్పష్టపడుతూ వున్నది.

కేవలం శివభక్తులకే కాకుండా అసలు విగ్రహారాధననే నిరసించే ఆర్య సమాజంవారికి కూడా శివరాత్రి విశిష్టమైన దినం! ఆర్యసమాజ స్థాపకుడైన స్వామి దయానంద సరస్వతికి ఈ దినమే జ్ఞానోదయం కలిగింది. అందువల్ల ఆ సమాజికులు దీనిని ప్రబోధ దినమనీ, జ్ఞానోదయ దినమనీ అంటారు.

— బద్దిగం పాండురంగారెడ్డి

## కైలాస ప్రాశస్త్యం



శా. కైలాసాద్రిని జూచినంత భవముల్
    కీలాగ్నిలో కాలగా
లీలాయుక్త సకర్మ కర్మలకు నీ
    లేలేత మాపుల్‌సదా
శీలమ్ముమ్, సుగుణమ్ములన్, వినయమున్
    శ్రేయమ్ము గల్గింపగా
చాలున్ ఈశ్వర! భక్తవత్సల! నుతా!
    శంభో! శివా! శంకరా!

సీ. అచటి సుమములెల్ల ఆత్మీయతా భావ
    గంధవాహమ్ములై సందడించు!
అచటి హరిణములెల్ల అవిరళ ప్రేమచే
    నాట్యమాడు విధము వడచి చూడు!
అచటి వృక్షములెల్ల విచలిత మనముతో
    ఫలరాజముల నిండి వాసినొందు!
అచటి కోనేటిలో అమృతమ్ము కలిపిన
    యట్లు తీయగ నుండు అంబులెల్ల!
అచటి తృణములు మదిలోన హాయి గొల్పు!
అచటి హిమమెల్ల సత్కళారచన సల్పు!
చూచువారికి భక్తి రాసుల నొసంగి
పరిఢవిల్లును కైలాస పర్వతమ్ము!

— శేషం సుప్రసన్నాచార్యులు


# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases

- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine

- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.








**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________________

Address ______________________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# పెళ్ళి చూపులు

కా.జా.హనిత

'ఏమోవ్ ఉజ్జయిని! అమ్మాయిని చూసుకోవడానికి పెళ్ళివారు వస్తున్నారు సాయంత్రం ఐదు గంటలకు, టెలిగ్రామ్ వచ్చింది.' అంటూ వంటింట్లో వున్న అమ్మ దగ్గరకు వచ్చారు నాన్నగారు. 'ఏదీ బి.కాం. చదివి బ్యాంక్‌లో జాబ్ చేస్తున్న సంబంధమేనా?' అడిగింది అమె చాటంత మొహంతో. 'అవునోయ్, పిల్లవాడు చాలా బుద్ధిమంతుడుట. అతను కట్నం గూర్చి అంత పట్టించుకునే మనిషి కాదు అని అతని స్నేహితుడు చెప్పాడు. తండ్రి మాత్రం కట్నం పిచ్చివాడట. తల్లి కూడా మంచిదట ఆస్థి వుంది. అమ్మాయి సుఖ పడుతుంది. అన్నీ రెడీ చెయ్యి, నేను బజారు వెళ్ళి స్వీట్స్ వగైరా కావల్సినవి తెస్తాను.' అని చెప్పినంత హడావుడిగా బయటకు వెళ్ళారు నాన్న. అమ్మ పనిలో హడావుడి మొదలయ్యింది. అంతా విన్న నాలో ఏ సంచలనం లేదు. అమ్మ నవల చదువుతున్న నా దగ్గరకు వచ్చి, 'ప్రణవి! అనుకున్న సంబంధం వాళ్ళే వస్తున్నారే, మంచి సంబంధం. త్వరగా ఏమి చీర వేసుకోవాలో అవి చూడు,' బోల్డు టైము వున్నా ఇంకో ఐదు నిముషాలలో వాళ్ళు వచ్చేస్తున్నట్లుగా అన్నది అమ్మ. 'అమ్మా, డిగ్రీ పరీక్షలు అయ్యాయి ఇంకా పూర్తిగా గాలి పీల్చుకో లేదు. అప్పుడే పెళ్ళి చూపులా? నాకు పోస్ట్ గ్రాడ్యుయేట్‌నవ్వాలని వుంది. ఇప్పుడే నాకు పెళ్ళి చేసుకోవాలని లేదమ్మా. అక్క పెళ్ళి తరువాత దాని జీవితం చూసిన తరువాత నా కాళ్ళ మీద నిలబడగలిగిన రోజున, బావలా వ్యక్తిత్వం లేకుండా, డబ్బే ప్రధానం అనే గయ్యాళి తల్లి, దుర్మార్గుడైన తండ్రి చెప్పు చేతలలో వుండే అసమర్థుడిని కాకుండా, మీరు ఇచ్చే కట్నం కాకుండా నా మనసుని అర్థం చేసుకొనే వ్యక్తిని నేను పెళ్ళి చేసుకుంటాను. నేను కోరుకున్న వాడే దొరక్కపోతే ఏదో ఒక ఉద్యోగం చూసుకొని ఇలానే వుండి పోతానమ్మా.' అని నా అభిప్రాయం ఉద్వేగంగా చెప్పేసాను.'

' అందరు మీ బావలాంటి వాళ్ళే వుంటారా? అదీ కాక నువ్వు పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తే ఆ చదువుకు మించిన వాడిని తేవాలి. అప్పుడు కట్నం రేటూ పెరుగుతుంది. ఈ రేట్ల రేసులో పరుగెట్టలేని మధ్య తరగతి వాళ్ళం మనం. ప్రతి ఆడపిల్ల లంగాలు వేసుకునేప్పుడు పెళ్ళి అంటే 'ఛీ, నేను పెళ్ళే చేసుకోను' అంటుంది. ఓణీలు వేసుకునే సరికి పెళ్ళి మాట అంటే 'ఛీ, పో' అని సిగ్గును దాచుకుంటుంది. చీరలు వేసుకునే సరికి పెళ్ళి గూర్చి కలలు కంటుంది. మొదటి పెళ్ళి చూపుల సమయంలో నీలాంటి ఆదర్శ భావాలు వున్న ఆడపిల్ల కట్నం వద్దు అనే ఆదర్శవంతుడు కావాలి అనుకుంటుంది. కాని ఆ ఆదర్శం మార్చుకోక తప్పదు. ఒక్కటి రెండు సంబంధాలు దాటిపోతే ఆడజన్మ ఎత్తినంక పెళ్ళి, పిల్లలు తప్పవు. ఎంతకాలం మేము ఇంకా ఈ బాధ్యతలు, బాధలతో బాధ పడాలో చెప్పు. నిన్ను ఒక అయ్య చేతుల్లో పెట్టాం అంటే మా ముసలివాళ్ళిద్దరం తిన్నా తినకపోయినా బాధ లేదు. పిచ్చి ఆలోచనలు మానుకో. ఆదర్శం అంటూ కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకునే సహృదయులు నాడు లేరు నేడు లేరు, రేపు వుండరు. అలాంటి ఆలోచనలు ఆడపిల్లని ఓడిస్తాయ్ కాని గెలిపించవే ప్రణవి. బుద్ధిగా మేము చెప్పింది చేయి. రెడీ అవు త్వరగా' అని చెప్పి వెళ్ళింది అమ్మ.

'అమ్మమ్మ తాతయ్య కూడా ఇలానే ఆడపిల్లని బాధ పెట్టే, బాధ్యత తీర్చుకోవాలని అనుకొనేనా అమ్మకు చిన్నతనంలోనే పెళ్ళి చేసారా? ఆడపిల్ల జీవితం ఎప్పుడూ మరొకరికి బాధ్యతేనా? పెళ్ళి కాక ముందు తల్లితండ్రులకు బిడ్డగా బాధ్యత, పెళ్ళి తరువాత భార్యగా భర్తది బాధ్యత. అయితే అతని తరువాత తల్లి రూపంగా కాటికి చేరే వరకు బిడ్డది బాధ్యత. ఆడపిల్ల ఇలా పంచుకొని బాధ్యత పేరు పెట్టుకొని తీర్చుకొనే వీళ్ళకు తెలియదా వీళ్ళందరి బాధ్యత వహించేది ఒకే ఒక స్త్రీ అని. మరి ఇంత బరువు బాధ్యత మోసే పడతిని డబ్బుతో వేలం వేస్తారేం పెళ్ళి సంతలో? అమ్మ 'ఎంతకాలం భరించాలి నిన్ను?' అని అన్నదానికి పోస్ట్ గ్రాడ్యుయేట్‌ని అవ్వాలి అన్న కోరికను విరమించుకుంటున్నాను. ఆ నిర్ణయాన్ని అయితే మార్చుకున్నాను, కాని కేవలం నా వెనుక వున్న కాసుల రాసులకు మాత్రమే పెళ్ళికి సిద్ధమయ్యే వ్యక్తిని మాత్రం నేను భరించలేను. నన్ను నా భావాలను గౌరవించే వ్యక్తితో తప్ప నా జీవితాన్ని పంచలేను. అలాంటి వ్యక్తి కోసమే నేను నిరీక్షిస్తాను. ఈ నిరీక్షణ ఎంతకాలం అయినా సరే వేచి వుంటాను. నా నిరీక్షణ ఫలించక పోతే ఇలానే ఒంటరిగా జీవితాన్ని సాగిస్తాను. నా ఆదర్శం ఆచరణీయమని అమ్మకు నిరూపించాలి.' అని గట్టిగా అనుకున్నాను.

నేను ఇంతవరకు చూసిన వాళ్ళలో కేవలం డబ్బు కాపురం చేస్తున్న కాపురాలే ఎక్కువ కనిపించాయి. మా మామయ్య కూతురు చక్కనిది. దానికి కట్నం బాగా ఇచ్చారు. ఆ కట్నం డబ్బు కోసం 'మాకు ఐదు లక్షల ఆస్థి వుంది. అంతేకాక బంగారం అవి చాలా పిల్లకు బాగా పెడతాం.' అని ముందు చెప్పారు. పెళ్ళి అయిన తరువాత చూస్తే ఏముంది పైసా ఆస్థి లేదు కేవలం మామయ్య ఇచ్చిందే వాళ్ళ కుటుంబానికి ఆధారం అయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఉపయోగం ఏమిటీ? మోసపోయాం అని ఏడ్పు మిగిలింది వాళ్ళకు. కూతురు సుఖ పడుతుంది కదా అని ఆశపడి చేసినందుకు మొన్నే పెళ్ళి అయిన నా ఫ్రెండ్ భవానీని తలుచుకుంటే బాధ ఒక్కసారి తన్ను కొచ్చింది. అది పెళ్ళి జీవితం మీద ఎంత ఆశలు పెట్టుకుంది. అందమైన భర్త, అతను తెచ్చే నెల జీతంతో పొదుపుగా జీవితాన్ని ఆనందంగా సాగిస్తూ అందమైన పొదరిల్లులా కాపురాన్ని కలకాలం పండించుకోవాలని ఎంత తియ్యటి కలల్లో, ఊహల్లో తేలిపోయింది. ఆ ఊహలు, ఆశలు పెళ్ళిరోజు దాని కళ్ళలో మెరుపులా మెరుస్తూ, పెదవుల మాటున ముసి ముసిగా నవ్వులు దాచుకొని పెళ్ళి కళలో ఎంతో అందంగా కనిపించిన దాన్ని చూస్తే ఆడపిల్లకు పెళ్ళి కొత్త అందాన్ని ఇస్తుంది అనిపించింది. నిజంగా ప్రతి ఆడపిల్ల పెళ్ళి కోసం ఎన్నో కలలు కంటుంది. పెళ్ళి జీవితంలో ఒక భాగం అనుకోరు, చాలామంది జీవితమే పెళ్ళి అనుకుంటారు. బ్రతకలేమా పెళ్ళి చేసుకోకపోతే? పెళ్ళి తరువాత భర్త భార్యని 'ఐ లవ్ యూ' అంటాడు. నిజంగా అది ప్రేమే అనుకుంటుంది ఆడది. కాని అది కేవలం కొత్త అనుభవం కల్పించిన ఆకర్షణ, తెచ్చిన సంపదకి ప్రేమగా రంగు పులుముకొని ప్రేమ పేరు పెట్టుకొని సంసారం ప్రారంభిస్తున్నట్లు గ్రహించలేదు. గ్రహించడం కాదు అలాంటి ఆలోచనే రాదు, ఎందుకంటే ఆ మత్తులో కొట్టుకు పోతుంది కనుక. గోడకు వున్న మేకుకు కేలండర్లు మారుతుంటే అప్పుడు 'ఆ హేట్ యూ' అని భర్త అన్నా కూడా స్త్రీ గ్రహించలేదు. ఆ పదం తెచ్చిన కట్న దాహం తీరక ముందు వున్న ఆకర్షణ తాలూకా రుచి తగ్గడం వల్ల అని నేను ఒకసారి భవానీతో అంటే అప్పుడు 'నీ వన్నీ విపరీత భావనలే ప్రణవి. ప్రతీది అతిగా విశ్లేషించి జీవితపు ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదించలేక పోతున్నావు. స్త్రీ మెళ్ళో సవ్వడి చేసే మంగళ సూత్రాల వెనుక దాగి వున్న గుండె చప్పుళ్ళు వింటే పెళ్ళికి స్త్రీ జన్మకు వున్న అనుబంధం నీకు అవగతం అవుతుంది. ఆఫీసుకు వెళ్ళేటప్పుడు వదల లేక వెళ్ళే భర్త వచ్చేటప్పుడు మల్లె పూలతో, మెరిసే కళ్ళతో వచ్చే భర్తని చూస్తే చాలు, భార్య మనస్సు వేడి తగిలితే కరిగే వెన్నెల్లా కరిగి పోయి భర్త ప్రేమలో కరిగి మురిసిపోతుంది. ఇక నా భారం తీరింది నీదే బాధ్యత అన్నట్లుగా నెల జీతం రాగానే తెచ్చి భార్య చేతిలో పోసే భర్త జీతాన్ని ఖర్చులు హెచ్చుగా కాక పొదుపుగా చేసి సేవింగ్ బాలెన్స్ చూపిస్తే మెచ్చుకునే భర్త మెచ్చుకోలు ఎంత తృప్తిని ఇస్తుందో తెలుసా? ఎడారిలో దప్పిక తీరినట్లు వుంటుంది. ఇది అంతా నీకు పెళ్ళి అయితే కాని తెలియదులే.' అన్న భవాని పెళ్ళి అయిన రెండో రోజే నెల జీతం తేలేని నిరుద్యోగి తన భర్త అని తెలిసి శిఖరంపై నుండి దాని తియ్యని ఊహలు జలపాతంలో పాతాళానికి చేరగా స్వేచ్ఛగా ఆశలతో ఎగిరే దాని మనస్సు మంచు ముద్దలా గడ్డ కట్టేసింది. ఎర చూపి గేలాం వేసే చేపలవాడికి

వీళ్ళకి తేడా ఏమిటీ? సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ మంచి జీతం అని చెప్పి దండిగా కట్నం గుంజి, ఆ వచ్చిన కట్నం అతగాడి ఉద్యోగం కోసం లంచంగా ఇచ్చారుట. ఇదెక్కడి మోసం? 'ముందు ఉద్యోగం వుంది అని చెప్పారు, ఇప్పుడు మేమిచ్చిన కట్నంతోనే ఉద్యోగం చూసుకోవడమా!' అని భవాని వాళ్ళ అన్నయ్య భవాని భర్తని నలదీస్తే. 'ముందే ఎంక్వయిరీ చేసుకోక పోయారా?' అని తల బిరుసుగా సమాధానం చెప్పాడట. నిజంగా అతనిలో ప్రవహించేది చీమూ రక్తమే అయితే అంత మోసం చేసి ఏ మాత్రం సిగ్గు లేకుండా పైగా ఎంక్వయిరీ చేసుకోకపోవడం మీదే తప్పు అనడం, నమ్మినందుకు ఇంత ఘోరంగా మోసం చేయడం నా తప్పు కాదు అన్నట్లుగా వుంది అతడి జవాబు. అక్క అలా, భవాని ఇలా మోసపోవడానికి ముఖ్య కారణం డబ్బు. డబ్బు కున్న ప్రాముఖ్యం మనిషికి లేదు. మనిషి మనసుకు లేదు. డబ్బుతో వ్యాపారమే పెళ్ళి. అలాంటి పెళ్ళితో నేను ఏకీభవించలేను. ఇలా ఆలోచిస్తున్న నేను తల స్నానం చేసి, 'రెడీ అవ్వవే ప్రణవీ.' అని పెళ్ళికి హడావిడి పడినట్లు పడిపోతూ అన్నది అమ్మ. అమ్మ పడే హడావుడి వెనుక ఈ సంబంధం కుదిరి దీని బాధ్యత తీరితే అంతే చాలు షిర్డీ సాయిబాబా! అని అమ్మ దేవుడ్ని ప్రార్థిస్తూనే వుండి వుంటుంది.

ఇంక ఆలోచిస్తూ కూర్చుంటే అమ్మే వచ్చి స్నానం కూడా చేయిస్తుందేమో అని భయం వేసి స్నానం చేసి రెడీ అయ్యాను. అద్దంలో చూసుకున్నాను సహజంగా తలస్నానం చేసిన తరువాత ఆడవారి మొఖంలో ఒకలాంటి కళ వస్తుంది, అదే నాలో గమనించాను. పెద్ద అందగత్తెనేమి కాదు బాగుంటాను అనిపించింది నా ప్రతిబింబం. పెళ్ళి చూపులంటే పింక్ పౌడర్ మెత్తేసి, నగలు దిగేసుకొని ఖరీదైన చీర కట్టుకోవడం నాకు నచ్చదు. సింపుల్‌గా మేకప్ చేసుకుంటే మాత్రం అది పెళ్ళి చూపులు కాదా! అమ్మ వచ్చి నన్ను చూసి, 'అదేమిటే కాలేజీకి బయలు దేరినట్లుగా తయారయ్యావు కొంచెం ఫేషన్‌గా తయారుకావే.' అన్నది. నా మమనసులోని మాటే అమ్మకు చెప్పాను. 'నీ మాటలు వింటుంటే నాకు మతి పోతుందే తల్లీ నీ భావాల్ని వేదాంతం అనుకోనా లేక వెర్రిబాగులతనం అనుకోనా? ఇలా అంటే నచ్చుతావటే మెడలో ఆ లాకెట్ తీసి కాసులపేరు వేసుకోవే నిండుగా వుంటుంది.' అన్నది అమ్మ సాగదీస్తూ. ఇప్పుడు ఇచ్చే దానికన్నా కొంచెం ముట్ట చెప్పావంటే నా అందంతో పని లేకుండా 'ఎస్' అని గంగిరెద్దులా తలాడించి పోతారు. నాకు ఇంతకన్నా ఇక ఓవర్ మేకప్ ఇష్టం లేదు అని ఖచ్చితంగా చెప్పాను. నా ధోరణి విసుగు అనిపించి 'నీతో మొరపెట్టుకున్న నోరు లేని ఆ బొమ్మతో మొత్తుకున్నా ఒక్కటే.' అని నాన్న పిలుస్తుంటే వెళ్ళింది అమ్మ.

కారు వచ్చి ఇంటి ముందు ఆగింది. వాళ్ళు వచ్చినట్లున్నారు. సొంత కారు వున్నా లేకపోయినా పెళ్ళి చూపులకు అద్దె ఇచ్చి మరీ వేసుకొస్తారు కారు. కారులో రాకపోతే పిల్లని చూపనంటారా? ఎందుకో నవ్వు వచ్చింది ఆ ఆలోచనకు నాకు. నాన్నగారు ' రండి బాబు లోపలకి రండి.' అంటూ ఆహ్వానిస్తున్నారు. 'ఏమిటండీ నాన్నగారు, అమ్మగారు రాలేదే?' అని అడిగారు వాళ్ళని నాన్న. అవతలి సమాధానం నాకు వినిపించ లేదు. మర్యాదలు అయిన తరువాత నాన్నగారు లోపలికి వచ్చి, 'ముందు అబ్బాయి వచ్చాడు, అతనికి నచ్చితే చాలట, కట్న విషయాలు వాళ్ళ నాన్నగారు వచ్చి మాట్లాడతారట. అతను స్నేహితుడుతో వచ్చాడు. అమ్మాయిని తీసుకురా.' అని చెప్పారు. ' ఏమండీ అబ్బాయి బాగున్నాడా?' అని అడిగింది వెళ్ళబోయే నాన్నని ఆపి. 'పిల్లవాడు చక్కగా వున్నాడు. జీన్స్ పాంట్, వైట్ షర్ట్ వేసుకున్న అతనే పెళ్ళికొడుకు. చాలా హుందాగా వున్నాడు.' అని చెప్పి వెళ్ళి వాళ్ళ దగ్గర కూర్చున్నారు నాన్న.

అమ్మ 'చక్కగా వున్నాడటే' అని మురిసిపోయింది. 'పోనీలే, ఎస్ అంటేనే చాలు, అనుకోకుండా కొంచెం అందం చూస్తోంది అమ్మ.' అని అనుకొని నవ్వుతున్న నన్ను చూసి అమ్మ కొంపదీసి నాన్న అతను చక్కగా వున్నాడు అని చెప్పి నందుకు నవ్వుకుంటూన్నానేమో అని అనుకోవడం కదా అని అనిపించగానే 'అందానిదేముందే అమ్మ, మంచి మనసు కావాలి కాని అందం శాశ్వతం కాదు గోడకేసిన సున్నంలాంటిది. బాహ్య సౌందర్యం ఇచ్చే తాత్కాలికపు ఆనందం కన్నా అందానికి నిర్వచనం చెప్పే అంతర సౌందర్యం ఇచ్చే ఆనందం, అనంతమైన ఆకాశమంత.' అన్నాను. ' హు, ఇప్పుడు కూడా పిచ్చి మాటలేనా ఈ వెర్రి వాగుడు ఆ అబ్బాయి ముందు వాగకు, వచ్చిన దారిన పోతారు. అంతే కాదు వెర్రి పిల్ల అని ప్రచారం కూడా చేస్తారు.' అని కళ్ళు పెద్దవి చేసి అన్నది అమ్మ. నన్ను అలా బెదిరించడమో తను బెదరడమో నాకు అర్థం కాలేదు.

అమ్మ నన్ను తీసుకెళ్ళి వాళ్ళిద్దరికి ఎదురు కుర్చీలో కూర్చో పెట్టింది. రెండు నిమిషాలు నిశ్శబ్దం తరువాత 'మీరు అమ్మాయిని అడగ దలిచినవి అడగవచ్చు బాబు' అన్నారు నమ్రత ఉట్టిపడుతూ. స్కూల్ మాష్టరు దగ్గర చేతులు కట్టుకొని వినయంగా మాట్లాడే విద్యార్థి కనిపించాడు నాన్నలో నాకు. ఆడపిల్లని కన్న ప్రతి తండ్రి తన బిడ్డ పెళ్ళిచూపులప్పుడు తన పెళ్ళి చూపులప్పటి తన మావగారు గుర్తుకు వస్తారంటావా? తరువాత నాన్నని అడగాలి అనుకున్నాను. 'మీ పేరు?' అతని గొంతు. 'ప్రణవి.' ఇతగాడికి కథలలో వీణ మీటినట్లుందో లేదో అనుకున్నాను. 'మీరు ఎగ్జామ్స్ ఎలా రాసారు? రిజల్ట్ ఎలా వస్తుంది అనుకుంటున్నారు?' మళ్ళీ అతని ప్రశ్న. 'పాజిటివ్‌గానే వస్తుంది అనుకుంటున్నాను.' అన్నాను. నాన్న, అమ్మ అక్కడినుండి వెళ్ళిపోయారు. నాకు బాగా కోపం వచ్చింది. వాళ్ళ మీద. పరాయి వాళ్ళ దగ్గర ఒంటరిగా అలా వదలి వెళ్ళడం మళ్ళీ ఒకందుకు ఆనందం అనిపించింది. మనస్సులోని ఆలోచనలన్ని చెప్పే అవకాశం వచ్చింది అనుకున్నాను. 'నా నుండీ అదే రిజల్ట్ ఆశిస్తున్నారా?' అని అడిగాడు అతను. అప్పుడు తల ఎత్తి చూసాను అతనిని. అతని కళ్ళలో 'చాలా తెలివిగా వేసాను కదూ!' అన్న గర్వం కనిపించింది నాకు. 'అది చదువులో వున్న తెలివి మీద, రాసినదాని మీద ఆధార పడి వుంది కాబట్టి నా రిజల్ట్ గూర్చి చెప్పాను. మీ రిజల్ట్ మీ ఫాదర్ అడిగే మా నాన్నగారు ఇచ్చే కట్నం ఆధారపడి వుంది. సో నేనెలా ఈ రిజల్ట్ గూర్చి చెప్పగలను.' అని ఎదురు ప్రశ్న వేసాను. అతి వినయపు సమాధానం ఆశించినట్టు వున్నాడు, చురక అంటించేటప్పటికి కంగు తిన్నట్లు స్పష్టంగా తెలుస్తూనే వుంది. తమాయించుకొని 'అంటే మీ ఉద్దేశం కట్నమేనా? మాకు పిల్ల అందం, గుణం వగైరాతో పనిలేదు అనుకున్నారా? డబ్బు మనుషులంలా కనబడుతున్నామా?' అన్నాడు కరకుగా. 'అంతగాక ఏమి అనుకోమంటారు? పిల్ల నాకు నచ్చితే చాలు కట్నం విషయం మానాన్న వచ్చి మాట్లాడతారు అని మా నాన్నతో అన్నారు మీరు. నా అందం మీకు నచ్చాలి, మానాన్న ఇచ్చే కట్నం మీ నాన్నగార్కి నచ్చాలి. ఈ రెండేనా పెళ్ళికి ప్రధానం. మీ ఇద్దరికి కనిపించని అక్కరలేని నా మనసు, దాని భావాలు ఏమి కావాలి? మనసుని హత్య చేసేసి చలనం వున్న శవంలాంటి శరీరానికి మూడు ముళ్ళు వేయించుకో మంటారా? కలసి కాపురం చేయాల్సింది డబ్బు కాదు, తాత్కాలికమైన అందం అంతకన్నా కాదు, అర్థం చేసుకొనే రెండు హృదయాలు. 'నాకు కావల్సింది కట్నం కాదు, వ్యక్తిత్వం వున్న అమ్మాయి. అదే మీ అమ్మాయిలో వుంటే చాలు. మా ఫాదర్ ముహూర్తాలు పెట్టిస్తారు.' అని మీరు అని వుంటే నా నుండి మీ ప్రశ్నకు నా మొదటి జవాబేలయి వుండేది. వివాహాన్ని కట్నం డబ్బుతో తూచి బరువుని బట్టి ఎస్ అనడంలాంటివి నాకు నచ్చవు. నాకు, నా మనస్సుకు కాక నా వెనుక వచ్చే సిరికి ఇంపార్టెన్స్ ఇచ్చే వ్యక్తిని నేను భరించలేను. నేను డబ్బు తెచ్చుకొని, సామాను తెచ్చుకొని మీరు వేసే నిబంధనల మూడు ముళ్ళు వేయించుకొని నా మనస్సు, దానికున్న విలువలను సమాధి చేసి మీ అవసరాలు తీరుస్తూ మీ కుటుంబాన్ని పెంచి, దానికై నేను అంకితం అయ్యి కాలం రాగానే రాలిపోవడానికి పెళ్ళి పేరు పెట్టుకోవడం మూర్ఖత్వం. పెళ్ళి అనేది కేవలం శరీరానికి డబ్బుకు మాత్రమే సంబంధించినదయితే నా నుండి నెగెటివ్ రిప్లయే వస్తుంది. ఐ టూ వాంట్ సేమ్ ఫ్రమ్ యూ. అలా కాక జీవితం అంటే ఒకరిని ఒకరు అర్థం చేసుకొని, ఒకరి అభిప్రాయాలు, అభిరుచులు ఒకరు గౌరవించుకొని, కష్టంలో సుఖంలో కూడా ఒకరికి ఒకరు సమంగా పాలు పంచుకొనే వివాహ సంబంధానికి నేను తలవంచుతాను. ఇలాంటి కలుషితం లేని మనసులు కలసిన కాపురం కలకాలం కొత్తకాపురం లాగే వుంటుంది. కాని పాతపడగానే

పాడు పెళ్ళి ఎందుకు చేసుకున్నానా? అని ఏడ్చే అవసరం వుండదు ఎందుకంటే ఈ అనుబంధంలో కలుషితమైన డబ్బుకు చోటు వుండదు కాబట్టి. ఆ యామ్ వెరీ సారీ.' అని చెప్పేసి లోపలికి వచ్చేసాను. వాళ్ళు వెళ్ళగానే అమ్మా, నాన్నా అక్షింతలు వేసినవి వేయకుండా గంట వేసారు. ' మీరు ఎన్ని తిట్టండి నాన్న నా మనసుకు విరుద్ధమైన పని నేను చేయలేను. మీకు నేను బరువు అనుకుంటే రిజల్ట్స్ రాగానే ఉద్యోగం చేసుకొని మీకు బరువు కాను, బాధ్యతను అంతకంటే కాను. 'తల్లి తండ్రులు కూడ మీరు ఎందుకు ఆలోచించరు?'

కేవలం డబ్బుతో మీరు ఆడపిల్లని అప్పగింతలు పెడుతున్నారు. కన్న వాళ్ళకే ఆడపిల్ల మనసుతో పనిలేకపోతే ఇక వచ్చే వాళ్ళకెలా వుంటుంది? ముందు ఆడపిల్ల తల్లిదండ్రులు మారాలి. అప్పుడు నిజమైన పెళ్ళిళ్ళు జరుగుతాయి. ఎందుకు మంత్రాలు, తాళిబొట్లు, విందుల ఖర్చు? శుభ్రంగా ఎటూ సంతలా బేరం పెడతారు కదా, ఇంత డబ్బు ఇచ్చి మా అమ్మాయిని వదిలించుకుంటాం అని బేరం పెట్టండి. బేరం కుదురిన నాడే బానిసగా తీసుకు పోతాడు.' కాలం మారుతున్నా స్త్రీ ఎన్నో విధాలుగా ముందు అడుగు వేసినా మన భారతదేశంలో కట్నం అనే బలికి మాత్రం ఎదురు తిరగ లేక తలవంచక తప్పడం లేదు.' అన్నాను.

ఆవేదనంతా వెళ్ళ గక్కుతూ నోరు తెరచారు అమ్మా, నాన్న. అల్లా మాట్లాడతానని ఊహించలేదు వాళ్ళు. మరో మాటకు అవకాశం ఇవ్వకుండా గదిలోకి వెళ్ళి తలుపులేసుకున్నాను. మంచంమీద వాలిపోయాను. నాలోని బాధ నుండి కన్నీటి ధారలు కట్టినాయి నా బుగ్గల మీద. నా తల్లితండ్రులను బాధ పెట్టినందుకు చాలా బాధ అనిపించింది. అరే! ఎందుకు పెళ్ళిని వ్యాపారంగా చేస్తున్నారు? అన్న వేదన ఒక వైపు ఈ ఆలోచనలు నన్ను నిద్రలోకి తీసుకు వెళ్ళాయి. అమ్మ ముభావంగా, నాన్న అసలు మాట్లాడడం లేదు. అలా వారం రోజులు ఒక విధమైన ఒంటరితనంతో గడవలేక గడిచిపోయింది.

పోస్ట్‌మేన్ నాన్న చేతికి రెండు ఉత్తరాలు ఇచ్చి వెళ్ళాడు. నాన్న విప్పి చదివి 'ఏమేవ్, మనం ఎన్నో ఆశలతో పెంచుకున్న మన పుత్రికా రత్నం మొన్న ఇచ్చిన లెక్చర్‌కి ఆనందపడిపోతూ వాళ్ళు లెటర్ రాసారు, చూడు. అని పిలిచారు అనేకంటే అరిచారు అంటే బాగుంటుంది. అమ్మ 'ఏమి రాసారు? ఒప్పుకున్నారా?' అని ఆశగా అడిగింది. ' పిచ్చి అమ్మ, ఆదర్శం అనేది నాడు నేడు రేపు లేదు అని అంటూనే ఆ ఆదర్శం కోసం ఎంత ఆశ పడుతున్నావు. ఈ ఆశ అనేది లేకపోతే నోరు వున్న ప్రాణి ఈ పృధ్విపై మనలేదు.' అని ఆలోచిస్తున్న నాకు నాన్న గొంతు వినిపించడంతో ఏమిటా అని విన సాగాను. ఆ అబ్బాయి వాళ్ళ నాన్న రాసాడట. 'మీ అమ్మాయిని అదుపులో పెట్టుకోండి, అంత లెక్చర్‌లు ఇవ్వాలని వుంటే పెళ్ళి చూపులకు అని వచ్చిన వాళ్ళకు కాదు, ఓ స్కూల్ పెట్టుకొని మరీ ఇచ్చుకోమనండి. పని లేని వెధవలు వింటానికి పనికి వస్తాయి. ఈ జన్మలో ఇలాంటి వెర్రి పిల్లకు పెళ్ళి కాదు.' అని శాపనార్థాలు పెడుతూ రాసాడట. ' వీడి కొడుకేనా ప్రపంచంలో, వీడ్ని తలదన్నే సంబంధాన్ని చేస్తాను నా కూతురికి. వీడేమైనా ఋషినా శపించగానే జరిగిపోవడానికి.' అని ఏవేవో కోపంగా వీళ్ళని తిడుతున్నారు నాన్న. ఒక్కటి సంతోషం అనిపించింది, వాళ్ళు అలా చెడ్డగా రాసేసరికి, నా మీద ప్రేమ పుట్టుకొచ్చి, వాళ్ళ మీద ఉక్రోషం చూపటం. 'నేను ముందే చెప్పాను దీని వెర్రి వాగుడు చూసి, అలావాళ్ళ ముందు వాగకే వెర్రిదానివంటారు..' అంటోంది అమ్మ ఏడుపు గొంతుతో. నాకు వాళ్ళిద్దరిని చూస్తే బాధ అనిపించింది. మధ్య తరగతి జీవితం మీద అసహ్యం వేసింది. ఓ ఐదు నిముషాల తరువాత ఇంకో ఉత్తరం ఎక్కడిది?' అని అడిగింది అమ్మ. 'నేను మర్చిపోయాను.' అంటూ చించి చదువుతున్నారు నాన్న పెద్దగా.

గౌరవనీయులైన శాయిశివయ్యగార్కి,

నమస్తే

ఇలా సాహసించి రాస్తున్నందుకు మన్నించండి. ఆ రోజు పెళ్ళి చూపులకు వచ్చిన రూపేష్ ఫ్రెండ్‌ని. నా పేరు హితేష్. నాకు రూపేష్‌కున్న అందం, అంత ఆస్థిపాస్థులు లేవు. కాని మీ అమ్మాయిగార్కి వున్న భావాలే నాకు ఆస్థిపాస్థులు. భార్యను కష్టపెట్టకుండా సుఖ పెట్ట గలిగే ఉద్యోగం వుంది. మీకు ఆస్థి, అందంతో పనిలేకుంటే నాకు కావల్సిన భావాలు వున్న మీ అమ్మాయిని మీకు ఇష్టమైతేనే వివాహం చేసుకోవాలని అభిలాషిస్తున్నాను. మీరు నా గూర్చి అన్నీ ఎంక్వయిరీ చేసుకోవచ్చు. నా ఎడ్రస్ ఇస్తున్నాను. మీరు, మీ ప్రణవిగారు ఇష్టపడితే నాకు లెటర్ రాస్తారని ఆశిస్తున్నాను.

తప్పు అయితే క్షమార్పణలతో,

హితేష్

లెటరె చదవడం పూర్తి అయింది. ఎన్నడు గలగని స్పందన ఆ ఉత్తరం విన్నంక కలిగింది నాకు. గుండె జల్లుమంది. ఏదో తెలియని కంగారు నన్ను చుట్టుముట్టింది. ఆ రోజు రూపేష్ పక్కన కూర్చొని వున్న అతన్ని గుర్తుకు తెచ్చుకున్నాను. మనిషిని చూడగానే సభ్యత, సంస్కారం ఉట్టి పడుతున్నాయి. చాలా సింపుల్‌గా వున్నారు. రూపేష్‌లో లేని నిజమైన అందం ఆస్థి హితేష్‌లోనే వున్నాయి. ఇతని ఉన్నతమైన వ్యక్తిత్వం ముందు అతనెంత? తృణంతో సమానం. ఎంతటి సంస్కారం వుట్టి పడుతున్నది అతని లెటర్‌లో. హితేష్ గూర్చి ఆలోచిస్తుంటే కలుగుతున్న మధురమైన భావన నన్ను అచ్చమైన ఆడపిల్లను చేసింది. ఇంతలో అమ్మ వచ్చింది 'విన్నావటే ఆ ఉత్తరం!' అన్నది. విన్నాను అన్నట్లు తల ఊపాను. 'మీ నాన్నగార్కి ఈ సంబంధం ఇష్టం లేదు.' అన్నది. అమ్మ స్థిరమయిన కంఠంతో. నా మొఖం పాలిపోయిన విషయం నాకు తెలుస్తున్నది. నా ముఖంలోకి పరీక్షగా చూసింది అమ్మ. నా భుజాలు పట్టుకొని, 'నీ ఆదర్శమే గెలిచింది ప్రణవి! మీ నాన్న తానే స్వయంగా ఆ అబ్బాయి దగ్గరకు బయలుదేరారు.' అని చెప్పింది అమ్మ. సిగ్గుతో నా తల అమ్మ గుండెలో దాక్కుంది.


Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

## CALL INDIA NOW !0.59¢/MINUTE TO ANY NUMBER

**0.59¢/MINUTE (WEEKENDS) 0.59¢/MINUTE**

- Do you call India mostly weekends ?
- Do you pay more than $125.00 more or less/month on India calls ?
- Are you paying more than 0.59¢/Minute to India ?

Hai! No Need to change your current carrier!
Hai! No telephone required and 6 second billing

>>>>>>>>>If the answer is **YES !** <<<<<<<

This is the right time for you to call us and learn how you can save money on India calls with our **SURESAVER** Pre paid calling card. For More details,

PLEASE CALL: **Srinivas Polavarapu at : 201-882-9083**

## ******** MEDICAL COLLEGE SEATS ********

### ADMISSIONS ARE OPEN !!!!!

Admissions are open for the 6 (SIX) year BS/MD program in KHATMANDU/NEPAL

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY, NEPAL on successful completion of the program.)

**ACADEMIC CRITERIA:** In India : 10+2(Intermediate) In USA : High School

Please call : **Srinivas Polavarapu at : 201-882-9083**

## ******** OWN YOUR OWN BUSINESS ********

**If you have the interest in business and money to invest, at the same time when you don't have the time to look after or experience to run, our expertise will help you manage your business. Please give us a call to find out more details about lines available with us and about our "CONTRACT CAPITAL MANAGEMENT SERVICES". If you are not ready to invest, you can give us dollars againest our Indian Rupees or Properties in India.**

**Estd.1988**

**PACIFIC CONTRACTS, INC.**
MANUFACTURERS, IMPORTERS/EXPORTERS, WHOLESALE DISTRIBUTORS
434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

# రాజ నీతి

న్యాయమైన ఖర్చులకు ఎంత అవసరమో అంతకంటే ఎక్కువ ప్రజల వద్దనుంచి పన్నుల మూలంగా తీసుకో కూడదు.

ఈ రాజనీతిని చెప్పడానికి వ్యాసుల వారు మనకో మంచి కథ చెప్పారు. ఈ నాటికీ పనికొచ్చే నీతి కథ యిది. అదేమిటంటే ఓసారి అగస్త్యముని దారినపోతూ కొన్ని ప్రాణులు చెట్ల కొమ్మలు పట్టుకుని తలక్రిందులుగా వేలాడటం చూశాడు.

"ఓ జీవులారా! మీరెవరు? ఎందుకింత కఠిమైన తపస్సు చేస్తున్నారు?" అని అడిగాడు. అప్పుడా జీవులు "నాయనా. మేము నీ పూర్వీకులం. తాత ముత్తాతలం. నీవు పెళ్ళిచేసుకోకుండా వున్నావు కాబట్టి నీ తరువాత మాకు పిండప్రదానం చేసేవాళ్ళులేరు అందుకని మేమీ తపస్సు చేస్తున్నాం. నీకు సంతానం కలిగితే మాకీ దుర్గతి తప్పుతుంది" అన్నాయి.

అగస్త్యుడు అది విని. వెంటనే వివాహం చేసుకోడానికి నిశ్చయించుకున్నాడు. అదే సమయంలో విదర్భ దేశపు రాజుగారు తనకు సంతానం కలగలేదని బాధపడుతూ. చివరికి అగస్త్యుల వారిని దర్శించి. ఏదైనా ఉపాయం చెప్పమని ప్రార్థించాడు.

"మహారాజా! నీకు సంతానం కలుగుతుంది. ఓ అందమైన అమ్మాయి పుడుతుంది. ఆ అమ్మాయిని నాకిచ్చి పెళ్ళి చెయ్యండి" అని చెప్పి అగస్త్యుడు ఆశీర్వదించాడు. ఆ వరప్రసాదం వల్ల రాజుగారి భార్య గర్భవతి అయింది. కుందనపుబొమ్మ లాంటి కూతురు పుట్టింది. ఆ పిల్లకు లోపాముద్ర అని పేరు పెట్టారు. ఆమె పెరిగి పెద్దదైంది. లోపముద్ర గుణగణాలు. రూప లావణ్యాలు లోకప్రసిద్ధి పొందాయి. కాని ఆమెను వరించడానికి ఏ రాకుమారుడూ ముందుకు రాలేదు. వరిస్తే అగస్త్యులవారు ఎక్కడ శపిస్తారోనని ప్రతి ఒక్కరికీ భయం వేసింది.

ఒకనాడు అగస్త్య మహాముని విదర్భరాజు వద్దకు వచ్చి. "రాజా! ఇదివరకు నీవు నాకు వాగ్దానంచేసిన ప్రకారం నీకుమార్తెను నాకిచ్చి పెళ్ళి చెయ్యి" అని అడిగాడు. కాని. వందలాది దాసదాసీ జనం అడుగులకు మడుగులొత్తుతుంటే సేవలందుకునే తన కూతురు యీ మునికి భార్యగా వుండి అడవులలో నారచీరలతో అవస్థలు పడటం రాజుగారికి ఇష్టం లేకపోయింది. ఆ మాటే పైకి చెప్పాలంటే ముని ఏమంటాడోనని భయపడ్డాడు రాజుగారు.

రాజు. రాణి మహాదుఃఖంలో వున్నారు. లోపాముద్ర యిది గమనించి "నాన్నారూ! మీరు నా కోసం దిగులు పెట్టుకోవద్దు. ముందు వాగ్దానం చేసిన ప్రకారం నన్ను అగస్త్యముని కిచ్చి పెళ్ళి చేయండి. మీ మాట నిలుస్తుంది. ముని ఆగ్రహం తప్పుతుంది. నాకు కూడా అంగీకారమే" అంది.

తరువాత రాజుగారు లోపాముద్రను అగస్త్యుని కిచ్చి పెళ్ళి చేశారు. లోపాముద్ర మునివెంట అడవులకు వెళ్తూ తన నగలన్నింటినీ తీసి దాసీ జనానికి. చెలికత్తెలకు కానుకలుగా ఇచ్చింది. నారచీరలు ధరించి అడవులకు వెళ్ళింది.

అగస్త్యుని ఆశ్రమం గంగానదీ తీరంలోనే వుంది. అక్కడ ఆ పర్ణశాలలో పూజలు. వ్రతాలు చేసుకుంటూ. ఆశ్రమ నియమాలు పాటిస్తూ అగస్త్యునికి కోపం రాకుండా మెలుగుతోంది లోపాముద్ర.

ఒకనాడు భార్యమీద ప్రేమకలిగి అగస్త్యుడు ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. లోపాముద్ర సిగ్గుతో తల వాల్చుకుంది.

"స్వామీ! నాదో కోరిక!!" అంది నమ్రతగా.

"ఏమిటీ?" అన్నాడు అగస్త్యుడు.

"మా అమ్మగారి ఇంట్లో వున్నప్పుడు నేను కట్టుకున్న పట్టువస్త్రాలు. పెట్టుకున్న నగలతోనే మీరు నన్ను చూడాలి" అంది.

"నువు చెప్పినట్టు చేయడానికి నాకంత డబ్బు లేదే" అన్నాడు అగస్త్యుడు.

"అలా అనకండి. మీరు శక్తిసంపన్నులు. తపోబలం కలవారు. మీరడిగితే ఏ రాజు కాదనగలడు?" అంది లోపాముద్ర.

అలాగే అని బీద బ్రాహ్మణ వేషంలో రాజులను యాచించడానికి బయలుదేరాడు అగస్త్యుడు.

చాలా భాగ్యవంతుడని పేరు పొందిన ఒక రాజుగారి దగ్గరకు వెళ్ళి. "నాకు దానం చేసినందువల్ల మీకు నష్టంకానీ. మరొకరికి కష్టంగానీ కలగకుండా వుంటే నాకు కొంత ధన సహాయం చేయండి" అని వినయంగా అర్థించాడు. అప్పుడా రాజుగారు తన రాజ్యం తాలూకు ఆదాయ వ్యయాలను దాచకుండా లెక్కలన్నింటినీ మునిగారికి చూపించాడు. ఆ లెక్కలన్నీ చూస్తే రాజ్యంలో వచ్చే రాబడికీ. ఖర్చులకూ సరిగ్గా సరిపోయింది. మిగులు అనేది లేనేలేదు.

"మీవద్ద దానం తీసుకుంటే మీ ప్రజలు కష్టపడవలసి వస్తుంది. నాకు ఎంతైతే సహాయం చేస్తారో మళ్ళీ అంతా ప్రజల మీద పన్ను వేయాల్సి వస్తుంది. కాబట్టి ఏమీ వద్దు" అని అగస్త్యుడు వెళ్ళిపోయాడు.

ధర్మం తప్పక పరిపాలించే ఏ రాజు వద్దనైనా సరే దానం పుచ్చుకుంటే. తీసుకున్న దానం మేరకు ప్రజలు కష్టమూ నష్టమూ పడవలసివస్తుందని అగస్త్యులవారు అప్పుడు తెలుసుకున్నారు.

అదీ కథ.

---

ఒక ధర్మకర్త ఎండోమెంట్స్ ఇనస్పెక్టరు ఇల్లు వెదుకుతూ, దారిలో ఒక వ్యక్తిని యిలా అడిగాడు:

'ఏమండీ గుళ్ళమీద ఇనస్పెక్టర్ ఇల్లు ఎక్కడో మీకు తెలుసా?'

'గుళ్ళమీద ఉండేది ఇనస్పెక్టరు కాదయ్యా!... పావురాలు.'

— వై రాజగోపాల్, నెల్లూరు-2


Full Color • High Quality • Budget Based



Arangetram

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*



ACCU-PRINTS, Inc.

(609) 627-2228

# మెలిక

రాధిక నోరి Tallahassee, FL

ఇంటర్వెలులో లైట్లు వెలిగాయి. బయటకి వెళదామని లేచి నిలబడ్డ సూర్యానికి రెండు వరసల అవతల ఒక మూలగా సౌందర్య కనిపించింది. బయటకి వెళ్ళే వుద్దేశ్యం మార్చుకుని నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు. రెప్ప వాల్చకుండా సౌందర్య వైపే చూస్తున్న అతని మనసులో అనేక ఆలోచనలు వేయి విధాల పరుగులు తీస్తున్నాయి. వద్దనుకున్నా మనసుతో పాటు చూపులు కూడా అటే నిలిచిపోయాయి.

పెళ్ళి చూపులప్పుడు సౌందర్య మీద నుంచి కళ్ళు మరల్చుకో లేక పోయాడు సూర్యం. పేరుకు తగ్గట్లు రతి అన్నా, రంభ అన్నా, ఇంకేమన్నా ఆమె అందానికి సరి రావు. ఏ విషయంలోనూ ఆమెకి ఏ వంకా లేదు. కానీ వున్న లోపం అల్లా ఆమె పుట్టి పెరిగిన మధ్య తరగతి వాతావరణం లోనూ, తగినంత కట్నం ఇచ్చి ఆమె అందచందాలకి తగిన ఏ మహారాజునో తీసుకు రాలేని ఆమె తండ్రి అసహాయతలోనూ, ప్రపంచ జ్ఞానం లేకుండా నవలలు, సినిమాలలో లాగ జీవితం పంచరంగుల చిత్రంలా కమ్మగా వుంటుందని కలలు కంటున్న ఆమె అమాయకపు మనసులోనే వుంది. పెళ్ళి చూపుల ఘట్టం అతి మధురంగా గడచిపోయింది.

సూర్యానికి సౌందర్యని ఏమైనా సరే వదులుకోవాలని లేదు. అంతటి అందగత్తెను కట్నం లేకుండా అయినా చేసుకు తీరాలని చాలా కోరికగా వుంది. కానీ అతను అప్పుడు చాలా చిక్కు సమస్యలో ఇరుక్కున్నాడు. మంచి మార్కులు రాక, డొనేషన్లు కట్టే శక్తి లేక డాక్టరు, ఇంజనీరు కాలేకపోయాడు అతను. కనీసం ఎలాగైనా కష్టపడి ఎక్కడో ఒకచోట ఆఫీసరు పదవినన్నా సంపాదించటానికి శత విధాల ప్రయత్నిస్తున్నాడు. తెలిసిన ఒక స్నేహితుని ద్వారా ఒక కంపెనీలో అతను కుదుర్చుకున్న బేరం ప్రకారం కొన్ని వేలు లంచం ఇస్తే ఆ ఆఫీసరు పోస్టు అతని చేతిలో వుంటుంది. కానీ లంచం ఇచ్చే శక్తి అతని బొటాబొటి జీవితానికెక్కడిది? ఉన్న కొద్దో గొప్పో ఆస్తంతా ఆడ పిల్లల పెళ్ళిళ్ళ కోసం ఖర్చు పెట్టిన అతని తండ్రికి మాత్రం ఎక్కడిది?

ఈ చిక్కు సమస్యకు ఒకే ఒక పరిష్కార మార్గం కనిపించింది సూర్యానికి. ఎలాంటి ప్రత్యేకతలు, చదువు సంధ్యలు, చెప్పకోదగ్గ వుద్యోగ హోదాలు లేకపోయినా మగవాడుగా పుట్టాడు కాబట్టి కట్నం రూపంలో డబ్బు సంపాదించ వచ్చు. ఆ కట్నాన్ని లంచంగా ఇచ్చి ఆఫీసరు పదవినీ చేజిక్కించుకోవచ్చు. అందుకే సౌందర్య అందాన్ని మించిన కట్నం ఏముటుందని మనసు ఘోష పెడుతున్నా, ఆ మనసు గోలని అణచి, కట్నం విషయంలో పట్టుబట్టాడు అతను.

ఈ కట్నం ప్రసక్తి వింటూనే సౌందర్య ఆశ్చర్యపోయింది. తన తండ్రి శక్తి ఆమెకు తెలుసు. సూర్యం ఆశలు, ఆలోచనలే ఆమెకు తెలియవు. తన అందాన్ని మెచ్చి ఏ మహారాజో వలచి వరమాల వేస్తాడన్న ఆమె నమ్మకం గాలిమేడలాగా కూలిపోయింది. కట్నం ముందు అందం ఓడిపోక తప్పలేదు.

పాపం, సూర్యానికి లంచం ఇవ్వనందున ఆ ఆఫీసరు వుద్యోగం, కట్నం ఇవ్వలేనందుకు సౌందర్యకు సూర్యంతో వివాహం – ఈ రెండూ తప్పిపోయాయి. సౌందర్య తనకు దక్కనందుకు సూర్యం, అపూర్వమైన తన అందానికి ఇంతటి పరాజయం లభించినందుకు సౌందర్య—ఇద్దరూ చాలా బాధ పడ్డారు. కానీ ఒకరి విషయం మరొకరికి తెలియదు.

ఇన్నాళ్ళ తర్వాత మళ్ళీ సౌందర్యని చూస్తుంటే సూర్యం మనసులో ఏదో అలజడి మొదలయింది. కళ్ళు తెర మీద బొమ్మలను చూస్తున్నా మనసు పరిపరి విధాల ఆలోచిస్తోంది. ఇంటర్వెల్ తర్వాత సినిమా కొంచెం కూడా చూడలేదు అతను. సినిమా ముగిసిన తర్వాత సౌందర్య కళ్ళ పడకుండా వెళ్ళి పోవాలనుకున్నాడు. కానీ అది కూడా జరగలేదు. జనం రద్దీ తగ్గిన తర్వాత మెల్లిగా వెళదామని ఒక పక్కగా నిలబడ్డ సౌందర్య సూర్యాన్ని చూడనే చూసింది. ఆనాడు పెళ్ళి చూపుల తర్వాత ముఖాముఖి కలవటం ఇదే మొదటిసారి ఇద్దరికీ. సౌందర్యకి ఒక్కసారి ఆనాడు తను పొందిన అవమానం గుర్తుకొచ్చింది. అంత దగ్గరగా సౌందర్యని చూస్తుంటే సూర్యానికి తను పోగొట్టుకున్నది వేయింతలుగా కనిపిస్తూ ఇంకా బాధగా వుంది. అవమానంతో ఒకరికి, ఆశాభంగంతో ఇంకొకరికి వూపిరాడటం లేదు. కానీ పైకి మాత్రం ఇద్దరూ నవ్వు తెచ్చి పెట్టుకున్నారు.

'బాగున్నారా?' అంటూ మొదట సూర్యమే పలకరించాడు.

'ఆ!' అంది ఏదో ఆలోచిస్తూ.

'ఒక్కరే వచ్చారా?' అన్నాడు సూర్యం, సౌందర్య తమ్ముడి వైపు చూడనట్లు నటిస్తూ. ఇంకేం మాట్లాడాలో తెలియటం లేదు అతనికి.

'నేనూ, తమ్ముడూ వచ్చాం. మా వారు ఇక్కడ లేరుగా ప్రస్తుతం.' అంది మెల్లిగా సౌందర్య.

యధాలాపంగా వింటున్న సూర్యం ఉలిక్కి పడ్డాడు. తన వులికి పాటును కప్పి పుచ్చుకుంటూ ఆతృతగా, ప్రశ్నార్థకంగా ఆమెవైపు చూశాడు.

'మా వారు అమెరికాలో ఉంటారు. నేను కూడా వచ్చే నెలలో వెళ్ళిపోతున్నాను. మా పెళ్ళి చాలా హఠాత్తుగా కుదిరిపోయింది. టైము లేక చాలామందిని అసలు పిలవనే లేదు.' సిగ్గు పడుతున్నట్లుగా తల వంచుకుని మెల్లిగా అంది సౌందర్య. కానీ ఆ గొంతులో పలికిన గర్వాన్ని వింటూంటే అసూయతో భగ్గుమంది సూర్యం మనసు.

' నన్ను కూడా మా ఆఫీసు వాళ్ళు వచ్చే నెలలో జర్మనీ పంపిస్తున్నారు ఏదో ట్రైనింగు కోసం. అక్కడి నుండి అమెరికా వస్తా లెండి మీ యింటికి.' అప్రయత్నంగా అనేశాడు సూర్యం. అతనేం మాట్లాడుతున్నాడో అతనికే తెలియటం లేదు.

'ఒక్కరే వస్తారా?' ఏదో తెలుసుకోవాలన్నట్లుగా అడిగింది సౌందర్య.

'ఆఫీసువాళ్ళు నా ఒక్కడికే పే చేస్తున్నారనుకోండి. కానీ మా ఆవిడని నా డబ్బుతో నేను తీసుకొస్తున్నాను. ఇద్దరం కలిసి వెళ్తే బాగుంటుంది కదా!' దర్పంగా అన్నాడు సూర్యం.

ఏదో తెలియని అశాంతితో సౌందర్య మనసు మూలిగింది.

వాళ్ళిద్దరూ అలా ఎంతసేపు మాట్లాడుతూ వుండేవారో కానీ, జనం పూర్తిగా వెళ్ళిపోవటంతో థియేటరు పరిసరాలన్నీ నిర్మానుష్యంగా అయ్యాయి. సెకండ్ షో కోసం జనం మెల్లిగా రావటం మొదలెట్టారు. బాగా ఆలస్యం అవటంతో ముందుగా సౌందర్యే అంది. 'ఇక వెళతానండి. ఆలస్యం అయింది.' అని.

తమ్ముడితో కలిసి ఆమె వెళ్ళిపోయిన తర్వాత మెల్లిగా ఇంటి వైపు దారి తీసాడు సూర్యం.

'ఎందుకక్కా ఆయనతో అలా అన్ని అబద్ధాలు చెప్పావుయ' బిక్క మొహం వేసుకుని అమాయకంగా అడుగుతున్న తమ్ముడితో,

'నువ్వూరుకోరా. నీకు తెలియదు. అలాంటి వాళ్ళతో అలాగే చెప్పాలి.' అంటున్న సౌందర్య మనసులో ఏదో కక్ష తీర్చుకున్న తృప్తి

లాంటిది మెరిసింది.

'కట్నం కావాలిట. అందం చాలదు కోబోలు. ఇప్పుడు భార్య ఏపాటి కట్నం తీసుకొచ్చిందో! చూడటానికి ఎలా వుంటుందో? అయినా ఆవిడ ఏలా వుంటే తనకెందుకు? ఈ విషయాన్ని ఇంక మర్చిపోవాలి.' పదేపదే తనను తానే హెచ్చరించుకుంది.

కళ్ళు మూతలు పడుతూంటే నడుం వాల్చిన తల్లి, తలుపు తట్టిన శబ్దం విని తలుపుతీస్తూ అంది, 'ఎక్కడికెళ్ళావురా సూర్యం? ఇంత ఆలస్యం అయిందేమిటీ?'

ఎంతో ఆతురతగా అడుగుతున్న తల్లిపై తన కోపాన్ని, విసుగునూ ప్రదర్శించాడు సూర్యం.

'ఎక్కడికో అక్కడికి వెళ్ళాలే అమ్మా! అన్ని వివరాలూ మీకే కావాలి. ప్రతీ దానికీ ఆరాలు, అజలూ.' విసుగ్గా సమాధానం చెప్పి తన గదిలోకి వెళ్ళిపోయాడు సూర్యం. కొడుక్కి ఈ అకారణ కోపం, విసుగు ఎందుకో ఆ తల్లికి అర్ధం కాలేదు.

'ఏమిటే, నీ కొడుకు ఏదో పెద్దగా అరుస్తున్నట్లున్నాడు? ఇంత ఆలస్యంగా ఇంటికి వచ్చి పైగా ఆ అరుపులు, విసుగు కూడా ఎందుకు? చేస్తున్నది గుమాస్తా ఉద్యోగం అయినా పెద్ద ఆఫీసరుని తలదన్నే దర్పానికి మాత్రం లోటు లేదు.' కోపంగా ఇంకా ఏదో అనబోతున్న తండ్రితో ఏదో సర్ది చెపుతోంది తల్లి. కాళ్ళు కడుక్కొని వంటింట్లో భోజనానికి కూర్చున్న సూర్యానికి వాళ్ళిద్దరి మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. కాస్సేపటికి అతని భోజనం పూర్తయింది. పడుకునే ముందు తల్లి అతని దగ్గరకి వచ్చి మౌనంగా నిలబడటం చూసాడు.

'ఏమిటే? ఏం కావాలి?' సహనాన్ని తెచ్చిపెట్టుకుంటూ అడిగాడు సూర్యం, అతనికి కాస్సేపు ఒంటరిగా వుండాలని వుంది.

'మొన్న మనం చూసొచ్చిన పెళ్ళి సంబంధం వాళ్ళు కబురు చేసారురా. మనం అడిగినంత కట్నం వాళ్ళు ఇవ్వలేరుట. ఏం చెప్పమన్నావు వాళ్ళకి?' మెల్లిగా అడిగింది తల్లి.

'ఏదో ఒకటి చెప్పండమ్మా. మీ యిష్టం నన్నేమి అడగద్దు.' విరక్తిగా అనేసి అటు తిరిగి పడుకున్నాడు సూర్యం. వింతగా అతని వైపు చూసి ఎంతకీ అతను కదలక పోవటంతో మౌనంగా అక్కడ నుండి వెళ్ళిపోయింది అతని తల్లి.

'అమెరికా వెళ్తోందిట వచ్చే నెలలో. ఇంత అందగత్తెను ఏ మహా రాజు వరించి వివాహమాడాడో!' సౌందర్య గుర్తు వచ్చిన కొద్దీ సూర్యానికి అశాంతీ ఎక్కువవుతోంది. పక్క మీద అటూ ఇటూ కదులుతున్నాడు.

ఆ రాత్రి సూర్యానికీ, సౌందర్యకీ ఇద్దరికీ కంటి మీద కునుకు రాలేదు. కానీ ఎవరిమటుకు వారే ఎదుటి వారిని మోసం చేసామని తృప్తి పడుతున్నారు.




## మాటలు జాగర్తగా రానీ

పిల్లలు తిరిగిరాని ఒక మబ్బు సాయంత్రం
దిగులు రెక్క బరువుగా నీ మీద వాలుతున్నప్పుడో
రైలు కిటికీ నీ కన్నుల ముందు
ఆకుపచ్చగా పరిగెడుతున్నప్పుడో
ఒక్కడివీ నీ ఒడ్డున నువ్వు ఇలా
గులకరాళ్ళ వలయాలు విసురుతున్నప్పుడైనా
కొంచెం
ఊహలు జాగర్తగా రానీ
ఊహలే కదా ఉండుండి నీ మాటలు
మాటలంటే మాటలు కాదుగా శీనూ
నడిరాతిరి రవిశనకర్ పార్లర్‌లో
రెండు ప్లేట్ల ఉల్లిదోశ
ముద్ద చట్నీ ఎగ్గొట్టాలప్పుడో
చలి చలికాలపు వెన్నెల గట్టుల
రాగి మంటల చుట్టూ
నలుగురు మిత్రులూ చలికాగుతున్నప్పుడో
అమ్మ సెకండ్ షో పిమ్మట అన్నం పెట్టేటప్పుడైనా
కొంచెం
మాటలు జాగర్తగా రానీ
మాటలే కదా మరలి మరలి నీ చేతలు
చేతలంటే మాటలు కాదుగా శీనూ
మంచు పొద్దుటే ఇంటెన్సివ్ కేర్
ఆకుపచ్చ బట్ట కత్తెరల తళతళలందు నువ్వు విధాతవైనప్పుడో
ఆఫీసు ఫైళ్ళు వానారంభపు వేడి వేడి కాఫీలకు అడ్డొచ్చినప్పుడో
కొవ్వొత్తుల కార్పెట్‌పై నిన్ను నీవు
విత్తనంలా పుస్తకాలలో ఎత్తుకున్నప్పుడో
ఏమి చెయ్యకుండా ఉంటే
ఒక గొప్ప తపస్సు తలకెత్తుకున్నప్పుడో
ఎర్ర చేను నాట్లప్పుడో అయినా
కొంచెం
చేతలు జాగర్తగా రానీ
చేతలే కదా చివరకి మన రాతలు

— కనకప్రసాద్
*Gainsville, Fl*

## నూతన వత్సరమా స్వాగతం–1995

నూతన వత్సరానికి స్వాగతం
ఎవరు వచ్చిన రాకున్న
నీరాక మాత్రం ఆగదెన్నడు

చిరు నవ్వులు చిందిస్తూ
కాలియందియలు రవళిస్తూ
అందర్ని పలుకరించగ కదలి వచ్చేవు

మా బాధలను మురిపించేవు
అందుకే పలుకుతున్న నీకు
నూతన వత్సరమా! విష్ యూ హ్యాపీ న్యూయియర్

— దూపాటి శేషకుమారాచార్యులు
*Khammam, AP*

# PROVERBS AND THEIR TELUGU EQUIVALENTS

P.V. Rama Rao, Mahwah, NJ

Our deeds whether good or bad follow us like shadows.
కన్నేల బోయెనోయి కనకలింగమా అంటే చేసుకొన్న కర్మమోయి శంభులింగమా.

A bad workman quarrels with his tools.
ఆడలేని బోగముది మద్దెల బాగు లేదన్నట్లు.

Distance is the enchantment of view.
ఆ గట్టుకి ఈ గట్టు పచ్చ.
పొరుగింటి పుల్లకూర రుచి.

To carry coal to Newcastle.
కుమ్మర వీధిని కుండలమ్మరాదు.

Time and tide wait for no man.
అయ్య వచ్చువరకు అమావాస్య ఆగదు.

A bird in the hand is worth two in the bush.
రేపటికి వచ్చు పనసపండుకంటే నేటి(చేతిలోని) కమలాపండు శ్రేష్టము.

People living in glasshouses should not throw stones at others.
తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు.

Everybody beats his own trumpet.
కాకి పిల్ల కాకికి ముద్దు.

Cat's paw.
సొమ్మొకడిది, సోకు మరొకడిది.

May be a slip between cup and lip.
చేతిలోని కాఫీ నోటిలో కెళ్ళేవరకు నమ్మకం లేదు.

To add insult to injury.
గోరు చుట్టుకు రోకటి పోటు.

Judge not that ye be not judged.
నీ కంటిలోని నలుసుని ముందు తీసి, ఇతరుల కంటిలోని నలుసుని తియ్యి.


*ఉగాది సంరంభం – ఏప్రిల్ 8, 1995*

Ugadi Celebrations, April 8, 1995



## Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam

[Welfare Committee (Regd. No. 1603/94), Kapra Municipality - RangaReddy District, A.P.]
*Office Address:* H. No. 5-12-1, Mangapuram Colony, Meerpet, Moula Ali, Hyderabad 500 040, A.P., INDIA.
*Phone:* 622093 (PP), 622456, 620769, 624127.

### APPEAL

With the blessings of His Holiness Jagadguru Sankaracharya of Kanchi Kamakoti Peetam, Sri Sri Sri Jayendra Saraswati Swamiji and Sri Sri Sri Vijayendra Saraswati Swamiji, devotees residing in Meerpet and Mallapuram within the municipal limits of KAPRA have taken up on hand the renovation and construction of temples for lord Mallikharjuna Swami, Ganapathi, Subrahmanya Swami, Ayyappa Swami, Bhramarambha and Kanyaka Parameswari along with a beautiful Kalyana Mandapam, Veda Patasala etc., on the hillock, "KAILASAGIRI" which is near the Andhra Pradesh housing board colony, Moula Ali. The devotees have formed "Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam Committee" with Sri Bandura Raja Reddy (Ex. Chairman, Kapra Municipality) as patron, Sri GangiReddy Venkata Rama Reddy as Chairman and 27 members. Many religious leaders who visited this Kailasagiri were attracted by the scenic surroundings and the serene atmosphere and felt this will one day become a pilgrimage center and will attract countless devotees. They advised that the temple complex should be completed at the earliest for which Sri Kanchi Kama Koti Peetadhipathulu have given their divine blessings. This magnificent task involves heavy expenditure and can take shape only with the help and cooperation of distinguished personalities in different walks of life like business, industry, Government Service etc. We appeal to benevolent public to kindly contribute their mite and make this project a grand success. This not only helps to preserve and nourish our ancient Bharatiya spiritual culture but also be a beacon light to the generations for leading a happy, spiritual and peaceful life. The donors will be honored as **"Maha Rajadhi Raja Poshakulu"** for the donation of worth Rs. 50,000/- and above; **"Maha Raja Poshakulu"** for Rs. 25,000/- and above; **"Rajadhi Raja Poshakulu"** for an amount of Rs. 15,000/- and above; **"Raja Poshakulu"** for devotees donating Rs. 5000/- and above. The names of such donors are permanently installed in Temple Complex. If any devotee is willing to construct a single temple of their choice costing about Rs. 2,50,000 to 3,00,000/- or the common mantapam covering the temples of Sri Mallikharjuna, Sri Bhramarambha and Sri Ganapathi costing about Rs. 5,00,000/- such a temple or mantapam will be built in the name of the devotee or his/her family members. May we once again request you to be a partner in this spiritual venture and thereby receive the blessings of the supreme Lord for everlasting happiness. The cheque or Demand Draft may be sent to the office address, duly crossed in favor of "Sri **Kailasagiri Mallikharjuna Swami Devasthanam Welfare Committee**", payable at State Bank of Hyderabad, Moula Ali Branch, Hyderabad.

*Yours in service of the Lord,*
*Devasthanam Committee Members.*

**Chairman:** G. Venkata Rama Reddy
**Gen. Secretary:** V. V. Rama Murthy

# You Can't take it with you!

***by* Sekhar Vemparala, CFP**

Many of us have taken great care and effort in planning for our futures. We bought homes, saved for education, and planned for retirement. Over the course of a life time, many of us have built a sizable "nest egg" as a result of our good planning. Unfortunately, the area of planning that many people avoid - often until the last possible time in their lives - is planning for the inevitable transfer of their "nest eggs" to someone else when they die.

There are many reasons why people avoid planning for the disposition of their estate. Some feel they don't have enough investments to worry about, or it may be difficult to decide who they want to receive their assets. But whatever the reasons behind their indecision, people who don't plan for their death may be leaving unpleasant surprises for their friends and family.

For instance, if you die without a will, or if your will is so outdated it has no bearing on your current situation, the state may be making many of your "estate planning" decisions for you. That's because the state has certain rules about who will receive your property when you die if you don't make specific designations through a will or other legal document.

Just as important as who gets your money is how much money is left after estate costs. As you may know, many of your assets may be subject to "probate". Probate is the process of distributing your assets through a court after your death, and there are certain administrative costs associated with probate. Probate is also a lengthy process, with delays in administration sometimes taking up to a year for smaller estates, longer for larger estates.

Other ways to reduce assets subject to probate include designation beneficiaries on life insurance policies and retirement plans or creating a trust. There are many types of trusts available, and some people create "revocable trusts" to avoid the time and expense of the probate process. Because assets held in the trust are not subject to probate, the fees of the executor and attorney may be greatly reduced, especially if the fees are based on the value of the probate estate. It's best to get the advice of a qualified lawyer or financial advisor to help determine the options that are best for you. You don't have to be wealthy to benefit from an estate plan. In fact, if you don't plan ahead, you'll probably leave a substantial amount of your estate to the IRS rather than your family.

Your estate will most likely include life insurance, qualified plan benefits, real estate,property, savings and other assets. If you haven't done any planning, when you sit down and calculate the value of your estate, there probably will be more there than you'd thought. No matter how large or small your estate is, an estate plan can give you and your family peace of mind. An estate plan can help you minimize the amount of taxes your heirs will have to pay. Other costs your heirs may be held responsible for if you haven't planned ahead are funeral costs, any debts you have incurred, state death taxes and federal estate taxes. These costs will depend on the value of your estate and where you live but if not planned for, they could quickly reduce the value of your estate.

An estate plan can mean the difference between getting by and getting ahead. Without a plan you could leave your family financial and legal difficulties. Your family could be forced to make difficult decisions that affect the value of your estate and their future financial security. The value of your estate could be cut in half from the cost of federal estate taxes, state death taxes,administrative expenses and probate costs.

If you're still saving for retirement or you're already enjoying retirement, now is the time to plan ahead. An estate plan is more than just minimizing taxes and distributing assets. It should be part of a complete financial plan that can help you meet your short-term and long-term financial objectives. Estate planning can be a complex issue and it may be to your benefit to seek the professional help of an attorney or financial advisor.•

---

Sekhar Vemparala, a Certified Financial Planner, practices as a Financial Advisor with American Express Financial Advisors, with offices in Paramus, NJ

# అమెరికా సంబంధం

తేజస్వి గోపాలకృష్ణ



# 'రాజా–లక్ష్మీ' పురస్కార ప్రదానోత్సవం

దూసి ధర్మారావు, Visakhapatnam, AP

నవంబరు 19, 1994, విశాఖపట్నం కళాభారతి లో విశ్వవిఖ్యాతమైన 'రాజా–లక్ష్మీ' పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందన్న వార్త ప్రపంచం నలుమూలలకీ వ్యాపించింది. అటు న్యూయార్క్, వాషింగ్టన్, న్యూజర్సీ, లండన్ వంటి పాశ్చాత్య మహానగరాలనుండి, ఇటు ఢిల్లీ, మద్రాసు వంటి భారతీయ నగరాలనుండీ అందరూ విశాఖ చేరుకున్నారు.

కళలు, సాహిత్యం, విద్య, వైజ్ఞానిక రంగాలలో సమాజానికి విశిష్టమైన సేవలందిస్తున్న నిష్ణాతులను ఏటేటా సన్మానించి, విశ్వ మానవ హృదయాన్ని పలకరించే ధ్యేయంతో శ్రీ పి.వి. రమణయ్య రాజా 1979లో ఈ అవార్డు స్థాపించారు. రాజాగారి సతీమణి శ్రీమతి మహాలక్ష్మమ్మ గారి పుట్టినరోజు ఆగస్టు 15న ప్రకటించి, వారి పుట్టినరోజు నవంబరు 19న అవార్డు ప్రదానం చేస్తారు.

1994 సంవత్సరానికి ఉన్నత విద్యారంగంలో హిమశిఖరంలాంటి విద్యావేత్త డా. జి.రామిరెడ్డి గారిని 'రాజా–లక్ష్మీ' పురస్కారం వరించింది. ఆయన ప్రసాదించిన దూర విద్యా విధానం (Distance Education) భారత ఉపఖండంలో ఎంతోమందికి విద్యాగంధం అందిస్తున్నది. ప్రస్తుతం యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులుగా ఉన్న రామిరెడ్డి, ప్రప్రథమంగా ఇండియాలో ప్రారంభించ బడిన 'ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ, ఇందిరా గాంధీ జాతీయ ఓపెన్ యూనివర్సిటీ'లకు మొదటి కులపతి. ఆసియా ఖండంలోని ఓపెన్ యూనివర్సిటీల సంఘానికి ఆయన ప్రధాన కార్యదర్శి. వాంకోవర్ (కెనడా) 'కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్' సంస్థకు ఆయన తొలి ఉపాధ్యక్షులు. అటు తాయ్‌లాండ్ నుండి సౌత్ ఆఫ్రికా దాకా, ఇటు కెనడానుండి శ్రీలంక దాకా, ఆయన చేసిన విశ్వ విద్యా పర్యటనలు ప్రపంచ దేశాలను విద్యా సంపన్నం చేశాయి. ప్రొ. రామిరెడ్డి గారిని ఆరు విశ్వవిద్యాలయాలు డాక్టర్ ఆఫ్ యూనివర్సిటీస్‌తో సత్కరించాయి.

1988లో భారత ప్రధాని 'జాతీయ పౌర పురస్కారం', 'స్వామి ప్రణవానంద' పురస్కారం ఆయనకు లభించాయి.

ప్రపంచ సమాఖ్య అధ్యక్షులు డా. వి.యల్.దత్తు అధ్యక్షత వహించిన విశ్వవేదిక లాంటి సభలో చి. రాజేష్ సన్మాన పత్రం చదువుతుండగా డా. దత్తు గారి చేతులమీదుగా ప్రశంసా పత్రం ప్రొ. రామిరెడ్డి గారికి అందించారు.

భారతీయమైన 'రాజా–లక్ష్మీ' అవార్డుకు అంతర్జాతీయ ఔన్నత్యం కలిగించే అమెరికా న్యూ జర్సీ తెలుగు కళా సమితి ద్వారా అందించే డా. కె.వి. రావు, జ్యోతి రావుల బహుమానం ఆయనకు అమెరికాలో అందింపబడుతుంది. ఇది కాక కొలరేడోకు చెందిన డా. సోమయాజుల చలపతి రావు స్థాపించిన పురస్కారమూ, వాషింగ్‌టన్ తెలుగు సొసైటీ ద్వారా డా. శ్రీమతి – శ్రీ మొదలి శర్మ గారి బహుమానమూ కూడా రామిరెడ్డి గారిని ఇదే సంవత్సరంలో వరిస్తాయి.

ఈ అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవడానికి ఆయనను అమెరికా రమ్మని ఆహ్వానించడానికి న్యూ జర్సీ తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు డా. వరద శ్రీశైలం ఈ సభకు విచ్చేసి అంతరాజతీయ శోభను సంతరించారు.

ఇదికాక రాజాగారి షష్టిపూర్తి సంవత్సరం 1987 నుండి ప్రారంభించిన సాహితీ పురస్కారం ఈ యేడు ఆచార్య పోణంగి శ్రీరామ అప్పారావు గారిని వరించింది. ఆయన ఆంధ్ర సంస్కృతీ వ్యవహారాల ప్రత్యేకాధికారిగా, అంతర్జాతీయ తెలుగు సంస్థ వ్యవస్థాపక నిర్దేశకులుగా, అనేక హోదాలలో ఐదు దశాబ్దాలుగా, ఆంధ్ర భాషా సాహిత్యాలకు విశిష్ట సేవలనందిస్తున్నారు. ఆయన రచించిన 'భరతుని నాట్య శాస్త్రం' 1961 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు నోచుకుంది. వారి 'అభినయ దర్పణం', 'సాత్వికాభినయం', 'ఉత్తమాంగాభినయం', ' చేష్టాకృతాభినయం' వంటి గ్రంధాలు ఆంధ్ర నాట్య సరస్వతికి అమూల్యాభరణాలు. ఇవికాక నాటకాలు, చంపూ కావ్యాలూ, విమర్శలు, జీవిత చరిత్రలు లాంటి శతాధిక రచనలు చేసిన సాహితీవేత్త ఆయన. పదివేల రూపాయల వార్షిక 'రాజా–లక్ష్మీ' సాహితీ పురస్కారం ఆయనకు బహూకరించడం జరిగింది.

అమెరికాలో ఉంటున్న డా. ఎమ్.డి.ఎన్. రావు తమ తలిదండ్రుల పేర స్థాపించిన MAN-MAP అవార్డు శ్రీమతి ఎమ్.డి.ఎన్. రావు ఇదే వేదిక మీద శ్రీ అప్పారావు గారికి బహూకరించారు. ఇది కాక న్యూయార్క్ కలశపూడి శ్రీనివాస రావు గారి సాహితీ పురస్కారం న్యూజర్సీ తెలుగు కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జొన్నాడ రామకృష్ణ గారి సతీమణి శ్రీమతి సావిత్రి అందించారు. వీరిద్దరూ అమెరికానుండి వేంచేశారు

శ్రీ మహాలక్ష్మీ రమణయ్య రాజా షష్టిపూర్తి సందర్భంగా ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తున్న రాజా–లక్ష్మీ వైదిక పురస్కారం ముఖ్య అతిథిగా వచ్చిన సద్గురు శ్రీ సివానంద మూర్తి గారు ప్రకటించారు. 1994 సంవత్సరానికి బ్ర.శ్రీ లంక వేంకటరామ సోమయాజి ఘనాపాటిని ఎంపిక చేశారు. ఈయన ఋగ్, యజుర్వేదాలలోనే కాక పతంజలి మహా భాష్యం, న్యాయ తర్క మీమాంస శాస్త్రాలలో విజ్ఞానం మూర్తీభవించిన వృద్ధమూర్తి. వయోభారం వలన సభకు రాకపోయినా, వారి స్వగ్రామంలో ఈ సత్కారం జరుగుతుందని ప్రకటించారు.

'రా.వి. శాస్త్రి గారి రచనలు–జీవితం' అంశం మీద 'రాజా–లక్ష్మీ' సంస్థ పోటీలు నిర్వహించింది. తిరుపతిలో అధ్యాపకులుగా పని చేస్తున్న డా. కందాళం రాఘవాచార్యుల రచన అత్యుత్తమంగా ఎంపిక చేయబడింది. ఈ సభలో శ్రీ రాఘవాచార్యుల వారికి బహుమానం ఇచ్చి శాలువతో సత్కరించారు.

1979 నుండి నేటివరకు 'రాజా–లక్ష్మీ' పురస్కారాలు పొందినవారి ఛాయా చిత్రాలతో రూపొందించిన ఒక పెద్ద జ్ఞాపికను అభిమాని శ్రీ చంద్రమౌళి దత్తుగారి చేతుల మీదుగా రాజాగారికి బహూకరించడం ఒక విశేషం.

ఇంగ్లండులో ఇంగ్లీషు వారికి ఆంగ్ల పాఠాలు బోధించే ఆంధ్రుడు డా. గూటాల కృష్ణమూర్తి, ప్రొ. ప్రసన్న కుమార్, ప్రఖ్యాత సినీ నటుడు గొల్లపూడి మారుతీ రావు, పూర్వ మేయర్ శ్రీ డి.వి. సుబ్బారావు, జిల్లా కలెక్టరు శ్రీ అజయ్ కల్లమ్, డా. పప్పు వేణుగోపాల రావులు ప్రసంగించారు.

ప్రొ. రామిరెడ్డి తన కృతజ్ఞతా ప్రసంగాన్ని నవ్వుల జల్లుల మధ్య ముగించారు. తెలుగువారు వరినారి లాంటివారు. 'They do not prosper unless trnsplanted' అన్నప్పుడూ, వైస్ ఛాన్సలర్‌గా ఆయన అనుభవాలు వివరిస్తున్నప్పుడూ సభ హాయిగా నవ్వుకుంది.

(దూసి ధర్మారావు గారి రచనలోని ముఖ్య విషయాలు మాత్రమే పైన రాయడం జరిగింది. ......... –మూర్తి భావరాజు)

BURGdorff
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# శివరాత్రి



శ్రీ శివ మహాదేవుని విభూతి ధరించని లలాటం, ఈశ్వరార్చన చేయని జన్మం, శివ సంబంధం లేని విద్య, శివాలయం లేని గ్రామం హీనములు, నీచములు, నింద్యములని జాబాలోపనిషత్తు నిర్దేశించింది.



"చరాచరాత్మక తనుధ్యానే భవనీపతే సాయుజ్యం మమ సిద్ధమంత్ర భవతి" అన్నది ఆదిశంకరుని వచనం. పరమేశ్వరుని చరాచర ప్రపంచ రూపునిగా తెలిసికొని ధ్యానిస్తేనే సాయుజ్యముక్తి కలుగుతుంది అన్నది శంకర వచన తాత్పర్యం. సకల స్వరూపాలు శివుడని తెలిసికొన్నాడు కనుక బ్రహ్మాండానికి ప్రతీకమైన లింగాన్ని పూజించి జగత్ప్రభువై, జగద్గురువై- రుద్రభక్తిమూలంగా ఈ దృశ్య ప్రపంచమంతా ఆవరించి, అదృశ్యంగా దృశ్య ప్రపంచాన్ని తనలో ఆవిష్కరించుకుని, ఆత్మగతం చేసుకుని, ఆకట్టుకుని తన వశం కావించుకున్నవాడు ఒక్క శ్రీకృష్ణ పరమాత్ముడు మాత్రమే! శివతత్త్వమే శ్రీకృష్ణభగవానుని నిజతత్త్వం. సహస్ర శీర్షాయ నమశ్శివాయ, 'సహస్ర నామాయ జనార్దనాయ' అంటే అన్ని నామములు శ్రీహరి నామములే! అన్ని రూపాలూ శివుని స్వరూపాలే! అని భావం. శివనామం గంగానది, విబూతి యమునా నది, రుద్రాక్ష సర్వపాపహరమైన సరస్వతీ నది. ఇదే త్రివేణీ సంగమమని బ్రహ్మదేవుని వచనం. శివ నామం మార్కండేయుని మృత్యుంజయుని కావించినది. భస్మధారణలో ఎన్ని రేణువులు దేహంపై వుంటాయో అన్ని శివలింగాలు ధరించిన భాగ్యం కలుగుతుంది. సర్వ పాపాలను హరించేది కనుక విబూతి భస్మం అయింది. విబూతితో అరుంధతి మృత విప్రుని బ్రతికించింది. భస్మరాశులుగా మారిన కశ్యపాది మహర్షులను వీరభద్రుడు భస్మం చల్లి సజీవులను కావించాడు. దూర్వాస మహాముని బ్రహ్మహత్యా పాతకాన్ని శివుడు ప్రసాదించిన విబూతిని ధరించి నివారించుకున్నాడు.

శివుని ఆనందబాష్పాలు
నేలపై పడి
వృక్షాలయ్యాయి.
వాని పండ్లే
రుద్రాక్ష లయ్యాయి.

శివుని ఆనందబాష్పాలు నేలపై పడి వృక్షాలయ్యాయి. వాని పండ్లే రుద్రాక్ష లయ్యాయి. రుద్రాక్షమాలలు ధరించిన కోతి, కోడి మరుజన్మలో రాజకుమారునిగా, మంత్రి కుమారునిగా జన్మించినట్టు పరాశర మహర్షి ప్రకటించాడు. ఇది రుద్రాక్ష ఫలితం.

నిత్య శివరాత్రి,
పక్ష శివరాత్రి,
మాస శివరాత్రి,
మహా శివ రాత్రి,
యోగ శివరాత్రి

నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహా శివరాత్రి, యోగ శివరాత్రి అని శివరాత్రులు అయిదు

విధాలుగా విభజింపబడ్డాయి. ప్రళయ సమయంలో పగలూ రాత్రీ లేక సుదీర్ఘ ఏకరాత్రితో జీవులు చీకటికోణంలో అణువుల వలె మైనం ముద్దపైన బంగారు రేణువుల వలె వుంటారుట. పార్వతి జీవులకు కరణ కళేబరయోగం కలగడానికి, రాత్రింబవళ్ళు ఏర్పడి లోక కల్యాణం జరగడానికి తపస్సు కావించి వానిని సాధించింది. రాత్రింబవళ్ళు శివరాత్రి నుంచి ఏర్పడ్డాయి. పార్వతీదేవి శివపూజలతో ప్రళయకాలంలోని సుదీర్ఘ కాళరాత్రి శివరాత్రిగా ఏర్పడింది. ఆనాటి పార్వతీదేవి శివపూజ ప్రళయానంతరం మహాశివరాత్రి పూజగా పరిణమించింది. మహా శివరాత్రి శివుని జయంతి. శివరాత్రినాటి అర్ధరాత్రి సమయంలో శివ మహాదేవుడు ఆవిర్భవించాడు. ఆ శివావిర్భావ కాలాన్ని లింగోద్భవ కాలం అంటారని ఈశాన సంహితలోని కథ తెలుపుతోంది.

పగటి సమయం శివుని పూజా సమయం, రాత్రి సమయం శక్తిపూజా సమయం. దుర్గాశక్తి తన సంవత్సర రాత్రి పూజలో ఒకనాటి రాత్రి పూజాసమయం శివునకు సమర్పించింది. ఆదే శివరాత్రి. దానికి ప్రతిఫలంగా తొమ్మిది దినాలు పగటి పూజలు పొందే హక్కును శివుని నుంచి పొందింది. శివుడు ఒక శివరాత్రి పూజ పొందడానికి బదులుగా తొమ్మిది దినాలు పగటి పూజలు పొందే హక్కును దుర్గకు సంక్రమింపచేశాడు. వానికే నవరాత్రులని పేరు. ఆ విధంగా మహా శివరాత్రి, దేవీ నవరాత్రులు ఏర్పడ్డాయి. మహర్నవమినాడు శివుని దర్బారు జరుగుతుంది. దాన్నే భూకైలాసం అంటారు. శివుని ఆవిర్భావంతోనే సృష్టి ప్రారంభమైనదట. అందు చైత్ర మహా శివరాత్రి సృష్టి ప్రారంభ దినంగా పరిగణింపబడుతోంది. మహా శివరాత్రి జాగరణలో పంచాక్షరీ మహా



మంత్రం జపిస్తే శివుడు అనుగ్రహమూర్తి, యోగమూర్తి, శాంతమూర్తి, నృత్యమూర్తి, సంహారమూర్తి అనే పంచ బ్రహ్మమూర్తిగా అనుగ్రహించి జీవుని పంచకోశాల నుంచి, పంచభూతాల నుంచి పంచప్రాణాలతో రక్షించి మృత్యుంజయత్వం ప్రసాదిస్తాడు. శవమైన దానిని శివమైన దానినిగా చేసేది శివరాత్రి. మేల్కొనే చావునిద్ర. మేల్కొనని నిద్ర చావు. "లేదురా నిదురలో లేదురా సుగతి, చూడరా కనువిచ్చి చూడరా ఈ జగతి" అంటూ జీవుల నిద్రారూప మరణాన్ని శివుడు తాను స్వీకరించి మేదిని జీవులు మేల్కొనునట్లు చేసి తన మృత్యుంజయత్వం నిరూపించుకుంటున్నాడు. ఆ విధంగా మానవులకు మృత్యుంజయతత్త్వం శివుడు బోధిస్తున్నాడు. శివుడు కాలుణ్ణి, కాముణ్ణి జయించాడు. కామకాంచనజయం సాధించాలనే దివ్య సందేశం శివుడు మానవాళికి అందించాడు. తలపైన గంగను, తనువులో అణువణువులో గౌరిని ధరించాడు. ఇతడు చంద్రశేఖరుడు, నాగాభరణుడు, గజచర్మధారుడు. వృత్తి భిక్షాటనం. కపాలంలో భోజనం. శ్మశానంలో నివాసం.

వృషభ వాహనుడు. ప్రపంచానికి విష భయం తొలగించి విషం దివ్యాహారం కావించుకుని ప్రాణులకు ప్రాణభయం నిర్మూలించాడు. ప్రాణ కోటికి సేవలందించిన సేవకుడు శివుడయ్యాడు. సదాశివుడయ్యాడు. ప్రతి ప్రాణి పశువు. పశువుకి అధిపతి పశుపతి. ఆపశుపతి పార్వతీపతి. నిరాడంబరత్వానికి, నిరహంకారానికి, నిశ్చలత్వానికి, నిస్వార్థ సేవా భావానికి, సర్వ జీవరక్షా స్వభావానికి ప్రతీకంగా వుండడమే శివతత్త్వం. ఆదే శివరాత్రి పరతత్త్వం. ఆదే శివసంకల్పం. ఆదే శివరాత్రి మహాసంకల్పం. ఈ శివతత్త్వం, శివరాత్రి పరతత్త్వం, శివసంకల్పం, శివరాత్రి మహాసంకల్పం భక్తులకు సువ్యక్తమవుతోంది. సుబోధకమవుతోంది. సుగ్రాహ్యమవుతోంది. శివరాత్రి శివలింగానికి భక్తులు విరివిగా అభిషేకాలు గావిస్తారు. అన్ని నదుల జలాలతో, సముద్ర జలాలతో పట్టాభిషేకం చేస్తారు. శివుడు పధ్నాలుగు లోకాలకు మహారాజు. ఆ విధంగా శివుడు అభిషేకాలు పొందుతున్నాడు. విష్ణువు అలంకార ప్రియుడు. శివుడు అభిషేక ప్రియుడు. అంతటా లభించే జలం సమర్పిస్తే సంతోషిస్తానని భక్తులను పిలిచి చెప్పడానికే గంగను శిరస్సున ధరించాడు. జలం నారాయణ స్వరూపం. పంచభూతాలలో మిగతావానిని పవిత్రం కావించేది జలం మాత్రమే. జలం పంచభూతాలలో జ్యేష్ఠమైనది, శ్రేష్ఠమైనది. శివకేశవులు మిత్రులు. శివుడు మిత్ర పక్షపాతి. మిత్ర వియోగం భరించలేడు. జలరూప నారాయణునితో శివుడు నిత్య సన్నిహితత్వం అభిషేకం ద్వారా పొందుతున్నాడు. భక్తులు మహాశివరాత్రినాడు శివరాత్రి మహావ్రతాన్ని యథావిధిగా నిర్వహించి శివానుగ్రహానికి పాత్రులవుతున్నారు.

ప్రతి మానవుడు రెండు రకాలైన రాత్రులను అనుభవిస్తాడు. ఒకటి చీకటి రాత్రి. రెండవది వెన్నెల రాత్రి. వీనికి భిన్నమైన ఒక మహా పవిత్రమైన రాత్రి వుంది. ఆదే మహా శివరాత్రి. త్రినేత్రుని దృష్టితో భక్తునిలోని మూడవ నేత్రమైన జ్ఞాన నేత్రం వికసించే రాత్రి శివరాత్రి. మానవులలో జ్ఞానప్రకాశం ప్రసరింపజేసే దివ్యమైన రాత్రి శివరాత్రి. సంఖ్యాశాస్త్ర వివరణలో 'శి' అనే అక్షరం 5ను, 'వ' అనే అక్షరం 4ను, 'ర' అనే అక్షరం 2ను వ్యక్తపరుస్తాయి. 5+4+2=11 అవుతుంది. పంచ కర్మేంద్రియాలను, పంచ జ్ఞానేంద్రియాలను తరువాత మనస్సును కలిపితే వచ్చిన మొత్తం 11 సంఖ్యకు సరిపడుతుంది. ఇవే ఏకాదశ రుద్రులు. 'త్రి' అంటే పరమాత్మ. పరమాత్మ వీనికి అతీతుడు. 'త్రి' అనే పరమాత్మ సహాయంతో 'శివరా' అనే పంచ కర్మేంద్రియ, పంచ జ్ఞానేంద్రియ, మనస్సు అనే ఏకాదశ రుద్రులను స్వాధీనం కావించుకోవాలనేదే శివరాత్రి పరమార్థం. అట్టి శివరాత్రి పరమార్థం భక్తులకు చల్లని దీవెనల మూలంగా అర్థం కావించుకోవడానికి ఆచరణలో సాధించుకోవడానికి సువర్ణావకాశాలు ప్రాప్తిస్తున్నాయి. ◆




## నా దేశంలో

నోట్లు నాటితే –
'ఓట్లు' మొలుస్తాయి!
ఓట్లు పండితే
'కోట్లు' నిండుతాయి!!

– రాపోలు పరమేశ్వరరావు



# అపూర్వ

డా. తెన్నేటి సుధ, Hyderabad, AP

కాన్వొకేషన్ జరుగుతున్న ఆ ఆడిటోరియం విద్యార్థులతో, విద్యార్థినులతో కళకళలాడుతోంది. డిగ్రీలో గోల్డు మెడల్స్ వచ్చిన వాళ్ళ పేర్లు చదువుతున్నారు మైకులో. 'మిస్ అపూర్వ, బి. ఎస్సీ గోల్డ్ మెడల్ అందుకుంటారు అని ఎనౌన్స్ చేయగానే అపూర్వ అనే అందమైన అమ్మాయి చేతికర్రలు ఊతగా చేసుకుని చిరు నవ్వుతో వేదిక మీదకి ఎక్కింది. గవర్నర్ ఒక్క క్షణం ఆశ్చర్యంగా ఆ తరవాత ప్రశంసా పూర్వకంగా ఆమెవైపు చూశాడు. కాన్వొకేషన్‌లో ఆసీనులైన వారందరూ అభినందన పూర్వకంగా చూశారామెను.

ఆ సమావేశంలో ఈ సన్నివేశాన్ని అద్వితీయమైన ఆనందానుభూతితో తిలకిస్తూ చెమ్మగిల్లిన నేత్రాలను కొంగుతో అద్దుకుంది అరుణ. ఆమె అపూర్వకు తల్లి. ప్రక్కన కూర్చున్న ప్రభాకర్ ఆశ్వాసనగా, మెల్లగా అరుణ భుజం తట్టాడు. అతని ముఖం కూడా ఆనందంతో కాంతివంతంగా వెలిగిపోతోంది. ఆ ఇద్దర్నీ కూడా అనిర్వచనీయమైన ఆనందం వెల్లువలా ముంచేస్తూంది. శ్రీధర్ కళ్ళముందు మెదుల్తూంటే గతంలోకి కదిలిందామె మనస్సు.

అరుణ, శ్రీధర్‌లది ఓ ప్రేమ కథ. కాలేజీలో పడిన పరిచయ బీజం ప్రేమ వృక్షం కాగా ఒకరికొకరు తోడుగా బతకాలని బాసలు చేసుకున్నారిద్దరూ, కలలెన్నో కలబోసుకున్నారు. శ్రీధర్‌కి అరుణ అంటే అంతులేని అనురాగం. 'పూర్వ జన్మలో నేను చేసుకున్న పుణ్యం వల్లనే నాకీ జన్మలో నీ తోడు దొరికింది.' అనే మాట శ్రవణ ప్రేయంగా వినడం అరుణకు రివాజయింది. తన ఆనందాన్ని పెదవుల మధ్య నొక్కి పట్టి అరుణ అంటుంది, 'కాదులే శ్రీ, నేనే నీ ప్రేమకు నోచుకోవడానికి బంగారు పూలతో పూజచేసి ఉంటాను.'...'ఆ మనిద్దరం ఒకర్నొకరు పొగుడుకుంటూ కూర్చుంటే అయినట్టే. పదపద, లేటయిపోతోంది.' అంటూ ఇద్దరూ నవ్వుకుంటూ పార్కు గేటు దాటడం కూడా ఆ పరిసరాలకు అలవాటైన విషయమే, వాళ్ళ ప్రేమకు ఓ సంవత్సరం వయసొచ్చాక పెద్దవాళ్ళ ఇష్టమో, అయిష్టమో – పెళ్ళి జరిగింది. ఆరు నెలలు ఆరు నిమిషాల్లా అత్యద్భుతంగా గడిచి పోయినై. అదొక దివ్య స్వప్నం, అదొక నిషా.

'శ్రీ' పిలిచింది అరుణ.

'ఏంట్రా' శ్రీధర్ మురిపెంగా పలికాడు.

'నీకేం చెప్పబోతున్నానో ఊహించు.'

'ఏమో!'

'ఆ! ఏమో అనకూడదు.' అంది అరుణ గారాబంగా.

'ఓ పాపని గాని కానుకగా ఇస్తున్నావా అరుణా?'

సిగ్గుగా తల ఊపింది అరుణ – సాటిలేని కాంతులతో ఉజ్వలంగా వెలిగిన శ్రీధర్ ఆనాటి ముఖం ఇప్పటికీ అరుణ కళ్ళముందు కదలాడుతూనే ఉంటుంది. ఆ ఆనందాన్ని అపురూపంగా, అపూర్వంగా అనుభవించారిద్దరూ మరో నాలుగు నెలలు. తన ప్రతిరూపం రాక కోసం క్షణక్షణం శ్రీధర్ నిరీక్షించాడు. అయితే నిరీక్షించని ఆపద వీళ్ళ జీవితంలో విషం కురుపించింది. ఆఫీసు నుంచి స్కూటరు మీద ఇంటికి వస్తున్న శ్రీధర్‌ని వెనకనుంచి మృత్యురూపంలో వస్తున్న లారీ కబళించింది.

అంతే! హఠాత్తుగా అరుణ జీవితంలో కారు చీకటి కమ్ముకుంది. ఆనందం అంతరించి విషాదం ఉప్పెనలా ముంచెత్తింది. అంతవరకూ తనజీవన సర్వస్వమైన, తాను ఆరాధించిన శ్రీధర్ నిష్క్రమణతో అరుణ కుప్పకూలిపోయింది. తన కడుపులో పెరుగుతున్న శ్రీధర్ ప్రతి రూపాన్ని తాను ఒంటరిగా పెంచగలదా? తాను చూసిన సినిమాలు గుర్తుకు తెచ్చుకుంది. చదివిన కథలు గుర్తుకు తెచ్చుకుంది. జీవితంలో ఒంటరిగా పోరాడుతున్న తనకు తెలిసిన ఎందరో వ్యక్తులను జ్ఞప్తికి తెచ్చుకుంది. అయినా ఆచరణలో అసాధ్యంగా ఉంది. దుఃఖానికి చెలియలి కట్ట పడటం లేదు. అంతులేని వ్యథ – ఒంటరితనం. ఓరోజు నిద్ర మాత్రలు మింగేసింది అరుణ. అదృష్టమో, దురదృష్టమో ఆ సమయానికి వచ్చిన తన తమ్ముడు చూసి హాస్పిటల్లో చేర్చి కాపాడాడు. శ్రీధర్ ప్రతిరూపం కోసం బతకాలనుంది. కానీ ధైర్యం చాలడం లేదు. అప్పటికి తను ఐదు నెలల గర్భవతి. తను బతికున్నందుకు కుళ్ళి కుళ్ళి ఏడ్చింది. చివరికి ఈ జీవితంలో ఒంటరిగానే బతకాలన్న నిర్ణయానికి వచ్చింది. తోడు లేకుండా తాను కన్న బిడ్డకు న్యాయం చెయ్యలేననుకుంది. ఎవరిదో సలహా తీసుకుని ఏవేవో మందులు మింగింది గర్భవిచ్ఛిన్నానికి. కడుపులో బిడ్డ గట్టి పిండం. తల్లికి ప్రాణాపాయం తప్పి తాను కడుపులో స్థిరమైంది. తన ప్రాప్తమెంతో అది అనుభవించక తప్పదనుకుని మరో నాలుగు నెలలు నిర్లిప్తంగా గడిపింది అరుణ.

కనే సమయానికి తల్లి వచ్చింది. సిజేరియన్ చేసి బయటికి తీసిన బిడ్డను చూడగానే స్థాణువైంది అరుణ. ఆ తరువాత భోరున ఏడ్చింది. పుట్టుకతోనే కాళ్ళు సరిగా లేవు పాపకి, అంగ వైకల్యంతో పుట్టింది. దానికి కారణం, అరుణ కడుపు పోవడానికి మింగిన మందులు – అని స్పష్టం చేశారు డాక్టర్లు. అరుణ మరింత కుంగి పోయింది. మొహం వెన్నెలంత అందంగా ఉంది, కానీ కాళ్ళలో సత్తువ లేదు. తాను చేసిన పొరపాటుకు శిక్ష అనుభవిస్తున్న కూతుర్ని చూసి ఆరోజునుంచి ఈరోజు వరకు విలపిస్తూనే ఉంది. డాక్టర్లకు చూపిస్తూనే ఉంది. వైద్యం చేయించింది. రెండు సార్లు ఆపరేషన్లు కూడా చేశారు డాక్టర్లు. కొద్దిపాటి మార్పు మాత్రం వచ్చింది. ఫిజియోథెరపీ చేయించింది. ఎంతో ప్రేమగా అపూర్వ అనే పేరుపెట్టుకుని అపురూపంగా పెంచుకుంది.

అంగ వైకల్యంగల పిల్లలకోసం ఏర్పరచిన ఒక ప్రత్యేక పాఠశాలలో చేర్పించింది అరుణ అపూర్వను. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు అపూర్వ తన తెలివి తేటలతో అందర్నీ ఆకట్టుకుంది. బాగా చదువుకోవడం, ర్యాంకులు సాధించడమే కాదు పెయింటింగ్ పోటీల్లో, డిబేటిగ్ పోటీల్లో లెక్కలేనన్ని బహుమతులు సంపాదించుకుంది. స్కూల్ ప్రిన్సిపాల్‌కి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి. ఆయన ప్రతిభగల కొందరు పిల్లలకి పౌరాణిక నాటకాల్లో తర్ఫీదు ఇప్పించి స్కూల్‌డేలో ప్రదర్శింపచేశాడు. ప్రహ్లాద, భక్త శబరి, అమరవాణి, పడకసీను – ఈ అన్నింటిలోను పాత్రలు ధరించి అపూర్వ సెభాష్ అనిపించుకుంది. ఒక కార్యక్రమంలో కాలిపర్స్ వేసుకుని కృష్ణుడి వేషంలో అత్యద్భుతంగా నటించిన అపూర్వను ముఖ్య మంత్రి ప్రత్యేకంగా అభినందించాడు.

అయితే అపూర్వ పుట్టిన తరువాత అరుణకి సహకరించిన వ్యక్తి ఆమె బావ ప్రభాకర్. చిన్నప్పట్నుంచీ అరుణ అంటే అతనికి ఇష్టం. కానీ శ్రీధర్ అరుణ జీవితంలోకి వచ్చాక మంచి మనసుతోనే వాళ్ళను ఆశీర్వదించి తాను తప్పుకున్నాడు. తాను ఇష్ట పడ్డ, అభిమానించిన అరుణకి అకస్మాత్తుగా సంభవించిన కష్టానికి మానవతా దృక్పథంతో తోడుగా నిలబడ్డాడు. మానసికంగా కుంగిపోయిన అరుణకు ఓదార్పునిచ్చి ధైర్యం చెప్పాడు. మళ్ళీ ఆమెకు జీవితం మీద ఆశ చిగురింప చేశాడు. అంతేకాదు అరుణను జీవిత భాగస్వామిగా చేసుకున్నాడు. అపూర్వను

బిడ్డగా స్వీకరించాడు. అపూర్వ అంటే ప్రభాకర్‌కి అమితమైన ప్రేమ. ఆమె ప్రతిభను చూస్తూ, ఒక్కొక్క మెట్టూ అధిరోహిస్తుంటే ఎంతో గర్వ పడతాడు. అంగ వైకల్యాన్ని ఆత్మ విశ్వాసంతో జయించగల ఓర్పూ, నేర్పూ పసితనం నుంచే తండ్రిగా నూరిపోశాడు ప్రభాకర్.

ప్రిన్సిపాల్ అంగవైకల్యం గల ఈ పిల్లలతో పౌరాణిక నాటకాలు వేయించడానికి అపూర్వను అమెరికాకు తీసుకెళ్తామన్నప్పుడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైనారు అరుణా, ప్రభాకర్‌లిద్దరూ. అక్కడ జరిగిన 20 కార్యక్రమాల్లో కురిసిన ప్రశంసల వర్షాన్ని విన్న అరుణ ఆనందానికి అంతు లేదు. ప్రభాకర్ చిన్న పిల్లాడిలా మురిసిపోయాడు. అపూర్వ చదువులో, సాంస్కృతిక కార్య క్రమాల్లోనే గాక ఛెస్ ఆటలో కూడా బహుమతులు గెల్చుకుంది. ఈ రోజు ఆమె గోల్డు మెడల్ పొందడం అపూర్వ దీక్షకూ పట్టుదలకూ నిదర్శనం. అరుణకు అనిపించింది, అపూర్వలాంటి సంతానాన్ని కన్నందుకు తన జన్మ సార్థకమైందని.

అపూర్వ వచ్చి 'అమ్మా!' అని చెయ్యి పట్టుకున్న దాకా ఆ తలపుల్లోంచి బయట పడలేదు అరుణ. 'అపూర్వా!' అంటూ భుజం మీద చెయ్యి వేసిన ప్రభాకర్‌ని ప్రేమపూర్వకంగా 'వెళ్దామా నాన్నా!' అంది.

తల్లితండ్రులిద్దరిమధ్యా అంతులేని ఆత్మ విశ్వాసంతో, భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోంది అపూర్వ ఆనందంగా.


**Excel Photography**

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400






• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**
NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

# "నా-మన" మధ్య ఊగిసలాడే మనస్సు!

చలసాని ప్రసాద్ అట్లాంటా, జార్జియా

డిసెంబర్ 25, 1994 ....

అమెరికాలో అరవింద్, అనిత వాళ్ళఇరపై ఐదో క్రిష్టమస్. ఉదయం అరవింద్ ఆవలిస్తూ లేచి కాఫీ పెట్టడం మొదలు పెట్టాడు. గంట తిరిగేటప్పటికి అరవిందకి ఏమి చెయ్యాలో పాలుపోలేదు. ఏదో తెలియని ఏకాంతం. అరవింద్ ఫామిలీరూమ్‌లో స్వింగింగ్ చైర్‌లో ఊగుతూ గతంలోకి జారుకున్నాడు.

సుమారు ఐదు దశాబ్దాలక్రితం ఒక పల్లెటూరులో పెరిగాడీ అరవింద్. వాళ్ళనాన్న పొద్దున్నే పొలం పనికి వెళ్ళిచీకటి పడ్డాక వచ్చేవాడు. అమ్మ ఎప్పుడు ఏదో ఒక పనిలో మునిగి హడావిడిగా ఉండేది. నాన్నకి చాలా అండదండగా ఉండేది. మధ్యతరగతి కుటుంబమైనా అదో ఆనందము. అక్క ఎప్పుడూ అరవింద్‌ని తన చిన్నప్పటి చీమిడిముక్కు ఫోటోతో ఏడిపించేది. తనకు తెలిసో తెలీకో చదువులో ముందుండేవాడు. ఎందుకు చదువుకుంటున్నాడో ఆరోజుల్లో అరవింద్‌కి తెలియదు. అమ్మ చదవమని పోరాడటం, ఫ్లాస్కులో టీ పోసుకొని ప్రైవేటులకి వెళ్ళటం ఆరోజుల్లో దినచర్య. అరవింద్ బుర్రంతా ఎలా చదువుకి డుంకీ కొట్టాలా అని వుండేది. ఎలాగైతేనేమి సంవత్సరాలు గడిచేయి, అరవింద్ హైస్కూలు చదువులు పూర్తిచేశాడు. ఆరోజు అరవింద్ ఎంతో ఆనందంగా వున్నాడు. ఇంట్లో సంక్రాంతి అంత పండగలా వుంది. అరవింద్‌కి ఇక లాగులు మానేసి ఫాంటులు వేసుకోవచ్చని, పల్లెటూరినించి పట్నం మగాడవుతాడని, ఇక తెగిపోయిన చెప్పులు వేసుకోవాలిసిన అవసరం లేదని ఎంతో ఉబ్బి తబ్బిబ్బైనాడు. కాకపోతే ఆరాటం కూడా చాలా పెరుగుతోంది - తెలియని పట్నం, పరిచయంలేని మనుషులు, అన్నిటికంటే ప్రాణంకంటే ఎక్కువగా చూసుకునే అమ్మ,నాన్న దూరమవ్వటం. వాళ్ళ ఊరిలో పల్లెటూరుదాటి పట్నంలోకి వెళ్ళి చదువు వెలగపెట్టినవాళ్ళు చాల అరుదు. మన అరవింద్‌కి అది ఎంతో గర్వంగా వుంది. పెద్దకష్టం లేకుండానే ఆంధ్రా లయోలా కాలేజిలో సీటు దొరికింది. అమ్మ,నాన్న వాళ్ళ దూరపు బంధువు ఒకళ్ళు పట్నంలో వుంటే అక్కడవుండి కాలేజికి దగ్గరగా ఒక రూమ్ తీసుకొని అరవింద్‌ని దింపి వెళ్ళారు.

ఆరోజు అమ్మ, నాన్న, దింపి వెళుతూ చెప్పిన నీతులు, ఎప్పుడూ మితంగా మాట్లాడే నాన్న కళ్ళల్లో నీళ్ళు తిరగటం ఈరోజుకికూడా అరవింద్‌కి పూస గుచ్చినట్టు గుర్తున్నాయి. ఆరోజు అరవింద్‌కి నిజమైన కనువిప్పు కలిగింది. చదువు మీద మమకారం, బాధ్యతలు పెరిగాయి. పట్నం వచ్చిన అరవింద్ మారక పోలేదసుమా! క్లాసులకి ఎగనామా పెట్టి సినిమాలు చూడటం. మేరిస్టెల్లా కాలేజి (ఉమెన్స్ కాలేజి) దగ్గర బీటు వేయటం. నీళ్ళలాగ డబ్బులు ఖర్చు పెట్టడం అరవింద్ కొత్తగా నేర్చుకొన్న విశేషాలు. అరవింద్‌కి మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఎక్కడలేని బాధ్యతలు ఒక్కసారి తనను ముంచేశాయి. అక్కకు పెళ్ళిచేయాల్సిరావటం, నాన్నగారి అప్పులబాధ, తనచదువు భారం ఇలా ఒకదాని తరవాత ఒకటి. బొటాబొటిగా సరిపోయే డబ్బులతో కాలం గడిపాడు. ఇక మెడికల్ కాలేజీలో స్టంట్ మామూలే! ఎలాగైతేనేం డాక్టరు పట్టా పుచ్చుకున్నాడు. అరవింద్ హౌస్‌సర్జెనుగా చేయటం, స్వయంప్రయోజకుడైనానని ధీమా ఒక్కసారి తనను పులకరించాయి. నాన్న, అమ్మ విచ్చలవిడిగ సంబంధాలు చూడటం, చిట్టచివరకు అనితతో పెళ్ళికావటం. ఈ దేశం రావటం అన్నీ రాకెట్టు వేగంతో జరిగి పోయాయి. కాకపోతే మనసులో చాలా భారంగా వుండేది. అమ్మ, నాన్న, 'మన' వాళ్ళందరిని విడిచి దూరంగా వెడుతున్నాడని బాధ, 'మన'వాళ్ళకు సేవచేయలేక పోతున్నాడని ఆవేదన అరవింద్ మనస్సుని వేధిస్తూండేవి. కాకపోతే పెద్దచదువు చదివి, మంచి నిపుణుడై తప్పకుండా తిరిగి వెళ్ళిపోతానని సరిపెట్టుకొని సంతృప్తి చెందేవాడు.

కళ్ళు తెరిచేలోపల ఇద్దరు పిల్లలు, సతమతమయ్యే దినచర్య, కొత్తదేశానికి, కొత్తసంస్కృతికి అలవాటు పడుతున్న అనిత! రోజులు కదిలాయి, సంవత్సరాలు జరుగుతున్నాయి. పార్టీలు, పోసుకోలుకబుర్లు, మెర్సిడెస్‌కార్లు, కోట్లరూపాయల బంగళా, ఇంద్రవైభోగంతో వున్నాడన్న ధీమా - అరవింద్ జీవితంలో షరా మామూలే. ఇక పిల్ల సంగతి చెప్పనే అవసరం లేదు. డబ్బు అంటే కాగితంముక్కలే నని వాళ్ళ అభిప్రాయం. వాళ్ళు 'లేదు' అన్న పదం ఎప్పుడూ వినలేదు. వాళ్ళకి ఎప్పుడూ 'నా' అనే ఆలోచనే కాని 'మన' అన్న భావమే లేదు. పిల్లలు పెద్దవాళ్ళయి కాలేజి సరించి ఇంటినుండి బయట పడ్డారు. ఇక మన అరవింద్‌కి ఇప్పుడు కనపడింది అనిత, తనగతం!

అనిత కేకతో అరవింద్ ఈ లోకంలోకి వచ్చాడు. ఇద్దరూ లంచ్ టేబుల్ దగ్గర కూర్చున్నారు. ముభావంగా వున్న అరవింద్ ఒక్కసారి ఉద్రేకంగా "ఇక మనం ఇండియా తిరిగి వెళ్ళిపోదామా! అనితా!" అని అడిగాడు. అనితకు పులమారింది. "ఏమిటండీ! ఇందాకటినుంచి ఆలోచిస్తుంది దీని గురించేనా! ఎలా వెళతామండి. మనపిల్లలు, ఇల్లు వదులుకొని. ఆదేశంలో మనకిప్పుడేముంది. పలకరించే నాథుడుకూడా లేడు. ఇక సరిపెట్టి భోజనం చెయ్యండి." అని అరవింద్‌ని ఒక ఉతుకు ఉతికేసింది. అరవింద్ "నా, మన ల మధ్య ఊగిసలాడుతున్న నామనస్సు ఎక్కడ సేద తీర్చుకుంటుందో" అని గొణుక్కుంటూ భోజనం మొదలెడతాడు.

## విజేత

డొక్కా రామభద్రరావు
అట్లాంటా, జార్జియా

నిన్నటి కష్టాల నిచ్చెన లెక్కి
నేటి సుఖాలసాలు గ్రోలి
రేపటి ఆశల అందులు తాకేదాకా
ఆపకు నీపయనం..
ఏదీ దొరకని చోట ఏకాంతం నీనేస్తం,
ఎవరూ వినరాకున్నా నిశ్శబ్దం నీ గీతం,
ఎడారి చూపలేని ఎండమావి నామ గతం
అడుగంటిన జీవితాన ఆశే ఆఖరి దీపం..

రేపికటి గుండెల్లో కాంతి ధారపోయి,
విచ్చుకొన్న వెలుగురేఖ నాశలూసులాడనీ,
అంతరాత్మ యంచుల్లో ఆహ్లాదపు గాలివీచి.
ఆనందపు టూయలలో కలల నూగులాడనీ ..
సుఖమున్నది కష్టానికి ఆవొడ్డూ యీవొడ్డూ,
రేపెట్టులయన్న ప్రశ్న రానీయకు ఏపొద్దూ
భవితకు రూపం యిచ్చే అవకాశం యీనాడు,
ప్రగతిబాట ఒకటుందని మరువబోకు ఏనాడూ..
వేకువ వెలుగిచ్చేవరకే అలమునంధకారం.
దరిచేరేదాకానే ఘోషించును సాగరం
రవికిరణం తాకువరకే తచ్చాడును తిమిరం,
అవధి దాటిపోతే మరి ఆటలాడలేదు కాలం..
భావితలపు నాటిభీతి, నేటికెపుడు వింతేలే
కాలగతిన మరుగుపడ్డ కఠిన సత్యమింతేలే,
ఆత్మవిశ్వాసముంటే అహరహమూ జేజేలే,
ఆ జీవనసమరంలో అందరూ విజేతలే!!

(రాబర్ట్‌ఫ్రాస్ట్‌కి అనుకరణ)

# నా ''ఊహల్లో కొత్తచీర''

సాయికార్తీక్

జగదంబాజంక్షన్ అంతా ఎప్పుడూ రైల్వేస్టేషన్‌లా హడావుడిగా కోలాహలంగా ఉంటుంది. అందునా ''బొమ్మనా బ్రదర్స్'' అక్కడే పైతాయించటంవల్ల ఆ జంక్షన్ ఇంకా సందడిగా ఉంటుంది. వచ్చే పోయే అందాల ''హరివిల్లు'' లాటి ఆడాళ్లతో పెండ్లి పందిరిలా కలకలలాడుతూ ఉంటుంది.

గోపాలంగారు ఆటో దిగి, '' ముందు మార్కెట్ చూద్దామా?'' అన్నారు భార్య స్వరాజ్య లక్ష్మితో.

''చీకటడితే చీరల రంగులు తెలిసి చావవుగా నడవండి'' అంది స్వరాజ్యం గారు హుందాగా వేనిటీబేగ్ అటు ఇటు ఊగిస్తూ. ఐదవపదిలోకి అడుగెట్టినా అప్పుడే కాపరానికి వచ్చిన నవవధువుకి మల్లే కలకలలాడుతూ ఉంటుంది నవ్వుతూ అందరి కళ్లకీనూ. అయితే ఇకనేం గోపాలంగారి కండ్లకు మరి?

ఇద్దరు చకచకా అడుగు లేసేసరికి షాపుముందున్న వాచ్‌మన్ సలాం కొట్టేలోగానే కౌంటరు ముందుకూర్చున్న కుర్రాడు ''సార్ మీ బేగ్‌లు ఇటూ'' అంటూ హెచ్చరించాడు. అలవాటైన ఆ జంట అటు ఇటూ చూడకుండానే బేగ్స్ అందించేసి టోకెన్ జేబులో పడేసుకుంటూ ముందుకు నడిచేరు.

అచ్చంగా పెండ్లివారింటిలా ఉన్న ఆ సుప్రసిద్ధ పట్టుచీరల నిలయంలోని మెడమెట్లు ఎర్రటి కార్పెట్‌తో కన్నెపిల్ల పూసుకున్న లిప్‌స్టిక్ మల్లె చిరునవ్వులా పైకి రమ్మన్నట్లున్నాయి.

ఆరడుగుల పొడవు, పొడవుకితగ్గ హుందాతనం చిరునవ్వులు చిందించే ముఖ కవళికలతో ఉన్న గోపాలంగారిని, ఆయన భార్య స్వరాజ్యంగారిని చూసి సేల్స్ అబ్బాయిలు అమ్మాయిలూ తమ ఏడుపుముఖాలకు కాస్తంత చిరునవ్వు అరువు తెచ్చుకుని ''సార్, ఏంకావాలి, సార్'' అంటూ పలకరించారు.

''పట్టు చీరలు '' అంటూ గోపాలంగారు అటువెంపుగా నడిచి మెత్తటి పరుపులాంటి నేలపైన చదికిల బడ్డారు. అసలు రాజ్యంగారు వాళ్లకి అలవాటు పడిన కష్టమర్. ఏమీ అడగ నవసరంలేకుండానే కంచి పట్టుచీరలు కదిలి వచ్చి ముందర వాలుతున్నాయి వాళ్లపాదాల దరి.

గోపాలంగారు మగపుట్టుక పుట్టినా అర్ధాంగి రాజ్యం కట్టుకునే చీరలు చూసి చూసి చీరలెంపికలో ఆరితేరాడు. తనూ అలవాటుపడి గోపాలంగారు తెచ్చే చీరలు వంకపెట్టక వంటికి ధరించేసేది రాజ్యంగారు.

అసలు గోపాలంగారికి ''స్వరాజ్యలక్ష్మి'' భార్యగా వచ్చినరోజునే ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్ పోస్ట్ వచ్చింది శుభసూచకంగా. చండశాసనుడలాటి తండ్రి సుబ్రహ్మణ్యంగారి పంజరంనుండి రెక్కలు విదిల్చిన పావురాల జంటలా వైజాగ్‌లో కొత్తకాపురంలో జేరారు..

అసలు స్వరాజ్యలక్ష్మి పేరు కూడా అందులోనే ఉంది తరచిచూస్తే. భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన రోజునే ఆరుగురి అబ్బాయిల వెనుక అపురూపం అమ్మాయిగా పుట్టిందేమో ఆయింట స్వరాజ్యలక్ష్మిగా పేరు స్థిరపడిపోయింది గోపాలంగారి భార్యకు.

''రాజ్యం అటు చూడు ఆ గంధం రంగుచీర. అశ్విని వంటికి చక్కగా అమరదూ'', అన్నారు గోపాలంగారు చీరవెంపు చూస్తూ.

''మరే అదే నేనూ అనుకుంటున్నా'' అంటూ ఆమె చెయిచాపేసరికి అప్రయత్నంగా ఇరువురి చేతులూ చీరపైన వ్రాలాయి.

''ఇంకోచీర నెమలి కంఠం రంగుది'' అంటూ ''ఇదీ చూడండి సార్'' అన్నాడు షాపుకుర్రాడు.

రాజ్యం గంధంరంగు చీర మడతవిప్పి చూసేసరికి రెండరచేతుల మందాన ముదురు ఆకుపచ్చ జరీ బోర్డర్‌తో లైట్లముందు మెరిసి పడిపోతోంది మిలమిలా. గంధంరంగు బాడీకలరుకి ముదురాకుపచ్చబోర్డర్ అమర్చి నట్లుంది.

''సరే నచ్చినట్లేనా, దేనిగారొకటి తీసుకో రాదూ?''అన్నారు గోపాలంగారు జోక్‌గా భార్య వెంపు చూస్తూ.

''సర్లెండి అంతోటి, ఒకప్రక్క మాలినికి ఎగ్జామ్‌ఫీజ్ వేరొకప్రక్క సుహాసినికి టూర్ ఖర్చు ముందు కనిపిస్తూంటే '' అంది రాజ్యంగారు చిరుకోపంగా.

''నీకు నచ్చితే తీసుకోవోయ్ ఆ నెమలికంఠం'' అన్నారు గోపాలంగారు.

''ఆ రంగుకి బోర్డర్ అంతగా నచ్చినట్లు లేదు'', అంది పెదవి విల్లులా వంచేస్తూ.

''సరే ధర ఎంతన్నారూ?'' అడిగారు గోపాలంగారు షాపు అతన్ని.

''పదకొండు వందలకి తగ్గదు, అదైనా రిబేటు తీసేస్తేనూ. పండగపోతే ఈ రిబేటు ఉండదుగా!'' అన్నాడు చీరలు చూపిస్తున్న అతగాడు.

పండగ రిబేటు అంటూ పెంచేసిన ధరనే దింపేసి చూపించే విషయం అందరికీ తెలిసినదే అనుకున్న గోపాలంగారు, ''ఇతగాడే చీరలు నేసి పారేస్తున్నట్లు, తనే బొమ్మనా ప్రొప్రయిటర్ అయినట్లు, అయిదొందల జీతానికి వచ్చే అన్నీ తనవే అని పోజుకొడుతున్నాడు'' అనుకొని, బిల్ చేయించటానికి నిలబడి పర్స్ చేతిలోకి తీసుకున్నారు.

* * *

గోపాలంగారి పెద్దమ్మాయి సుహాసిని. ఆమె నవ్వు ముఖంచూసే సుహాసిని అని పేరు పెట్టానంటారు గోపాలంగారు. ఇద్దరమ్మాయిలని 'రాణీ రుద్రమ దేవి'లా, 'ఝాన్సీ లక్ష్మీదేవి'లా పెంచుకు వస్తున్నారు. పెద్దమ్మాయి మెడిసిన్ మూడో సంవత్సరం. చిన్నమ్మాయి ''మాలిని'' బి.యి. మొదటిసంవత్సరం. గోపాలంగారి తెలివితేటలు ఇద్దరమ్మాయిలకి అబ్బటం వల్లనో, లేక గోపాలంగారు యూనివర్సిటీ ప్రొఫెసర్ కారణంగానో ఇద్దరమ్మాయిలూ వైజాగ్‌లోనే చదువుతున్నారు. ఇప్పుడిప్పుడే తన స్వశక్తితో కట్టుకున్న ఇంట్లో నెలరోజులక్రితం గృహప్రవేశం అయ్యారు.

గోపాలంగారి ముగ్గురక్కచెల్లెండ్రకూ మగపిల్లలే. ఒకామెకు ఆరుగురు అబ్బాయిలతోపాటు అమ్మాయి పుట్టుకొచ్చి అపురూపంగా గారాలమొలకగా పెరుగుతోంది. అమ్మా నాన్నలకూ, తాత అమ్మమ్మలకు, మేనమామలకు ఆమే అశ్విని.

అశ్విని భర్త డాక్టర్ భరణి. ఇద్దరూ డాక్టర్లే అవడంవల్ల గోపాలంగారి శుభలేఖకు తీరికలేని అశ్విని రాలేక పోయింది. వంట్లో బాగోలేని మామగారిని చూడటానికి వస్తూ మీనూతన గృహంలో విందు భోజనం చేస్తానని సారీ చెపుతూ లెటర్ రాసింది అశ్విని.

''డాక్టరుగా స్థిరపడిన అమ్మాయికి సాదాసీదా చీర ఏంపెట్టను?'' అనుకున్న గోపాలంగారు గంధం రంగు పట్టుచీర కొని అట్టే పెట్టేరు అట్టపెట్టిలో.

మరుచటిరోజు సాయంత్రం డిన్నర్. డైనింగ్ హాల్‌లో భోజనాలు అయినయ్యి.

''ఆంటీ వంటలన్నీ వెరీ వెరీ టేష్టీగా ఉన్నయ్యి'' అంది అశ్విని సింక్‌లో చెయి కడుక్కొని చేతిరుమాలుతో తుడుచుకుంటూ.

'' అవునవును. వాక్షరమ్మని కదూ. ఆ వంటామె వంటలు ఉడికీ ఉడకని, ఉప్పులేని, చప్పిడి మెతుకులు తిని నా వంటని బలేగా పొగిడేస్తున్నావే? '' అంది రాజ్యంగారు.

'' మీ మామయ్యని అడిగిచూడు. అత్తయ్య వంటతిని అరుపౌన్లు తగ్గిపోయాను అంటారు'' అంటూ చేతిలో పెట్టితో బయటికి వచ్చింది.

''అవునత్తయ్యా. హాలికేండ్లనుండి మీరు చేసిన వంటలు తిని వళ్లు పెంచేసిన మామయ్య కాస్త తగ్గవద్దూ ఈ వయసులో'' ''అంది అశ్విని. '' కాస్త డైటింగ్ చేస్తున్నారేమో చేయనీండి'' అంది నవ్వుతూ.

''సరేం, బాగా చెప్పావు'' అన్నారు గోపాలంగారు.

అశ్విని ముఖాన బొట్టు పెట్టి అందించింది రాజ్యంగారు. ఇంకో చీర ఎడంచేత్తో పట్టుకుని, ''ఇది సుహాసినికి షాపింగ్‌కి కట్టుకుంటే బాగుంటుందని కొన్నా'' అంటూ చీర విప్పి చూపించింది రాజ్యంగారు.

''అవునాంటీ, నలగవు చిరగవు ఆర్గండీ చీరలు' అంటూ పట్టుచీరపెట్టె మూత తీసింది. అంతలో అశ్విని ఆనందంగా మురిసి పోతుందనుకున్న రాజ్యంగారికి అశ్విని ముఖంలో కళవికలు కొట్టవచ్చినట్లు కనపించేయి. ముఖం వెల వెల పోయింది అంతలోనే అశ్వినికి.

''ఇంత ఖరీదెట్టి ఇప్పుడెందుకాంటీ'' అంది అశ్విని.

''మరే ముద్దుల మేనగోడలివిగా, మామయ్య కొత్తింటికొచ్చావని'' అంది రాజ్యంగారు పకపక నవ్వుతూ. '' మరేం బెదిరిపోకు, నీకొడుకు పెండ్లికి నాకు కొనిపెడుతువులే పట్టుచీర'', అంది రాజ్యంగారు తిరిగి.

''బాగా చెప్పింది మీ ఆంటీ'' అన్నారు కుర్చీలోంచి లేస్తూ.

''కాదు అంకుల్''అంది అశ్విని.

''ఏదికాదు? చీర నచ్చకుంటే ఇప్పుడే మార్చి తెస్తా'' అన్నారు గోపాలంగారు.

''కాదు ఆంటీ నేనింకా ఏవీ సర్దుకోలేదు పెట్టే బేడా! రాత్రి ఒంటిగంటకుగా కొణార్క్'' అంది అశ్విని.

''సరే ఇదే ఉంచేసుకో, నీవంటికి నప్పుతుంది' అంది రాజ్యంగారు పట్టుచీర పట్టుకుని.

''ప్లీజ్ ఆంటీ నన్ను అట్టే ప్రెషర్ చేయకండి. కావాలంటే ఆర్గండి చీర తీసేసుకుంటా'' అంది అశ్విని, ఆర్గండిచీర లాగేసుకున్నట్లుగానే తీసేసుకుంటూ.

''అదేంటి అశ్వినీ. అందునా పెండ్లి అయినదానవు, తెల్లచీర పుచ్చుకుంటానంటావేం?'' అంది సెంటిమెంటల్‌గా రాజ్యంగారు.

''అత్తయ్యోయ్, శోభనం రోజున కట్టేది తెల్లచీరెగా. శుభం అంటారుగా.'' అంది పకపకా నవ్వుతూ.

''అత్తా కోడళ్లిద్దరూ శోభనం గదులు సర్దేస్తున్నారేమిటి'' అంటూ రంగంలోకి దిగారు గోపాలంగారు.

''ఆంటీ వస్తా, అంకుల్ బై బై'' అంటూ ఆర్గండి వాయిల్ చీర హేండ్‌బేగ్‌లో కుదేసి నాలుగంగల్లో రోడ్డుమీదకి వచ్చి కనిపించిన ఆటోని కేకేసింది అశ్విని.

పెండ్లికి వచ్చి విందు భోజనం ఆరగించూ అంటే వద్దనేసి, పెరటిత్రోవన వచ్చి మాటకూర కాస్తంత పెట్టూ అని అడిగిందట అశ్విని లాటిదే క్రిందటికి సామెత అనుకున్నారు దంపతులిద్దరూ.

''అదేంటి వెయ్యి రూపాయలచీర వదిలి పెట్టి పోయిందేం? '' అంది రాజ్యంగారు తెల్లబోతూ.

''సరె. మొఖమాటపడిందేమో!'' అన్నారు గోపాలంగారు తలుపు గడెట్టి టి.వి. ఆన్ చేస్తూ.

రాజ్యంగారు ప్రక్క బట్టలు పరిచేస్తూంది. ఇంతలో డోర్‌బెల్ చప్పుడయింది. మనసు మార్చుకుందేమో మరలా వచ్చిందేమో అనుకున్న గోపాలంగారు వెంటనే తలుపు తెరిచారు. తెరిచిన వెంటనే కనిపించింది అశ్విని కాదు, అశ్విని ఆయిదోఅన్న చంద్రం.

''రారా చంద్రం ఎప్పుడు రావడం?'' అని అడిగారు గోపాలంగారు.

''అశ్వినిని చూద్దాం అని అత్తారింటికి వెళ్తే ఇక్కడకొచ్చిందని చెప్పారు'' అన్నాడు చంద్రం చేతి సంచిలోంచి పేకెట్ బయటికి తీస్తూ.

''ఏమిటీ ఇంత రాత్రి వేళ వచ్చావ్'' అంటూ రాజ్యంగారు గదిలోంచి బయటికి వచ్చింది చంద్రంమాట విని.

''సాయంకాలమే వచ్చా. అశ్విని కోణార్క్‌లో హైదారాబాద్ వెళ్తుందని అనకాపల్లిలో కోణార్క్ ఆగదుగా అందుకని ఈ చీర యిచ్చి పోదామని'' అన్నాడు చంద్రం చీర పేకెట్‌లోంచి బయటికి తీస్తూ.

''నువ్వు తెచ్చినదీ అదే గంధంరంగు'' అంది ఆశ్చర్యంగా రాజ్యంగారు.

''అంటే'' అన్నాడు చంద్రం.

''ఇదుగోనోయ్ ఇల్లాటి చీరే, మీ ఆంటీ అశ్వినికి కొనిపెడితే, అశ్విని అవసరంలేదంటూ అట్టే పెట్టేసింది. నువ్వూ ఆదే రంగు చీర తేవడంలో కారణం ఉందా! '' అంటూ కొశ్చెన్ మార్కులా ముఖం పెట్టారు గోపాలంగారు. చంద్రం ఆలోచనలతో గతంలోకి పోయాడు.

* * *

రెండేండ్ల క్రితం సంక్రాంతికి చంద్రం భార్య భార్గవి రెండు పట్టు చీరలు తెచ్చుకుంది. భార్గవి తనకి నచ్చిన గంధం రంగు ఆకు పచ్చ జరీ బోర్డర్ తెచ్చుకుంది. ఆడబిడ్డ అశ్వినికి ఆరెంజ్‌కలర్ ఎర్ర బోర్డర్ తెచ్చింది.

మెడికల్ కాలేజీనుండి రాగానే, ''వదినా! ఈ చీర ఎంతబాగుందో. నీ సెలెక్షన్ అమోఘం వదిన. నేను ఫస్టున కొనుక్కునే చీర గంధం రంగుది అనుకున్నా. బలే నా ఆలోచన ఎలా తెలిసింది?'' అంటూ బాత్‌రూమ్‌కి నడిచింది.

''నాకు నచ్చి తెచ్చుకున్న చీర తనదంటుందేం ఈ అమ్మాయి. అయినా అశ్విని గారాలు మరీ మరీ ఎక్కువైపోతున్నాయి'' అనుకుంది. ఆడబడుచు అన్న అసూయ ఆమెలో చోటు చేసుకుంది.

బాత్‌రూమ్‌లోంచి వచ్చి వసారాలో ఉన్న అద్దంలో అశ్విని ముఖం తుడుచు కుంటూంది. అశ్విని తల్లి అన్నపూర్ణమ్మ అనేది, ''ఆరిందాలా పెళ్లికానిదే ఆ పట్టుచీరలేమిటి, ఇంకా పసిదానివే. అమ్మమ్మలా పట్టుచీరలు కట్టుకోటానికి ఇంకా టైముందిలే.''

'' మరీ అమ్మాయిగారి గారాలు పెద్దవుతున్నకొద్దీ పెరిగిపోతున్నాయి'' అంది భార్గవి భర్తతో. ''ఊష్ ఊరుకుందూ'' అన్న భర్త చంద్రానికి పెద్దగానే తిరిగి జవాబిచ్చింది, '' ఊరుకోటందేనికి, నాకిష్టం అని తెచ్చుకున్న చీర ఆమెగారికి ధార పొయ్యాలా?'' అంటూ.

''కాదు భార్గవి, రెండూ ఒక్క రంగువే తెస్తే పోలా!'' చంద్రం పలుకు.

''పోలా! పోలా! అంటూ నన్నే ఆడిపోసుకుంటారేం?. తన కీరంగు కావాలని ఏడచిందా?''

''నువ్వు కొనడానికి పోయేటప్పుడు అడిగి తెచ్చావా?'' చంద్రం ఇంకా గట్టిగా.

''అవును అవును. అపురూపం చెల్లాయ్. పైన ఈగన్నా వాలి చావకూడదు. అయినా ఆ షాపులో ఈ కలర్ చీరలు రెండుండి చావలేదు''

"పోస్తే భార్గవి. శుభంగా చీరలు కొనుక్కుని ఈ బాపులూ రాద్ధాంతాలూ ఏమిటి. పోస్తే పసుపే అడిగింది. ఇచ్చి పెడతేనేం" అన్నాడు చంద్రం నెమ్మదిగా బ్రతిమిలాడుతూ భార్గవిని.

"ఎవరికంటె చిన్నది. ఆమాటకొస్తే తనకంటే రెండేండ్లు నేనే చిన్నదాన్నిగా. పసుపు, పట్టుబండలూ. మానేం ఉన్నాయని పెండ్లి చేసి పంపేశారు. పెళ్లికాకుంటే ఎన్నినాళ్లయినా పసివాళ్లేగా! వచ్చిన మాట ఎందుకు నెరవేరాలి. నేనే ఆ పసుపు చీర కావాలంటే అదే తనకు నచ్చుతుంది అంటుంది." అంది భార్గవి పడగ్గదిలో నుండి.

ఇక భార్యమాటలు ఇంకా మితిమీరుతున్నాయన్న భయంతో, అశ్విని లోపల ఉందనుకున్న చంద్రం బయట వరండాలో కాలూనే సరికి వరండాలో అద్దంముందు నిల్చుని జడల్లుకుంటున్న అశ్విని కండ్లబడింది. అంతే చంద్రం మరి ముఖం ఎత్తలేక ఏమీ ఎరగనివాడిలా చరచరా మెట్లుదిగి పోయాడు.

భార్గవి మాటలు ఎక్కడ తగలాలో అక్కడే తగాలయి అశ్వినికి.

అంతే. ఆ సంవత్సరంలో జరిగిన పెండ్లిపిలుపులు కూడా పట్టుచీరకట్టుకోటానికి తనేం అరింవా కాదని అమ్మతో నవ్వుతూ చెప్పి తప్పించుకుంది. ఆ అవమానం చంద్రం తట్టుకోలేనిదే అయిపోయింది. అయినా కొన్నట్లుగా చెప్పి ఇచ్చిపోదామని. భార్గవికూడా కట్టుకోని అదీ అశ్వినిచేత కట్టుకునేటట్లు చేద్దామని అనుకున్న చంద్రం ఆశ నిరాశ అయింది.

ఇది జరిగి రెండేండ్లయినా ఆనాటి సంఘటన అశ్వినిని చూసినప్పుడల్లా గుర్తుకు వస్తుంది చంద్రానికి.

"రారా! చంద్రం! అత్తయ్య వడ్డించేసింది" అన్న గోపాలంగారి మాటలకు ఆలోచనలనుండి బయటపడ్డాడు అశ్వినిఅన్నగారు చంద్రం. * * * *

---

Padma bhushana, Kalprapoorna, Navayuga Kavichakravarti are some of the titles with which the Telugu literary world addresses the poet, **Gurram Jashuva**. Born hundred years ago, he became the symbol of courage and perseverance through his lyrical poetry. This year centennial celebrations are being contemplated to honor him and his contributions.

-P.Venugopala Rao

## సాలీఁడు

**జి.జాషువ**

నీలో నూలు తయారుజేయు మర గాని, ప్రత్తిరాట్నంబు గా
నీ, లే: దీశ్వరశక్తి నీకడుపులో నేలినమై యుండునో
మేలిలన్ రచియింతు వీ జిలుఁగునూ లీపట్టు పుట్టంబు: లో
సాలీడా: నిను మోసగాడవని విశ్వం బేల ఘోషించెడిన్?

ఢక్కామల్లుపసందు నేతపనివాండ్రా! నీ యుపాధ్యాయు? లి
ప్డెక్కండున్ గనరాఁడు డాఁగుకొనినారో నీదు గర్భంబున?
దిక్కాలంబున నిన్ను మించు పనివాఁడే లేఁడు: దుర్వృత్తికిన్
దక్కె, నీయసమానకౌశలము వ్యర్థీభూతమై పోయెడిన్.

పురుపుంగుంపును మోసపుచ్చుటకుఁ గాబో ల్డొంగమగ్గాలపై
మురిపెంపుంబని యుల్లి పట్టువలిపంబుల్ నేసి, నీ మందిరాం
తర దేశంబున నారఁగట్టి యొకపొంతం బొంచినా వోరి ట
క్కరి! సాలీఁడవు గావు, దొంగవని వక్కాణింపవే లోకముల్.

తలఁపం బున్నమనాటి వెన్నెలల దివ్వంజాలు నీ నూలుపో
గుల సింగారముఁ జూడవచ్చి యసువుల్గోల్ పోయెడిన్ప్రాణులో
తులువా! నెత్తురు త్రావు నేఁతపనులెందుం జూడ! మోరంత ప్రా
ప్తులు నీకీ యుదరంభరిత్వమనుకొందుం బెండ్లముం బిడ్డలున్.

ఒకపర్యాయము కాందిశీకుఁడగు వీరోత్తంస మొక్కండు కొం
డకు నీ వల్లిన గూటియం దొదిగియుండన్ దాయలేతెంచి నీ
మొక మోటంబున నమ్మి నీదునిలయంబున్ దొంగియుంజూడ! రిం
దుకు నిన్నుగ్గానియాడి యాశ్వరుని వైదుష్యంబునూహించెదన్.

## Spider

**Translation by P.V.G.**

No thread making machine, no spinning wheel inside you
Is it the creative power of Lord that permeates you?
Such precious silks from shining yarn how do you weave
Oh, Spider! Why does the world procalim that you deceive?

Are the expert weavers from Dhakka your teachers?
Where are they now? Hiding inside your body?
Such unique talent, impossible to find a better craftsman,
Being wasted away dedicated to hideous occupation.

Delicate garments woven on your spinning frames
Spread and displayed; you wait in your mansion cunning
To deceive and trap the swarms of insects dashing through.
You are no spider, but a thief in the eyes of the world.

Thinking they are rays streaming from a full moon
They come to look at the beauty in your threads of cotton
And loose their lives, blood sucking art of weaving
Only to fill your stomach,your spouse and kids including.

Once was a courageous fugitive, behind your web, taking rest
The pursuing enemies mistaking your net for a genuine habitat
Pass by without searching behind; praise thee for this act
And wonder at the wisdom of the Lord's thoughtful act.

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

____________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________

____________

ADDRESS: ____________ No. ____________ Street

____________ City ____________ State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/children's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*******************************************

Change in Address:
Name:____________
Address:____________

City/State/Zip Code____________

____________



M95015201: Telugu Velanati Brahmin Koundinyasa Gotram Electrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5-10, seeks fair brahmin girl Graduate, USA/ Doctor from India. Pl. write to Dr. SVK Sarma/ Ms. Santa, 457 Jenifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**F94126801:** Friends invite correspondence from professionals for Telugu PadmashaliGirl, medical doctor, 23 yrs, 5'3", slim, fair, and good looking. Working now as house surgeon in India. Pl.w.r. to Muralidhar Bethi, 72 Oregon Ave. #B, Bronxville, NY 10708, Phone: (914) 961-4318

**M94125101:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

Address for Correspondence: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request themembers not to insert on behalf of not-immediate family.**
**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

*****************************************************

Reddy Marriage Bureau

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**

**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# అవగాహన

## వి. హరికృష్ణ

శ్రీవిద్య పాఠం చెప్తూంటే స్టూడెంట్స్ నాగస్వరం వింటూన్న నాగుబాముల్లా తల ఊపుతూ ఆసక్తిగా వింటున్నారు.

ఆమె క్లాసంటే పిన్‌డ్రాప్ సైలెన్స్!

శ్రీవిద్య పిల్లల్నేమీ అనదు, కొట్టదు, ఓ విధమైన శాసనం ఆమె గొంతులోనే వుంది. చెప్పే మాట ధోరణిలోనే వుంటుంది.

అదే కఠినంగా మందలించడం, బెత్తంతో కొట్టడం స్థాయి దాటింది. అంత ప్రత్యేకత కలది కాబట్టే ఆమె క్లాసంటే స్టూడెంట్స్ ఎగనామం పెట్టకుండా వస్తారు.

అది కో–ఎడ్యుకేషన్ స్కూలు.

ఆడ–మగ కలిసి ఒకే క్లాసులో 'చదువు కొంటూండడంవల్ల పైపెచ్చు శ్రీవిద్య రంభలాంటి అందగత్తె కాకపోయినా స్త్రీకుండాల్సిన హంగులు సమపాళ్ళలో ఫర్వాలేదనిపించేంతగా–వడక, చూపుల్లో కొట్టొచ్చినట్టుగా ఆకర్షణ ఆడపిల్లలకే కనిపిస్తూంటుంది. ఇక మగ పిల్లల సంగతి చెప్పాలా?

అది పధ్నాలుగేళ్ళ ప్రాయం దాటిన మగపిల్లల క్లాసు. అప్పుడే మొలక మీసాలు, మనసు–చూపులో ఆడదంటే తెలియని ఆసక్తి తలెత్తుతున్నందున శ్రీవిద్య ఎంత గురువైనా, ఆమె చెప్పే పాఠాలకన్నా, మూర్తినే రెప్పార్పకుండా చూస్తుంటారన్న సంగతి శ్రీవిద్యకూ తెలుసు!

ఏ లేడీ టీచరూ విద్యార్థులను 'నాకేసి అలా తినేసేలా చూస్తారెందుకు? అసలు నేను చెప్పే పాఠాలు మీ చెవికెక్కుతున్నాయా?' అని అడగలేదు. ఎందుకంటె–తను స్త్రీ.

యవ్వనంలో అడుగు పెడ్తున్న వాళ్ళనలా కదిపి, ఒకవేళ వాళ్ళలో ఆ ఉద్దేశ్యం లేకున్నా లేనిపోని ఆలోచనలు కలగ చేయడం భావ్యం కాదని.

ముఖ్యంగా ముందు వరస బెంచిలో కూర్చునే రవి చాలా గడసరి. రవీ, స్టాండ్ అప్! ఇప్పుడు నేనేం చెప్పాను?'' అతని చూపులు తన స్త్రీత్వానికి ప్రతీకలైన అన్నిటికేసి ఆబగా చూస్తుండడం గమనించి భరించలేనట్లు ఒక రోజు హఠాత్తుగా నిలబెట్టింది శ్రీవిద్య.

అతను పాఠంకేసి మనసు లగ్నం చేస్తూంటే కదా, అడగ్గానే పాయింట్ చెప్పడానికి. "మేడం! మీరేం చెప్తున్నారంటే..." గుటకలు మింగాడు తలొంచుకుంటూ, ఎక్కడ తన అన్యమనస్కం బయటపడిపోతుందోనన్న గిల్టీ కాన్షస్‌తో, 'ఇలాగైతే పరీక్షలేం రాస్తావ్? బాడీ ప్రజంట్, మైండ్ ఆబ్సెంట్...'' శ్రీవిద్య తేలిగ్గా నవ్వేసింది.

'నన్ను చూస్తూండడంతోనే చాలదు, పాఠమూ వినాలన్న ఇంగితం వుండాలి. అప్పుడే నువ్వు బాగుపడేది...' అనుకొంటూ అతన్ని కూర్చోమని చెప్పి తన పాఠంలోకి మళ్ళింది.

చిత్రంగా ఇదే రవి తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని అతని తండ్రి పంపినపుడు ఖండితంగా చెప్పేసింది.

"మీ అబ్బాయి క్లాసులోనే సరిగా పాఠాలు వినడు. ఇంక ఇంట్లో ఏమాత్రం శ్రద్ధ చూపిస్తాడు?

"అలాంటి డిసిప్లిన్ లేని పిల్లలంటే నాకసహ్యం! అతను క్లాసులో పాఠం వినకుంటే, ఇంట్లో చదూకోకుంటే నాకొచ్చిన నష్టం ఏమీ లేదు''



అంటూ రవికి ట్యూషన్ చెప్పడానికి తనుససే మిరా ఒప్పుకోలేదు.

అతని తండ్రి ఎక్కువ డబ్బు ఇస్తానని ఆశ పెట్టినా లొంగింది కాదు. అంతమంది వున్న క్లాసులోనే తనంటే అభిమానం చూపే అతను ఇలా ప్రైవేట్‌గా ఒకరెదుట ఒకరుగా వుంటే ఏ అఘాయిత్యం చేయడానికైనా వెనకాడడేమో?

ఈ కాలం పిల్లల్నెవరు నమ్మొచ్చారు?

అసలు ఈ పథకం వేసుకొనే తండ్రిని మభ్యపరిచి ఇలా తన దగ్గరకు బయలుదేరనిచ్చాడేమో?

వెరీ కన్నింగ్ క్రీచర్!

ఎంతో నచ్చచెప్పి చూసి లాభంలేక పోయేసరికి తల వేలాడేసుకెళ్తున్న రవి తండ్రిని చూస్తూ కొంచెం జాలిపడింది శ్రీవిద్య. ఈ సంగతి తన క్లోజ్ ఫ్రెండ్‌తో చెప్పుకుంది, ఆ వేళ మధ్యాహ్నం లంచ్ తీసుకొంటూ.

"చూడు శ్రీవిద్యా! లోకమే ఆకర్షణీయం. నువ్వు ఒకే సైడ్ ఆలోచిస్తున్నావ్. ఆ రవి నీకేసి ఆ దృష్టితోనే చూస్తున్నాడని ఎలా నిరూపించగలవ్? అందమైన వస్తువునూ, మనిషినీ ఆరాధనగా చూసే హక్కు ప్రతి ఒక్కరికీ వుంది. రవి ఉద్దేశ్యం ఇదేనని నువ్వెందుకు అనుకోకూడదు..."

"అలాగే అనుకునేట్లయితే ఇప్పుడేం చెప్మానని అతన్ని కదిపితే గిల్టీగా తలొంచుకున్నాడే...అది తప్పుడుద్దేశ్యం కాకమేగా..." స్నేహితురాలు తనతో ఏకీభవించడం లేదని, తను నమ్మితే ఆమె కూడా నమ్మాలన్నట్లుగా చెప్పి చూసింది శ్రీవిద్య.

అదోలా నవ్వేసింది సూర్యకుమారి "మళ్ళీ నీ ట్రాక్‌లోకే వెళ్తున్నావ్. అతను పసివాడికిందే లెక్క.

"కొందరికి చూపులే కానీ చెవులుండవు. బహు కొద్ది మందికే రెండూ పనిచేస్తుంటాయి. నువ్వు అందగత్తెవనీ, నీ రూపం ఎడ నీకే అతిశయముందని ఈ రూపేణా నిరూపించుకుంటున్నావే కానీ నీ టీచింగ్ మీద నమ్మకం లేదు. అది చాలా ప్రభావితం చేస్తుంది కాబట్టే రవికి పక్కింట్లో నేనున్నా, నీతో సమానమైన క్వాలిఫికేషన్ నాకున్నా, నన్ను కాదని అతని తండ్రిని ట్యూషన్ కోసం నీ దగ్గరకే పంపాడంటే ఆలోచించు. స్కూలంతా టీచర్‌గా నీ పేరు ఎలా మారుమ్రోగుతోందో..."

ఆలోచిస్తే సూర్యకుమారి వాదన కరెక్టేనని పించింది శ్రీవిద్యకు. ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఆ మర్నాడే క్లాసయ్యాక "రవీ! మొన్నోమారు మీ నాన్నగారొస్తే ట్యూషన్ చెప్పలేనని ఏదో మూడ్‌లో రెఫ్యూజ్ చేశాను, ఏమనుకోకు! రేపట్నుంచే ట్యూషన్‌కు రా రాత్రివేళల్లో. స్కూలుకు సెలవైతే పగటిపూట పెట్టుకుందాం..." అని చెప్పింది.

"అలాగే మేడం!" అన్నాడు రవి ఆనందంగా. అనతికాలంలోనే అతను బ్రిలియంట్‌గా, మంచివాడుగా నిరూపించుకున్నాడు. ఇంతకు ముందు తను అతన్ని పొరపాటుగా అర్థం చేసుకున్నానన్న నిర్ణయానికొచ్చింది శ్రీవిద్య.

"నువ్వు చెప్పిందే కరెక్ట్ కుమారీ! రవి ఈ సంవత్సరం ఫస్ట్‌ర్యాంక్‌లో పాసయ్యాడు. అతని గురించి అపోహ పడినందుకు ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నాను." తన వంతు తప్పిదాన్ని స్నేహితురాలిముందు ఒప్పుకుంది శ్రీవిద్య.

"ఈ అవగాహన కొరవడబట్టే లేడీ టీచర్స్‌కూ, మగ స్టూడెంట్స్‌కూ చాలా చోట్ల గురు శిష్యుల అనుబంధం దెబ్బతింటోంది" అనుకుంది సూర్యకుమారి చిరునవ్వు నవ్వుతూ. ■

## ✱ నగలషాపు

ఓ పెద్ద మనిషి కోపంగా నగలషాపులోకి అడుగు పెట్టాడు. "ఏవయ్యా! ఈ నెక్లెస్ చూడు. రెండు రోజుల క్రితం పట్టుకెళ్లాను. అప్పుడే తెగిపోయింది. ఈ నెక్లెస్ నాకొద్దు. నా డబ్బు నాకిచ్చేయ్." అన్నాడు.

"డబ్బు తిరిగి ఇవ్వం. కావలిస్తే మా షాపు యజమానిని అడగండి" అన్నాడు అక్కడి సేల్స్‌మన్.

"ఏవండీ విన్నారా మీ సేల్స్‌మన్ మాటలు. అతనికేమీ తెలియదట" అడిగాడు పెద్దమనిషి.

"అతను చెప్పింది కరక్టే!" షాపు యజమాని అన్నాడు.

"అదేవిటయ్యా నువ్వూ అలాగే అంటావు. మీ షాపు బయట నువ్వు పెట్టిన బోర్డు మీద ఏం రాసుందో తెలియదా? 'నచ్చని యెడల డబ్బు వాపసు ఇవ్వబడును' అని రాశావు కదా. మీ నెక్లెసు నాకు నచ్చలేదు. నా డబ్బు నాకిచ్చేయ్" అన్నాడు పెద్దమనిషి.



"అయ్యా! తమరు పొరపాటు పడ్డారు. మీరిచ్చే డబ్బు మాకు నచ్చకపోతే, ఆ డబ్బు వాపసు ఇస్తాం అని దాని అర్థం. మీ డబ్బు మాకు నచ్చింది. కాబట్టి వాపసు ఇచ్చే ప్రసక్తి లేదు" అన్నాడు షాపు యజమాని.

— [illegible]

# దొంగలు

శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ఎప్పటిలాగే భక్తులతో కళకళలాడుతున్నది. రాజారావు లైనులో నిలబడి వున్నాడు. అతని మొహంలో భక్తి భావానికి బదులు ఏదో దిగులు కనబడుతున్నది. ఎప్పుడెప్పుడు గుడిలో నుండి బయటపడదామా అని అనిపిస్తున్నది.

రాజారావుది మధ్యతరగతి కుటుంబం. అతనికి దైవభక్తి ఎక్కువ. భార్య కాన్పు సజావుగా అయితే కొబ్బరికాయ కొడతానని మొక్కుకున్నాడు.

"ఈమధ్య దొంగల భయం మరీ ఎక్కువైపోయిందండీ! మనతోనే వుంటాడు, మనకు తెలియకుండా కాజేసుకుపోతాడు" ముందున్న పెద్దమనిషి ఎవరితోనో అంటున్నాడు. ఆ మాటలు వినగానే రాజారావు గుండెలు జారిపోయాయి. రూపాయి పొదుపు చేయబోతే వంద రూపాయిలు నష్టం కలుగబోతున్నదే అని తెగ దిగులుపడసాగాడు. అసలు గుడి బయట చెప్పులు విడవడానికి ప్రత్యేక స్థలం వుంది. కాని అక్కడ రూపాయి ఇవ్వాలి. ఇంత ఖర్చులో ఆ ఖర్చెందుకని రాజారావు అక్కడ కూర్చుని అడుక్కునే ముసలిదానికి పావలా ఇస్తానని చెప్పి తన చెప్పులు అప్పచెప్పి వచ్చాడు. తీరా లోపలికి వచ్చాక మనసులో అనుమానం మొదలైంది. ఆముసలిది తన చెప్పులు పుచ్చుకుని వెళ్ళిపోదుకదాని!

ఎలాగో దైవదర్శనం అయిపోయింది. "భగవంతుడా! నా చెప్పలను సురక్షితంగా కాపాడు. అర్థరూపాయి చక్కెర ప్యాలాలు సమర్పించుకుంటాను" అని మనసులో మొక్కుకున్నాడు రాజారావు. వెంటనే ముసలిది కనబడదేమో అని హడావుడిగా, ఆదుర్దాగా గుడి బయటికి వచ్చాడు. ఆ బిచ్చగత్తె అక్కడే కూర్చుని వుంది. జేబులో నుంచి చిల్లర తీసి వేగంగా ముసలిదాని దగ్గరకు వెళ్ళాడు. ముసలిదానిని చూడగానే రాజారావుకి లాటరీ తగిలినంత సంతోషం కలిగింది. కళ్ళు సరిగ్గా కనబడని ఆ ముసలిది చీకట్లో ఇంకొకరి చెప్పల జత తీసి ముందుంచి 'ఇవేనా?' అని అడిగింది. తన పాత చెప్పల్లకు బదులు తళతళ మెరుస్తున్న కొత్త చెప్పలను చూడగానే ముసలిదాని చేతిలో చిల్లరపెట్టి ఆ చెప్పలు తొడుక్కుని పరుగులాంటి నడకతో జనంలో కలిసిపోయాడు రాజారావు!

—శైలజ

# మళ్ళీ అమరావతి కథలు

సత్యం శంకరమంచి

## ఎంగిలా?



రామశాస్త్రి తండ్రి పేరిశాస్త్రిలా సోమయాజి కాకపోయినా కర్మిష్ఠి. పదిహేనేళ్ళ వయసుకే వేదం ఎనభై రెండు పన్నాలు ఆపోశనపట్టాడు. ఆ పైన తర్కం అభ్యసిస్తూ అంతో యింతో వేదార్థం కూడా గ్రహించాడు.

వటువుగా త్రికాలములందు అగ్నిహోత్రాన్ని ఆరాధిస్తూ గాయత్రి మంత్రోపాసన ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా కాలం గడుపుతున్నాడు. సభల్లో ఎందరు పెద్దలున్నా చిన్నవాడైన రామశాస్త్రికి పెద్ద పీట వేసేవారు.

పేరిశాస్త్రి కొడుక్కి వయసొచ్చింది గదా, వివాహం చేద్దామని సంకల్పించాడు. కాని రామశాస్త్రి మనస్సు వివాహం వద్దన్నది. 'సంసారం తుచ్ఛమైంది' అని మనస్సు పదే పదే చెప్తున్నా తండ్రి ఆన కాదనడం ధర్మ సమ్మతం కాదని పెళ్ళికి ఒప్పుకున్నాడు. అప్పటిదాకా బ్రహ్మచారిగా వున్న రామశాస్త్రికి దోవతి కట్టుకోటం చేతకాకపోతే, పెళ్ళి పీటలమీద పురోహితుడే కుచ్చిళ్ళు పోసి రామశాస్త్రికి ధోవతి కట్టవలసివచ్చింది. తల్లి దండ్రుల కోరిక తీర్చటం కోసం పిల్ల మెళ్ళో తాళి కట్టాడే కాని, పెళ్ళయింతర్వాత మళ్ళీ తన జపమేమో! తన అనుష్ఠానమేమో!

పేరిశాస్త్రి దంపతులు కొడుకు పెళ్ళి చూడ్డానికే నోచుకున్నారు గాని, కోడల్ని గడపలోకి తెచ్చుకునే సంబరం చూడకుండానే వెళ్ళిపోయారు. అత్తా, మామ లేని యింట శ్రీదేవమ్మ కోడలుగా అడుగుపెట్టింది. రామశాస్త్రికి దీటైన ఇల్లాలు శ్రీదేవమ్మ. రామశాస్త్రి జపాలకీ, తపాలకీ రోజుకి ఆరు గంటలు పట్టేది. శ్రీదేవమ్మ అత్తింటికొస్తూ కామాక్షి విగ్రహాన్ని తన తోనే తెచ్చుకుంది. ఆమె సేవే అనునిత్యం. ఇక రామశాస్త్రి అనుక్షణ ఈశ్వరార్చకుడు. రామశాస్త్రి భార్యతో 'నాకిది కావాలి' అనడగడు. ఆమె ఏం చేసి పెడ్తే అది తింటాడు. శ్రీదేవమ్మ కామాక్షి విగ్రహాన్ని 'అమ్మా! నీ నివేదనకి ఏం చేయమంటావ్?' అనడిగి తోచింది చేస్తుంది. రామశాస్త్రి జపమైపోయినా శ్రీదేవమ్మ పూజకాక, భోజనానికి పిలవకపోతే రామశాస్త్రి 'తండ్రీ! నా జపం చాలలేదా!' అనుకుని తిరిగి పంచాక్షరి మొదలెట్టేవాడు. వూరందరికీ వాళ్ళు భార్యాభర్తలే కాని, వాళ్ళెప్పుడూ అలా అనుకోలేదు. ఎవరి జపం వారిది. రామశాస్త్రికి ఈశ్వర ధ్యానం. శ్రీదేవమ్మకి కామాక్షి స్తవం. కాని, ఈశ్వరుడూ, కామాక్షీ ఆది దంపతులని వాళ్ళ కెన్నడూ తట్టలేదు.

ఒక రోజున రామశాస్త్రి పొలం వెళ్ళవలసిన పని రావటంచేత కృష్ణ స్నానానికి మధ్యాహ్నం పదకొండు గంటలవేళ వచ్చాడు. అప్పటికి కృష్ణ రేవంతా నిర్మానుష్యంగా వుంది. రామశాస్త్రి రాగిచెంబు తోముకుని ఒడ్డున బోర్లించి, అంగోస్త్రం నడుంకి చుట్టి ఒక్క మునక వేసి పక్కకి చూస్తే ఓ బండ మీద ఓ ఉప్పర పిల్ల స్నానం చేస్తూ కన్పించింది. ఆ నల్లపిల్ల మంచి వయసులో వుంది. ఉతికిన గుడ్డలు ప్రక్కన పడేసి నామమాత్రంగా ఓ చిన్న గుడ్డ మొలకి చుట్టుకుని హాయిగా, స్వేచ్ఛగా వెచ్చటి ఎండలో కృష్ణలో మునకవేస్తోంది (చాలీ చాలని గుడ్డ పొంగుతున్న వక్షాల్ని దాచలేకపోతోంది). పక్కనో మగమనిషి వున్నాడన్న ధ్యాసే లేకుండా వొళ్ళంతా రుద్దుకుంటూ చెంగున నీళ్ళలోకి దూకి ఈదుకుంటూ మళ్ళీ బండమీది కొస్తోంది.

రామశాస్త్రి ఆ నల్లపిల్లని ఆ రీతిలో చూడగానే లోపలేదో కలుక్కు మంది. మనసు బిగించుకుని మరో మునకేసి సూర్యుడికి ఆర్ఘ్యమిచ్చాడు. నోట మంత్రం నడుస్తోందే కాని, మనసు ఆ నల్లపిల్ల వైపే పరుగు తీస్తోంది.

ఫెళ్ళుమనే వయసు ఆ నల్లపిల్లది.
కృష్ణలో సుళ్ళులా వొంటి వొంపులు!
తరుముకొస్తున్న కెరటంలా నవ్వులు!
బారలు బారలుగా ఈదుతోంది నల్లపిల్ల.
నల్లటి కృష్ణలో నల్లచేపలా దూసుకుపోతోంది.

రామశాస్త్రికి గాయత్రి సాగటం లేదు. మళ్ళీ మళ్ళీ పక్కకి తిరిగి చూస్తున్నాడు. ఇంకెవరో చూస్తున్నారన్న ధ్యాసే లేకుండా స్వేచ్ఛగా, ఆనందంగా కృష్ణలో కలిసి పోతోంది ఆ పిల్ల. 'కృష్ణ అంత అందంగా వుంది ఆ కన్నె!' అనిపించింది రామశాస్త్రికి. కకావికలైన మనస్సుతో వొడ్డుకొచ్చాడు రామశాస్త్రి.

శ్రీదేవమ్మ అన్నం వడ్డిస్తుంటే భార్యని తదేకంగా చూశాడు. పచ్చటి ముఖం మీద పెద్ద కుంకం బొట్టు. కామాక్షీదేవికి పూజ చేసిన గన్నేరు పువ్వు ఆమె కొప్పులో ఎత్తుగా విచ్చుకుని వుంది. 'నల్లపిల్లే కాదు శ్రీదేవి కూడా అందంగా వుంటుంది!' అనిపించి కళ్ళు విప్పుకు చూస్తున్నాడు రామశాస్త్రి. అన్నం కలిపి ఓ ముద్ద నోట్లో పెట్టుకుని రెండో ముద్ద పక్కనే కూర్చుని విసనకర్రతో విసురుతున్న భార్య నోటికి అందించాడు. శ్రీదేవమ్మ అబ్బురపడి 'ఎంగిలి కాదో?' అంది.

'ప్రసాదమనుకోరాదో?' అన్నాడు రామశాస్త్రి.

'అయితే అనుగ్రహించండి' అని నోరందించడానికి బదులు దోసెడు పట్టింది. రామశాస్త్రి ముద్ద దోసిట్లో వుంచితే కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుంది ఆమె.

రామశాస్త్రి సాయంత్రం దైవ దర్శనానికి వెళ్తున్నాడు గాని, లోపల అనేక సందేహాలు. గుడినిండా స్త్రీలు. వాళ్ళ జడల్లోని పూలచెండ్ల వాసన మండపం నిండా పరచుకుంది. ధ్వజ స్తంభం దగ్గర ఆరుబయల్లో కూర్చున్నా పూలవాసనే.

గాలి పూల వాసన.

వెన్నెల పూల వాసన.

వస్తూ వస్తూ అప్పయ దీక్షితులవారు అరుగుమీద కూర్చుంటే మంచునే ప్రశ్నించాడు రామశాస్త్రి ''తాతా! సంసారం విషవృక్షం కాదా?''

అప్పయ దీక్షితులు గడ్డం చాటున నవ్వుకుని ''విష వృక్షమే! ఆ విష వృక్షానికే అమృత ఫలాలు కాస్తాయి'' అన్నాడు.

మరి కొంత సేపటికి రామశాస్త్రి ''తెలిసి తెలిసి చేదు తింటామా?'' అనడిగాడు.

''చేదు తెలిసిన నోటికే తీపి రుచి బాగా తెలుస్తుం దిరా'' అన్నాడు.

రామశాస్త్రి ఇంటికొచ్చాడు. భోంచేసి తుంగచాప మీద పడుకుంటే భార్య కాసేపు కాళ్ళొత్తి, దణ్ణం పెట్టి, మంగళసూత్రాలు కళ్ళకద్దుకొని మామూలుగా వెళ్ళ బోతుంటే అన్నాడు.

'పార్వతీదేవి భర్త సేవ చేసి వేరే వెళ్ళిపోయేదా?'

'ఆ సంగతి కామాక్షీదేవి నడగాలి' అంది శ్రీదేవమ్మ.

'అడగనక్కరలేదు. నాకు ఈశ్వరుడు చెప్పాడులే' అంటూ భార్యని దగ్గరకు తీసుకున్నాడు.

ఆనాటి నుంచీ శ్రీదేవమ్మకి వేరే చాపతో పని లేకపోయింది. మరి రెండు సంవత్సరాలలో ఆ ఇంట అమరేశ్వరుడు, బాల చాముండేశ్వరీ పుట్టారు.

*

## ముత్యాలసరాన

## A CAREER IN POLITICS!

For some of us politics is an interest, but for Dinesh Sastry, 23 year-old son of Duravasula Sastry, TFAS Life Member, politics is a means through which he can serve his community as well as fight for his beliefs. Dinesh Sastry has been involved in Democratic party politics since 1988. After studying computer science and electrical engineering at U.C., Berkeley for two years, Dinesh was offered a staff position with Presidential campaign of his longtime friend Jerry Brown, the former Governor of California. As an aide to Gov. Brown, Sastry helped coordinate four statewide primary campaigns and travelled across most of the country with Gov. Brown. One of Sastry's most important duties was to negotiate Presidential debate conditions on behalf of Jerry Brown with the Bill Clinton campaign. Sastry was later a delegate and staff member of the 1992 Democratic Convention in New York.

At the conclusion of Jerry Brown's Presidential campaign, Sastry returned to U.C., Berkeley and finished his engineering degree. After graduating, Sastry took a job with California State Treasurer Kathleen Brown's campaign for Governor of California. He was one of the three people who ran Brown's Northern California operations during the primary elections. During the general elections, Sastry coordinated the San Mateo county Campaign for Kathleen Brown, Senator Dianne Feinstein and the rest of the Democratic party ticket.

Dinesh Sastry feels the Brown family has a natural affinity toward the Indo-American community. This feeling is legitimized by the fact that he has been able to convince Jerry Brown to go out of his way to attend Indian functions including a Telugu convention in New York. Sastry also feels that Kathleen Brown would be an excellent advocate for high technology, small business, and education.

Sastry would like to continue working with leaders in the Indo-American community to raise political awareness. Kathleen Brown likes to see Dinesh continue a career in politics. At a reccent meeting with President Clinton, Kathleen Brown went out of her way to praise Dinesh to the President. According to Joe Alioto, Jr. who was present at the small gathering, Brown told Clinton that Dinesh was "destined to be in politics for a long time" and was already a "political powerhouse". The President took Sastry aside and after a long conversation, discovered that he shared a common friend with Sastry in Don Ernst, the former Arkansas and Indiana Secretary of Education.

## సంక్రాంతి శోభలు

ఉషోదయపు వేళాయె
తుషార బిందువులు తూలె
విషాదముగ హిమబాల
కషాయవదనయయ్యె

బాలభానుని లేతకిరణము గుమ్మడి పొదవై,
బాలికల హృదయాల సందడి ఝుమ్మనే రొదయై.
అరుణకాంతులు సోకినంతనె అవని పులకించె,
చల్లగాలుల హాయి తెమ్మెర కమ్మగనుపించె.

అదిగో కర్షకావళి
కొడవళ్ళను చేతబట్టి కోతకోసేవారు
పాటపాడుచూ పరుగులెడుచూ
పరవశంతో ఉరుకువారు

ఇదిగో బాలికావళి
గుమ్మడిపూలకై తోట కలయ వెదికేవారు
ముగ్గులేసి గొబ్బిచేసి మురిసిపోతున్నారు
మనసులో క్రొంగోర్కెముదుచుకుంటున్నారు

ఇదికదా, గ్రామ ప్రశాంత జీవనం
ఇదేకదా, మకర సంక్రాంతి దీవెనం

క్రొత్త కోర్కెలు మొగ్గదొడెగిన కోమలాంగి బాలిక
పావడాపై వైదదాల్చిన పడుచుదనపు చారిక
క్రొత్తధాన్యం ఇల్లు చేరే కలలుగన్న కోరిక
కోరుకొన్న వరునితో కరగ్రహణపు వేడుక

---

మ్రుగ్గుల పండుగ వచ్చిందోయ్
మంజులగానం వినిపించిందోయ్

ముగ్ధలు మ్రుగ్గులు వేయుచుండగా
మలయమారుతం వీచిందీ
వాయుజనానికి కృష్ణవేణులూ
ముద్దుమోములా ముసిరాయి

ముగ్గుల పండగ వచ్చిందోయ్
ముగ్ధనాయిక వచ్చిందోయ్

బంతిపూలు చేమంతి పూవులూ
వంతులొంతులుగ తలముడిచేను
సీతాఫలములు, గుమ్మడిపూలూ
గొబ్బి తల్లికి కడుముదమాయెను

మ్రుగ్గుల పండగ వచ్చిందోయ్
మడువుల పండగ వచ్చిందోయ్

పన్నీరొలికెడి పంటపొలాలు
పౌష్యలక్ష్మితో పరిమళించినవి
పుట్టెడు ధాన్యం ఇంటికిరాగా
పురివిప్పాడెను ప్రతి మనసూ

మ్రుగ్గుల పండగ వచ్చిందీ
మోహనరూపం తా నిల్పిందీ

మాయింటి ముంగిట చిట్టెమ్మ నిలివేటి
మాలచ్చి గొబ్బెమ్మ ముదము చే కూర్చంగ
మా ఇంటి జ్యోతియై సంక్రాంతి
మందహాసము చేసె సంక్రాంతి

— తుములూరి ప్రసాద్
*Columbus, OH*



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents